ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం



మీ ఆర్థిక అవసరాల ఆశయసాధన

కపిల్ చిట్స్

KAPIL GROUP

Visit Us: www.kapilchits.com

కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం



fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

18-11-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 287 పేజీలు: 10+4 వెల: 6.50


# నిద్రలోనే.. అగ్నికి ఆహుతి



## హైదరాబాద్ వాసులు 45 మంది సజీవ దహనం

- సౌదీ అరేబియాలోని మదీనా సమీపంలో ఘోర ప్రమాదం
- డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొని బస్సుకు నిప్పు
- రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన తెలంగాణ సర్కారు
- మైనారిటీ శాఖ మంత్రి అజారుద్దీన్, మజ్లిస్ ఎమ్మెల్యే సహా ఉన్నతాధికారుల బృందం సౌదీకి
- మృతుల్లో పలువురికి అక్కడే అంత్యక్రియలు

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** సౌదీ అరేబియాలోని మదీనా సమీపంలో సోమవారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన 45 మంది సజీవ దహనం అయ్యారు. హైదరాబాద్ వాసులు ప్రయాణిస్తున్న బస్సు భారత కాలమానం ప్రకారం తెల్లవారుజామున ఒంటి గంటన్నర సమయంలో డిజీల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో అందులోని ఇంధనం ఒక్కసారిగా బస్సు పై పడడం, బస్సులో ప్రయాణిస్తున్న వారు గాఢ నిద్రలో వుండడంతో నిమిషాల వ్యవధిలో కాలిపోయారు. ఈ ప్రమాదంలో ఒకరు తప్పించుకోగా >>2

# బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఉరి శిక్ష



## ఐసిటి సంచలన తీర్పు

- 2024 అల్లర్లలో 1400 మంది మృతికి కారకురాలుగా నిర్ధారణ
- ఢాకాలో అల్లర్లు.. భద్రత పెంపు
- హసీనాను అప్పగించాలని భారత్‌ను కోరిన బంగ్లాదేశ్
- ఇది పూర్తిగా రాజకీయ ప్రేరేపితం: హసీనా

**ఢాకా/న్యూఢిల్లీ, నవంబరు 17:** బంగ్లాదేశ్ రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తూ,ఆదేశ మాజీప్రధాని షేక్ హసీనాకు అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ (ఐసిటి) మరణశిక్ష విధించింది. ఆమెపై దాఖలైన హత్యానేరం కేసుల్లో ఈ మేరకు తీర్పు వెలువరించింది. నిరసనల అణిచివేతకు హసీనాప్రభుత్వం ఫైర్ఆర్మ్స్, హెలికాప్టర్లు సహా మారణాయుధాలను మోహరించిందని, ఫలి >>2

# సచివాలయ ఉద్యోగుల అంతర్ జిల్లా బదలీలపై సర్కార్ ఉత్తర్వులు జారీ

**విజయవాడ,నవంబరు 17,ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల అంతర్ జిల్లా బదిలీలపై ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించి స్పౌజ్ గ్రౌండ్స్ పై ఇంటర్ డిస్ట్రిక్ ట్రాన్స్ ఫర్ కు ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. డిసిప్లినరీ, ఏసీబీ కేసులు ఉన్నవారికి ట్రాన్స్ ఫర్లకు అనర్హులుగా తెల్చి చెప్పింది. క్లియర్ వేకెన్సీ ఉన్నప్పుడు మాత్రమే ట్రాన్స్ ఫర్ జరుగుతుందని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది. ట్రాన్స్ ఫర్లు రిక్వెస్ట్ బేసిస్ మీద మాత్రమే. ఆన్‌లైన్ ద్వారా అప్లికేష హజ్‌బెండ్/వైఫ్ ఇద్దరిలో ఒకరు ప్రభుత్వ ఉద్యోగి కావాలి. ప్రైవేట్ ఉద్యోగి అయితే స్పౌస్ గ్రౌండ్స్ వర్తించదు. ట్రాన్స్ ఫర్ యూనిట్ ఖాళీలు స్పష్టంగా డిక్లేర్ చేస్తారుడిసిప్లినరీ/ఏసీబీ కేసులు ఉన్నవారికి అర్హత లేదని తెలిపారు. తప్పనిసమెరిట్ ర్యాంక్ ఆధారంగా సీనియారిటీ లిస్టులు తీసుకుంటారు. పోర్టల్ ద్వారా అప్లై ప్రొవిజనల్ సీనియారిటీ ఆబ్జెక్షన్స్ ఫైనల్ లిస్టు శాఖా సెక్రటరీలు ఇంటర్ డిస్ట్రిక్ ట్రాన్స్ ఫర్ ఆర్డర్లు ఇస్తారు. తరువాత కౌన్సిలింగ్‌లో సెక్రటేరియట్ అలాట్ ట్రాన్స్ ఫర్ స్వయంకృత రిక్వెస్ట్ కనుక టీఏ,డీఏ ఇవ్వరు.

# రేపు సుఖీభవ రెండోవిడత

## అర్హులైన రైతులకు రూ.7వేల నగదు

## 46 లక్షల మందికి లబ్ధి

## కౌలురైతులకూ ప్రయోజనం

### కడప జిల్లా కమలాపురంలో నిధులు విడుదల చేయనున్న సిఎం చంద్రబాబు



**విజయవాడ,నవంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** అన్నదాత సుఖీభవ పథకం కింద అర్హులైన రైతులందరికి రూ.20వేల నగదు ప్రయోజనాన్ని తమ ప్రభుత్వం అందిస్తోందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. రాష్ట్రాన్ని సాంకేతిక విజ్ఞాన రంగాల్లోను, పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తూ వ్యవసాయాన్ని మరింత బలిష్టమైన ఆర్థిక వనరుగా తీర్చిదిద్దుతున్నారు. ఈనెల 19న అన్నదాత సుఖీభవ రెండో విడత నిధుల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమవుతోందని వివరించారు. ఈమేరకు సీఎంవో కార్యాలయం సవివరంగా ప్రకటన విడుదల చేసింది. కడప జిల్లా కమలాపురంలో నిర్వహించే కార్యక్రమంలో సీఎం చంద్రబాబు ఈ నిధులను విడుదల చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా అదేరోజు పీఎం కిసాన్ నిధులు విడుదల చేయనుంది. కేంద్రం రూ.2వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5వేలు కలిపి మొత్తం రూ.7 వేలు రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. అన్నదాత సుఖీభవ కింద రెండో విడతలో మొత్తం 46 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది.

రైతుకు ఆర్థిక భరోసా కల్పించటం, సాగుకు ప్రభుత్వం నుంచి సాయం అందించేందుకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా పీఎం కిసాన్ అన్నదాతా సుఖీభవ పథకాన్ని అమలు చేసిన విషయం తెలిసిందే. ఈ పథకంలో భాగంగా ఒక్కో రైతుకు మూడు విడతల్లో ఏడాదికి 20వేల రూపాయల నగదు వారి ఖాతాలో జమ కానుంది. ఏడాదికి కేంద్రం ఇచ్చే రూ.6 వేల సాయంతో కలిపి రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.14 వేలు ఇవ్వనుంది. మొదటి, రెండో విడతల్లో 5 వేలు చొప్పున, మూడో విడత 4 వేల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం అందించనుంది. కేంద్ర ప్రభుత్వ కిసాన్ సమ్మాన్ పథకం ద్వారా ప్రతి సంవత్సరం మూడు విడతల్లో 6 వేల రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుందన్నారు. నాలుగు నెలలకోసారి మొదటి విడుత ఏప్రిల్ జూలై, రెండో విడత ఆగస్టు నవంబర్, మూడో విడత డిసెంబర్ నుంచి మార్చిలోపు రూ.2 వేల చొప్పున జమ అవుతున్నాయి. కుటుంబంలో ఒకరికి మాత్రమే అన్నదాతా సుఖీభవ పథకం వర్తిస్తుంది. వెబ్‌ల్యాండ్‌లో రైతు ఆధార్ నంబర్ తప్పుగా ఉంటే రెవెన్యూ అధికారులను సంప్రదించి సరి చేసుకోవాలి. జాబితాలో రైతు పేరు లేకపోయినట్లయితే వ్యవసాయ కేంద్రాల్లో సహాయకులను సంప్రదించాలని అధికారులకు సూచించారు. భూయజమాని చనిపోతే పరిశీలన సమయంలో వారిని జాబితాల నుంచి తిరస్కరించారు. వారసులకు పాసుపుస్తకాల జారీలో జాప్యం జరుగుతోంది. న్యాయపరమైన వివాదాలు, వెబ్‌ల్యాండ్‌లో నోషనల్ ఖాతాలు (పట్టా నంబరు ఇవ్వనివి)గా నమోదైన వాటిని తిరస్కరించారని వివరించారు. సాగు భూమికి ఆధార్ అనుసంధానంలో తప్పులు జరిగాయి. వీటిని తహసీల్దార్లకు పంపారు. అక్కడ ఇంకా సమస్య పరిష్కారం కాలేదు. నెలకు రూ.20 వేల కంటే ఎక్కువ జీతం పొందే ఉద్యోగులు తాజా, మాజీ ప్రజాప్రతినిధులు అర్హులు కారు. ఆక్వా సాగు, వ్యవసాయేతర అవసరాలకు వాడే భూములకు పథకం వర్తింపజేయలేదు. 10 సెంట్లలోపు భూమి కలిగినవారూ అనర్హులే. భూమి ఉన్న మైనర్లు కూడా అర్హులు కాదు. ఈకేవైసీ చేయని కేసులకు ప్రయోజనాలు అందలేదు. మరోవైపు రాష్ట్రంలోని కొందరు రైతులకు అన్ని అర్హతలు ఉన్నా అన్నదాత సుఖీభవ పథకం సొమ్ము జమ కావటం లేదు. పలు జిల్లాలో వేల మంది రైతులకు సాంకేతిక సమస్యలతో పథకం ఫలాలు అందలేదు. ఈకేవైసీ, బ్యాంకు అకౌంట్‌లకు ఆధార్ అనుసంధానం కాకపోవడం, కొందరి ఖాతాలు వాడకంలో లేకపోవడం వంటి కారణాలతో ఈ పథకానికి దూరమవుతున్నారు. వీరికి అన్యాయం జరగకుండా ప్రభుత్వం మరో అవకాశం ఇచ్చిందన్నారు. సమస్యలు సవరించుకున్న పత్రాలు సమర్పించిన వారికి అవకాశం కల్పించనున్నారు. అర్హత నిబంధనలకు భిన్నంగా ఉన్నవారికి తప్పించి నిబంధనల పరిధిలో అర్హులైన అందరికి అన్నదాత సుఖీభవ పథకం వర్తిస్తుందన్నారు. కౌలు రైతులకు ఈ పథకం పరిధిలో ప్రయోజనం కల్పిస్తామన్నారు. వ్యవసాయ బలోపేతం ద్వారానే పారిశ్రామిక రంగం అభివృద్ధి >>2

# విశాఖ ఉక్కు ప్రైవేటుపరం లేదు: ప్రభుత్వం

**విజయవాడ,నవంబరు 17,ప్రభాత వార్తప్రతినిధి:** విశాఖ ఉక్కు పరిశ్రమపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. తమ ప్రభుత్వం ఈ సంస్థను ప్రైవేటీకరణ చేయడం లేదని, ప్రగతివైపు ప్రస్థానం సాగిస్తుందని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు పలు పర్యాయాలు స్పష్టం చేసారు. ఇదే అంశాన్ని ఉటంకిస్తూ ఏపీ ప్రభుత్వం అధికారికంగా కీలక ప్రకటన చేసింది. ఎన్డీయే ప్రభుత్వ సహకారంతో వైజాగ్ స్టీల్ ప్లాంట్ బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 17 నెలల్లో ఉక్కు పరిశ్రమకు రూ.15 వేల కోట్ల సాయం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించినట్లు తెలిపింది. ఇక ఓవరాల్ కెపాసిటీ యుటిలైజేషన్‌ను 17 నెలల్లో 48 నుంచి 79 శాతానికి పెంచినట్లు సోదాహరణగా వివరించింది. దేశంలో మరే పబ్లిక్ సెక్టార్ కంపెనీకీ ఇవ్వని స్థాయిలో ప్రభుత్వాలు ఈ ఆర్థిక సాయం అందించినట్లు ప్రకటించింది. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ యాజమాన్యం ఇటీవల ఒక సర్క్యులర్ జారీ చేసింది. ఇది కార్మికుల్లో ఆందోళనకు కారణమైనట్లు తెలుస్తోంది. ఉత్పత్తికి అనుగుణంగానే జీతాలు చెల్లిస్తామని ఆ సర్క్యులర్‌లో యాజమాన్యం పేర్కొన్నట్లు కార్మిక సం >>2

# నేడు సిఎం, రేపు ప్రధాని

## సత్యసాయి జయంతి వేడుకలకు రాక

## హిల్‌వ్యూ స్టేడియంలో ప్రధాని ప్రసంగం

## విద్యుత్‌కాంతుల్లో వెలిగిపోతున్న పుట్టపర్తి




విద్యుత్ కాంతుల్లో వెలిగిపోతున్న పుట్టపర్తి

**అనంతపురం, నవంబరు 17 ప్రభాతవార్త బ్యూరో:** శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో భగవాన్ శ్రీసత్యసాయిబాబా 100వ జయంతి వేడుకల్లో భాగంగా దేశ ప్రధాని నరేంద్రమోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఇతర అతిరథ మహారథులు ఎందరో పాల్గొననున్నారు. ముఖ్యంగా ప్రధాని నరేంద్రమోదీ పుట్టపర్తికి వస్తుండటం హాట్ టాపిక్‌గా మారింది. ఈ నెల 19వ తేదిన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీభగవాన్ సత్యసాయి బాబా 100వ జయంతి వేడుకల్లో భాగంగా పుట్టపర్తిలోని హిల్‌వ్యూ స్టేడియంలో జరిగే భారీ బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగించనున్నారు. సత్యసాయి సెంట్రల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతియేటా అం తర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తుంటారు. అయితే శ్రీభగవాన్ >>2

# ఐపిఎస్ సంజయ్ బెయిల్ పిటిషన్‌ను ఏసిబి కోర్టు డిస్మిస్

**విజయవాడ,నవంబరు 17,పభాతవార్త ప్రతినిధి:** ఐపీఎస్ అధికారి సంజయ్ బెయిల్ పిటీషన్‌ను విజయవాడ ఏసీబీ కోర్టు డిస్మిస్ చేసింది. సంజయ్ బెయిల్‌ను కోర్టు డిస్మిస్ చేయడం ఇది మూడోసారి. ప్రభుత్వ నిధురలు దుర్వినియోగం చేశారని సంజయ్‌పై ఏసీబీ కేసు నమోదు చేసింది. వైకాపా ప్రభుత్వ హయాంలో అగ్నిమాపక శాఖ డీజీ,సీఐడీ ఏడీజీగా పనిచేసిన సమయంలో సంజయ్ అక్రమాలకు పాల్పడ్డారన్న కేసులో అభియోగాలు ఎదుర్కొంటూ జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు. తొలిసారి దాఖలు చేసుకున్న బెయిలు పిటీషన్‌ను సెప్టెంబరు 18న కోర్టు తోసిపుచ్చింది. అక్టోబర్‌లో సంజయ్ మరోసారి బెయిల్ పిటీషన్ దాఖలు చేయగా ప్రాసిక్యూషన్ తరపున న్యాయవాది బెయిల్ ఇవ్వద్దని వాదించారు. దీంతో రెండోసారి కూడా బెయిలు పిటీషన్‌ను కోర్టు డిస్మిస్ చేసింది. తాజాగా మరోసారి ఆయన బెయిల్ పిటీషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన ఏసీబీ కోర్టు పిటీషన్‌ను తోసిపుచ్చింది.




సోమవారం కర్నూలులో జరిగిన సంప్రదింపుల కమిటీసమావేశంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి మనోహర్‌లాల్

# పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులకు ప్రోత్సాహం

## దేశవ్యాప్తంగా 224 గిగా వాట్ సామర్థ్య ప్రాజెక్టులు:కేంద్రమంత్రి మనోహర్ లాల్

**కర్నూలు, నవంబరు 17, ప్రభాతవార్త :** పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు (పీఎస్ పీలు) మిగులు గ్రీన్ పవర్‌ను నిల్వ చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని.. వాటికి ప్రోత్సాహం ఇస్తామని కేంద్ర విద్యుత్ మంత్రి మనోహర్ లాల్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా పిన్నాపురం గ్రీన్కోప్రాజెక్టులో విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పార్లమెంటు సభ్యుల సంప్రదింపుల కమిటీ సమావేశంలో పిఎస్‌పిల అభివృద్ధి, వాటి అవసరం, భవిష్యత్ అవకాశాలపై విస్తృతంగా చర్చించారు. దేశవ్యాప్తంగా 224గిగా వాట్ల సామర్థం ఉన్న పీఎస్పీలను గుర్తించినట్లు సమావేశంలో వెల్లడించారు. ప్రస్తుతం సుమారు 7 గిగావాట్ సామర్థంతో పది ప్రాజెక్టులు పనిచేస్తుండగా, మరో 12 గిగా వాట్‌ల ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉన్నాయి. అదనంగా, 78గిగా వాట్ల సామర్థంతో 56 ప్రాజెక్టులు >>2

# అన్నమయ్య ప్రాజెక్టును ఆదుకోరా?



## నాలుగేళ్లు గడిచినా సాగని పునర్నిర్మాణం

## 40 మంది జల సమాధిని విస్మరిస్తున్న వైనం

## రక్షణ కట్టలకు నేటికీ దిక్కులేని పరిస్థితి

**రాజంపేట, నవంబరు 17 ప్రభాతవార్త:** ఉమ్మడి కడప జిల్లాలో 40 మందిని జల సమాధిచేసిన అన్నమయ్య ప్రాజెక్టు జల విలయానికి నేటికీ నాలుగేళ్లు. ప్రాజెక్టు పునర్ నిర్మాణానికి దిక్కులేదు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉంది. రాష్ట్ర ప్రభుత్వం అన్నమయ్య ప్రాజెక్టు పునర్ నిర్మాణం కోసం నియమించిన నిపుణుల కమిటీ సిఫార్సుల అమలుకి నిర్దిష్ట వ్యవధి లేదు. అన్నమయ్య ప్రాజెక్టు పునర్ నిర్మాణం విషయంలో సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ అమలుకు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. నిపుణుల కమిటీ సిఫార్సులు అమలు చేసేందుకు జిల్లా జల వనరుల శాఖకు పైసా నిధులు కూడా కూడా నిధులు విడుదల చేయలేదు. ఇప్పుడు వరద వచ్చినా అన్నమయ్య ప్రాజెక్టు పరివాహక గ్రామాలు అంతే సంగతి. ఎందుకంటే జల విలయం >>2

## ఇడి విచారణకు మళ్లీ అనిల్ అంబానీ గైర్హాజరు 5లో

## 12 నుండి చెన్నై-నరసాపురం వందేభారత్ సేవలు 6లో

# నిద్రలోనే..అగ్నికి ఆహుతి



హజ్ యాత్రకు బయలుదేరిన కుటుంబం(ఫైల్)

>> అతన్ని ఆసుపత్రిలో చేర్చించారు. మృతుల్లో విద్యానగర్, బహదూర్‌పురా, బజార్‌ఘాట్, మల్లేపల్లి వాసులే ఎక్కువగా వున్నారు. ఇందులో విద్యానగర్‌కు చెందిన ఒకే కుటుంబం వాసులు 18 మంది మరణించారు. మృతుల్లో 17 మంది పురుషులు, 18 మంది మహిళలు, 10 మంది చిన్నారులు వున్నారు. కాగా ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేయడంతో పాటు మృతుల కుటుంబాలకు ఐదు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాను ప్రకటించింది. మైనా రిటీ శాఖ మంత్రి అజారుద్దీన్‌తో పాటు మజ్లిస్ ఎంఎల్ఎ, ఆ శాఖ ఉన్నతాధికారులతో కూడిన బృందాన్ని, వీరి వెంట బాధిత కుటుంబం నుంచి ఇద్దరేసి చొప్పున సౌదీకి పంపేందుకు సర్కారు నిర్ణయించింది. కాగా మృతుల్లో పలువురికి సౌదీలోనే అంత్య క్రియలు నిర్వహించాలని వారి బంధువుల సూచనల మేరకు ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ వాసులను రోడ్డు ప్రమాదాలు వెంటాడుతూనే వున్నాయి. నెల రోజుల క్రితం కర్నూలు, 15 రోజుల క్రితం చేవెళ్లలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదాలను మరువక ముందే హైదరాబాద్‌కు చెందిన 45 మందిని సౌదీ అరేబియాలోని మదీనా సమీపంలో జరిగిన మరో రోడ్డు ప్రమాదం కబళించింది. ముస్లింలకు పవిత్ర స్థలం అయిన మక్కా దర్శనం కోసం ఈ నెల తొమ్మిదవ తేదీన హైదరాబాద్ నుంచి 46 మందితో కూడిన ఓ బృ ందం నాలుగు ట్రావెల్స్ ఏజెన్సీల ద్వారా ఆ దేశానికి వెళ్లింది. వీరంతా మక్కా యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకుని ఆదివారం రాత్రి ఉమ్రా కు రోడ్డు మార్గంలో బయలు దేరారు. అందరు ఒకే బస్సులో ఉమ్రాకు వస్తుండగా మదీనాకు 25 కిలో మీటర్ల దూరంలో వీరు ప్రయాణిస్తున్న బ స్సు డీజిల్ ట్యాంకర్‌ను ఢీ కొంది. తెల్లవారు జామున చుట్టూర చీకటిగా వున్న ప్రాంతంలో బస్సు డ్రైవర్ ఏమరపాటుగా వున్న సమ యంలో జరి గిన ఈ ఘోర ప్రమాదం నుంచి తప్పించుకునేం దుకు బస్సులో వున్న వారు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. బస్సు ఏసిది కావడం, తలుపులు మూసి వుండడం, అత్యవసన ద్వారం తెరుచుకోక పోవడం, ఇదే సమయంలో డీజిల్ ట్యాంకర్‌లోని ఇంధనమంతా బస్సుపై పడడంతో నిమిషాల వ్యవధిలో బస్సుకు మంటలు అంటుకున్నాయి. దీంతో బస్సులోని ప్రయాణీకులు అంతా నిమిషాల వ్యవధిలో సజీవ దహనం అయ్యారు. కాగా ఈ ఘటనలో షోయబ్ అనే వ్యక్తి తప్పించుకుని బయటపడి దీనిపై హైదరాబాద్‌లోని తమ కుటుంబీకులకు చెప్పడంతో ఈ ప్రమాదం విషయం వెలుగు చూసింది. కాగా ప్రమాదం విషయం తెలిసిన వెంటనే సౌదీ సర్కారు హుటాహుటిన అధికారులను రంగంలో దించి మంటల్లో చిక్కుకున్న బస్సుపై ఫైర్ ఇంజన్ల ద్వారా నీటిని చల్లి మంటలను ఆర్పింది. అంతకు ముందే తప్పించుకున్న షోయబ్‌ను ఆసుపత్రికి తరలించింది. అతను కోలుకుంటు న్నాడు. ఈ ఘటనలో చనిపోయిన వారి మృతదేహాలను స్థానిక ఆసుపత్రి మార్చ్యురీలో భద్రపరిచారు. ఈ ప్రమాదంలో చనిపోయిన వారిలో నగర ంలోని విద్యానగర్‌కు చెందిన విశ్రాంత ఉద్యోగి నసీరుద్దీన్ కుటుంబంలోని 18 మంది వున్నారు. వీరి తరువాత బహదూర్‌పురాకు చెందిన ఐదుగురు వున్నారు. కాగా ఈ ప్రమాదంలో మరణించిన వారి వివరాలను హజ్ కమిటీ ప్రకటించింది. మృతుల్లో ఇర్ఫాన్ అహ్మద్, హుమేరా నంజీన్. సబియా సుల్తానా, హందాన్, ఐజాన్, నసీరుద్దీన్, ఉమైజా, మరియం ఫాతిమా, షేక్ జైనుద్దీన్, మెహ్‌రిష్, మహమ్మద్, రిదా తాజీన్, ఉజైరుద్దీన్, అక్తర్ బే గం, అనీస్ ఫాతిమా, అమీనా బేగం, సారా బేగం, సలీం, షబానా బేగం, హుజైఫా జాఫర్, రిజ్వానా బేగం, సలావుద్దీన్, ఫరానా సుల్తానా, తాస్మి యా తాహ్రీన్, సనా, అబ్దుల్ ఖాదర్, గౌసియా బేగం, షెహనాజ్, మహమ్మద్ అలీ, రహమత్ బీ, రహీం వున్నీసా, మహమ్మద్ షోయబ్, రయీస్ బేగం, షెహజాన్, సారా మహమూద్, మహమ్మద్ మంజూర్, జహీన్ బేగం, ఫరీన్ బేగం, షౌకత్, జకియా, పర్వీన్ బేగం, మస్తాన్, సోహైల్, మ హమ్మద్ మౌలానా, షిరాహత్తిలు వున్నారు.

**అజారుద్దీన్ నేతృత్వంలో సౌదీకి వెళుతున్న ప్రత్యేక బృందం**

ఇదిలావుండగా సౌదీ అరేబియాలో ఘోర రోడ్డు ప్రమాదంపై సమాచారం అందగానే రాష్ట్ర సర్కారు వేగంగా స్పందించింది. దీనిపై సిఎం రేవంత్ రెడ్డి వెంటనే మైనారిటీ శాఖ మంత్రి అజారుద్దీన్‌తో పాటు ఆశాఖ ఉన్నతాధికారులతో ఫోన్‌లో సంప్రదించి సచివాల యంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేయించారు. మృతుల కుటుం బాలకు వెంటనే సమాచారం ఇవ్వాలని హజ్ కమిటీని సిఎం ఆదేశించారు. అజారుద్దీన్‌తో పాటు మైనారిటీ శాఖ ఉన్నతాధికారులతో కూడిన ఒక బృందాన్ని సౌదీ అరేబియాకు పంపాలని సిఎం ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ఐదేసిఇ లక్షల రూపాయల న ష్ట పరిహారం ప్రకటించారు. సౌదీ అరేబియా వెళ్లే బృందంలో మృతుల కుటుంబం నుంచి ఇద్దరిని తీసుకువెళ్లాలని ఆదేశించారు. ఈ ఘటనపై నాం పల్లిలోని హజ్ భవన్ అధికారులు వెంటనే స్పందించి మృతుల కుటుంబాలతో మాట్లాడారు. సౌదీ అరేబియాలోని భారత రాయబార కార్యాలయ అధికారులతో మాట్లాడి ప్రమాదంపై వివరాలు సేకరించారు. మృతుల కుటుంబ నుంచి సౌదీ అరేబియా వెళ్లాలనుకునే వారికి పాస్‌పోర్టు వుంటే వెంట నే తమతో సంప్రదించాలని, పాస్‌పోర్టు లేకుంటే దీనికోసం వెంటనే దరఖాస్తు చేయాలని హజ్ భవన్ అధికారులు తెలిపారు.కాగా మృతుల్లో పలు వురికి సౌదీలోనే అంత్యక్రియలు జరగనున్నాయి, విద్యానగర్‌కు చెందిన నసీరుద్దీన్ కుటుంబంలోని 18 మంది ఈఘటనలో చనిపోవడం తెలిసిందే. వారి కుటుంబీకుల విజ్ఞప్తి మేరకు చనిపోయిన వారిమృతదేహాలకు అక్కడే అంత్యక్రియలు చేయనున్నారు. మిగతా వారి విషయంలో వారి కుటుంబీకుల అభిప్రాయాలను హజ్ భవన్ అధికారులు సేకరిస్తున్నారు.

## సౌదీ ప్రమాదంపై ప్రధానిమోడీ దిగ్భ్రాంతి

**న్యూఢిల్లీ,నవంబరు 17:**సౌదీఅరేబియాలోజరిగిన ఘోర ప్రమాదంపై ప్రధాని నరేంద్రమోడీ దిగ్భ్రాంతినివ్యక్తంచేసారు. మృతుల కుటుంబాలకుసానుభూతి తెలిపారు. గాయపడినవారు సత్వరమే కోలు కోవాలనిప్రార్థించారు.రియాద్‌లోని ఎంబసీ,జెడ్డాలోని కాన్సులేట్ లుఅవసరమైన సాయం అందిస్తున్నాయని మోడీ సోషల్‌మీడియాలో పోస్టుచేసారు.



హసీనాకు ఉరిశిక్ష ప్రకటించడంతో సోమవారం ఢాకాలో అల్లర్లు చెలరేగిన దృశ్యం

# షేక్ హసీనాకు ఉరి శిక్ష

>> తంగా పెద్దఎత్తున హింస చెలరేగి, మారణహోమం జరిగిందని న్యాయమూర్తి పేర్కొన్నారు. హసీనాకు, దక్షి ణ ఢాకా మున్సిపల్ కార్పొరేషన్‌కు మధ్య జరిగిన సంభాషణలను కూడా ఆయన చదివి వినిపించారు. ప్రజలను రజాకార్లుగా, ప్రభుత్వ వ్యతిరేకులుగా ముద్రవేసి హింసను హసీనా రెచ్చగొట్టారని, ఆమెపై అభియోగాల నిర్ధారణకు తగిన ఆధారాలున్నాయని చెప్పారు. జులై 14న మీడియా సమావేశంలో కూడా అవమానకరమైన వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు. నిరసనకారులపై ప్రాణాంతక ఆయుధాలు ఉపయోగించేలా షేక్ హసీనా పోలీసులు, సైన్యాన్ని ఆదేశించారని మరో న్యాయమూర్తి తీర్పులో ప్రస్తావించారు. గాయపడినవారికి వైద్యం అందించేందుకు కూడా ఆమె నిరాకరించారని తెలిపారు. షేక్ హసీనా అధికారంలో ఉండేందుకు బలప్రయోగం చేశారని పేర్కొన్నారు. తీర్పు ఇవ్వడంలో ఏదైనా ఆలస్యం జరిగితే క్షమించాలని కోరారు. ఇదే కేసులో బంగ్లాదేశ్ మాజీ హోంమంత్రి అసదుజ్జమాన్ ఖాన్ కమల్‌కు కూడా మరణ శిక్ష విధించిన ప్రత్యేక ట్రైబ్యునల్, అప్పటి పోలీస్ చీఫ్ చౌధురి అబ్దుల్లాకు ఐదేళ్ల కారాగార శిక్ష విధించింది. మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడినట్లు నిర్ధారిస్తూ సోమవారం ఈ సంచలన తీర్పును వెలువరించింది.

తీర్పు నేపథ్యంలో బంగ్లాదేశ్‌లో ముఖ్యంగా రాజధాని ఢాకాలో హై అలర్ట్ ప్రకటించారు. ఎవరైనా వాహనాలు తగలబెట్టేందుకు, బాంబులు విసిరేందుకు ప్రయత్నిస్తే వారిని కాల్చివేయాలంటూ ఢాకా పోలీస్ చీఫ్ షేక్ మహమ్మద్ సజ్జత్ అలీ ఆదేశాలు జారీ చేశారు. ఇక తీర్పు నేపథ్యంలో ఐసిటి చుట్టూ భద్రతను కట్టుదిట్టం చేశారు. విద్యార్థుల ఆందోళనతో పదవీచ్యుతురాలైన షేక్ హసీనా గత ఏడాది ఆగస్టు 5న బంగ్లాదేశ్ వీడి భారత్‌కు వచ్చారు. అప్పటి నుంచి ఒక రహస్య ప్రదేశంలో ఉంటున్నారు. ఐసిటి తీర్పుపై బంగ్లాదేశ్‌లోని మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని మధ్యంతర ప్రభుత్వం హర్షం వ్యక్తం చేసింది. దీనిని ఒక 'చారిత్రక తీర్పు'గా అభివర్ణించింది. మరోవైపు, ఈ తీర్పును షేక్ హసీనా తీవ్రంగా ఖండించారు. ఇది పూర్తిగా రాజకీయ ప్రేరేపితమని ఆరోపించారు. రాయిటర్స్‌తో ఆమె మాట్లాడుతూ.. "ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నిక కాని, ఎలాంటి చట్టబద్ధత లేని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కీలుబొమ్మ ట్రైబ్యునల్ ఈ తీర్పు ఇచ్చింది. కోర్టులో నా వాదన వినిపించుకోవడానికి నాకు సరైన అవకాశం ఇవ్వలేదు. సరైన ఆధారాలను నిష్పక్షపాతంగా పరిశీలించే నిజమైన న్యాయస్థానం ముందు నాపై వచ్చిన ఆరోపణలను ఎదుర్కోవడానికి నేను భయపడను' అని ఆమె స్పష్టం చేశారు.

భారత్- బంగ్లాదేశ్ మధ్య ఉన్న అప్పగింత ఒప్పందం ప్రకారం షేక్ హసీనా, అసదుజ్జమాన్ ఖాన్‌లను తమకు అప్పగించాలని యూనస్ సర్కార్ భారత ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు రాయిటర్స్ వార్తా సంస్థ ఒక కథనాన్ని ప్రచురించింది. బంగ్లాదేశ్ ప్రభుత్వం గతంలో చేసిన అభ్యర్థనలపై భారత్ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. ఈ కీలక పరిణామంపై భారత విదేశాంగ శాఖ ఆచితూచి స్పందించింది. బంగ్లాదేశ్ అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ ఇచ్చిన తీర్పును పరిగణనలోకి తీసుకున్నట్టు ఒక ప్రకటనలో పేర్కొంది. "పొరుగు దేశంగా, బంగ్లాదేశ్ ప్రజల ప్రయోజనాలకు భారత్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది. ఆ దేశంలో శాంతి, ప్రజాస్వామ్యం, సుస్థిరత నెలకొనాలని కోరుకుంటున్నాం. ఈ లక్ష్యం కోసం సంబంధిత వర్గాలతో నిర్మాణాత్మకంగా వ్యవహరిస్తాం' అని విదేశాంగ శాఖ తెలిపింది. ఈ ప్రకటన ద్వారా భారత్ ఏ పక్షం వహించకుండా తటస్థ వైఖరిని ప్రదర్శించింది.

## పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులకు ప్రోత్సాహం

>> ప్రణాళికాబద్ధంగా వివిధ దశల్లో కొనసాగుతున్నాయి. సౌరశక్తి లేని సమయాల్లో నిల్వ విద్యుత్ అవసరాన్ని తీర్చడంలో పి ఎస్ పిలు కీలకమని మంత్రి పేర్కొన్నారు. పి.ఎస్.పి జలాశయాల్లో బాష్పీభవన నష్టాలను తగ్గించేందుకు తేలియాడే సౌర విద్యుత్ ప్రాజెక్టులను ప్రాయోగిక పరిష్కారంగా అమలు చేయాలని సూచించారు. పిఎస్‌పిల అభివృద్ధిలో వేగం కోసం స్థల కేటాయింపు, నీటి కేటాయింపు, అనుమతుల వేగవంతం వంటి వాటిలో రాష్ట్ర ప్రభుత్వాలు చురుకుగా వ్యవహరించాలని కోరారు. గ్రీన్ ఎనర్జీ సెస్, నీటి పన్నులు, రిజర్వాయర్ లీజు ఫీజుల ఉపసంహారణపై రాష్ట్రాలతో చర్చించాలని కమిటీ సభ్యులను మంత్రి అభ్యర్థించారు. పి ఎస్ పిల వేగవంత అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అనేక విధాన కార్యక్రమాలు చేపట్టింది. సైట్ కేటాయింపు మార్గదర్శకాలు, ఉచిత విద్యుత్ మరియు స్థానిక ప్రాంత అభివృద్ధి నిధిలో మినహాయింపులు, 2028 జూన్ 30లోగా అనుమతులు పొందిన ప్రాజెక్టులకు 25 సంవత్సరాల పాటు ఐ ఎస్ టి ఎస్ ఛార్జీల మాఫీ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నట్లు అధికారులు వివరించారు. అదనంగా, మౌలిక సదుపాయాల అభివృద్ధికి బడ్జెట్ మద్దతు కల్పించడంతో పాటు పి ఎస్ పి నిల్వ సామర్థ్య సేకరణకు టారిఫ్‌ఆధారిత పోటీ బిడ్డింగ్ మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు. పి ఎస్ పిల పర్యావరణ ప్రభావాలు, వాటి తక్కువ ప్రభావితత, అలాగే గాలిసౌర శక్తితో సమన్వయం వంటి అంశాలను కూడా కమిటీ చర్చించింది. పి ఎస్ పిల వల్ల పునరుత్పాదక ఎనర్జీ వినియోగం మరింత విస్తరిస్తుందని సభ్యులు అభిప్రాయపడ్డారు. సహాయ విద్యుత్ మంత్రి శ్రీపాద యెస్సో నాయక్ మాట్లాడుతూ, పిన్నాపురం 1680 మెగావాట్ల పి.ఎస్.పిలోని ఎనిమిది యూనిట్లు, టెహ్రీ 500 మెగావాట్ల పి.ఎస్.పి విజయవంతంగా ప్రారంభం కావడం కేంద్రం-రాష్ట్రాలు-పి ఎస్ యులు-ప్రైవేట్ రంగం మధ్య బలమైన సమన్వయాన్ని సూచిస్తుందని పేర్కొన్నారు. దేశంలో గ్రీన్ ఎనర్జీ నిల్వ సామర్థ్యాన్ని పెంచడంలో పి ఎస్ పిల పాత్ర మరింత కీలకమవుతున్న నేపథ్యంలో, ఈ సమావేశం భవిష్యత్ చర్యల దిశను స్పష్టంగా సూచించిందని అధికారులు తెలిపారు.

## సౌదీ దుర్ఘటనపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ దిగ్భ్రాంతి

**విజయవాడ,నవంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** సౌదీ అరేబియాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో తెలంగాణకు చెందిన పలువురు ఉమ్రా యాత్రికులు మరణించడం పట్ల ఆంధ్రప్రదేశ్ రాజకీయ ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సహా పలువురు నేతలు మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ ఘటనపై సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా స్పందించారు. "పవిత్ర ఉమ్రా యాత్రలో తెలంగాణకు చెందిన మన సోదర సోదరీమణులు మరణించారన్న వార్త నన్ను తీవ్రంగా కలచివేసింది. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ప్రార్థిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. మదీనా సమీపంలో జరిగిన ఈ ప్రమాదంలో 42 మంది భారతీయులు మరణించడం హృదయ విదారకమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని తెలిపారు.మంత్రి నారా లోకేశ్ సౌదీ అరేబియా దుర్ఘటనపై దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు. మైనారీ సంక్షేమశాఖా మంత్రి ఫరూక్ ఈ ఘటనపై విచారం వ్యక్తం చేసారు. మాజీ సీఎం వైఎస్ జగన్ కూడా ఈ దుర్ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి స్తున్నాను. ఈ కష్ట సమయంలో మృతుల కుటుంబాలకు నా ప్రార్థనలు ఉంటాయి" అని జగన్ పోస్ట్ చేశారు. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కూడా ఈ ఘటనపై విచారం వ్యక్తం చేశారు. మృతదేహాలను గౌరవప్రదంగా స్వదేశానికి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని షర్మిల కోరారు.

# నేడు సిఎం, రేపు ప్రధాని

>> సత్యసాయి బాబా 100వ జయంతి వేడుకలను ప్రభుత్వ పరంగా నిర్వహించడం ఒక ఎత్తైతే, జయంతి ఉత్సవాలకు ప్రధాని నరేంద్రమోదీ ముఖ్య అతిథిగా హాజరవుతుండటం చర్చనీయాంశంగా మారింది. ఈ నెల 19వ తేదిన ప్రధాని నరేంద్రమోదీ ప్రత్యేక విమానంలో పుట్టపర్తి ఎయిర్ పోర్టుకు చేరుకుని పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయంలో శ్రీ సత్యసాయి బాబా సమాధిని సందర్శిస్తారు. తదనంతరం పుట్టపర్తిలోని హిల్‌హ్యూ స్టేడియంకు చేరుకుని శ్రీ సత్యసాయి విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులు, భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ చేతులు మీదుగా పలు పథకాలను ఆవిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని తెలియవచ్చింది. శ్రీ సత్యసాయి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే మహిళా విద్యార్థినీలకు ఉపయోగపడే విధంగా ఒక స్కీంను ప్రకటించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అదే విధంగా కొంత మంది రైతులను ఎంపిక చేసి పాడి ఆవులను పంపిణీ చేసే కార్యక్రమాన్ని కూడా ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం తరుపున శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతి వేడుకలను ప్రతిష్టగా తీసుకుని నాణ్యాలు, స్టాంపులు ఆవిష్కరించే ఆలోచనలో అధికారులు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. జిల్లా పర్యటనలో ప్రధాని నరేంద్రమోదీ చేతులు మీదుగా ఏం కార్యక్రమాలు చేపడతారు, ఏ పథకాలు ఆవిష్కరిస్తారన్నది ఇంకా అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ప్రధాని నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు పర్యటనలకు సంబంధించి కూడా అధికారికంగా పర్యటన వివరాలను ప్రకటించాల్సి ఉంది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 18వ తేదిన (మంగళవారం) సాయంత్రం పుట్టపర్తికి చేరుకునే అవకాశం కనిపిస్తోంది. బుధవారం ఉదయం పుట్టపర్తి ఎయిర్‌పోర్టులో ప్రధాని నరేంద్రమోదీకి స్వాగతం పలకనున్నారు విఐపిల అధికారుల పర్యటన వివరాలను గుట్టుగా ఉంచడం గమనించ దగ్గ విషయం. ఇదిలా ఉండగా శ్రీ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతి వేడుకల్లో భాగంగా పుట్టపర్తి విద్యుత్ దీపాలతో వెలిగిపోతోంది. జిల్లా మంత్రులు సత్యకుమార్ యాదవ్, సవితమ్మ, పయ్యావుల కేశవ్, ఎంపిలు బికె.పార్థసారథి, అంబికా లక్ష్మినారాయణ తదితరులు సత్యసాయి బాబా జయంతి వేడుకలు విజయవంతానికి సన్నాహాలు చేస్తున్నారు.ఈ నెల 23వ తేదిన భగవాన్ సత్యసాయిబాబా జయంతి ఉంది. ఆరోజు కూడా సీఎం చంద్రబాబునాయుడు ఇతర ముఖ్యులు పాల్గొనే అవకాశం ఉంది. శ్రీ సత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోమవారం అధికారులు, ప్రజా ప్రతినిధులతో పుట్టపర్తిలో సత్యసాయి జయంతి వేడుకలపై సమీక్ష నిర్వహించారు.

## గవర్నర్, డి సీఎం కూడా నేడు పుట్టపర్తికి రాక

**పుట్టపర్తి, నవంబర్ 17, ప్రభాతవార్త :** రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్య, హెచ్ ఆర్ డి, ఐటి ఎలక్ట్రానిక్‌శాఖామంత్రి నారా లోకేష్ లు మంగళవారం పుట్టపర్తి రానున్నట్లు అధికార వర్గాలు తెలియజేశాయి. మంగళవారం మధ్యాహ్నం 3:30 గంటలకు రాజ్ భవన్‌నుండి గవర్నర్ బయలుదేరి అక్కడి నుండి ప్రత్యేక విమానంలో సాయంత్రం 5 :20 గంటలకు పుట్టపర్తి శ్రీ సత్యసాయి విమానాశ్రయానికి చేరుకున్నట్లు తెలియజేశారు.

సాయంత్రం ఐదున్నర గంటలకు ప్రశాంతి నిలయం శ్రీనివాస అతిథి గృహంకు చేరుకొని రాత్రికి అక్కడే బస చేయనున్నట్లు తెలిపారు. అలాగే డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సాయంత్రం నాలుగు గంటలకు విజయవాడ గన్నవరం విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో బయలుదేరి 05: 20 గంటలకు సత్యసాయి విమానాశ్రయం చేరుకుంటారని తెలిపారు.

ఆయన శ్రీనివాస అతిథి గృహంలో బస తెలియజేశారు. మంత్రి నారా లోకేష్ మధ్యాహ్నం 3:30 గంటలకు హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ నుంచి బయలుదేరి ప్రత్యేక పుట్టపర్తి విమానాశ్రయానికి సాయంత్రం 5:20 గంటలకు చేరుకున్నట్లు తెలిపారు.

ఆయన పుట్టపర్తి రూరల్ పరిధిలోని కప్పల బండ గ్రామంలో ఏపీఐఐసీ లేఔట్ సందర్శించనున్నట్లు తెలియజేశారు. వీరు 19వ తేదీన ప్రధానమంత్రి పర్యటనలో పాల్గొంటారని అధికార వర్గాలు తెలియజేశాయి.

## విశాఖ ఉక్కు ప్రైవేటుపరం లేదు: ప్రభుత్వం

>> ఘాలు చెబుతున్నాయి. దీని వల్ల నష్టపోతామని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. దాంతో తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఉక్కు కార్యాలయం ముట్టడికి కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేసేది లేదని సీఎం చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారు. తాజాగా విశాఖ ఉక్కు యాజమాన్యం తీసుకొచ్చిన ఆదేశాలతో ప్రస్తుతం ఈ వివాదం రేగింది. సెప్టెంబర్,అక్టోబర్ నెలల్లో తమందరికీ యాజమాన్యం పూర్తి జీతాలు అందజేసిందని కార్మిక సంఘాలు చెబుతున్నాయి.నవంబర్ నుంచి మాత్రం అందుకు భిన్నంగా జీతాలు చెల్లింపు ఉంటుందని యాజమాన్యం చెబుతోందని కార్మిక సంఘాలు అంటున్నాయి. ఉత్పత్తికి అనుగుణంగానే జీతాల చెల్లింపులు ఉంటాయని సంస్థ జారీచేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేయడంపై వారంతా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. నిర్ణీత లక్ష్యానికి అనుగుణంగా 100 శాతం ఉత్పత్తి జరిగితేనే 100 శాతం జీతాలు ఇస్తామని యాజమాన్యం ఉత్తర్వుల్లో పేర్కొందని చెబుతున్నారు. ముడి పదార్థాలు సరిగ్గా అందుబాటులో లేవని.. తరచూ సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయని ఆవేదన చెందుతున్నారు. సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ఉంటే ఉత్పత్తి సాధ్యమవుతుందని కార్మిక సంఘాలు స్పష్టం చేస్తున్నాయి.

## రెండోవిడత

>> సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ఆదాయంలో 35 శాతం ప్రాథమిక రంగం నుంచే వస్తుందనడం ద్వారా వ్యవసాయ ప్రాధాన్యతకు మరోసారి నిదర్శనం లభించిందని చెప్పారు. వ్యవసాయ రంగంలో జరుగు తున్న విప్లవాత్మక మార్పులతో ఆంధ్రప్రదేశ్ దేశానికి మార్గదర్శకంగా నిలుస్తోంది. ఫామ్ మెకనైజేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డ్రోన్ల వినియోగం రైతుల ఖర్చులను భారీగా తగ్గించి, లాభదాయకతను పెంచుతోందని వివరించారు. రసాయనాలు లేని సహజ వ్యవసాయ ఉత్పత్తులకు గల డిమాండ్ పెరుగుతుండటంతో, సహజ వ్యవసా యాన్ని మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. తొమ్మిదేళ్ల క్రితం ముందుచూపుతో వ ప్రవేశపెట్టిన న్యాచురల్ ఫార్మింగ్, నేడు ఆంధ్రప్రదేశ్‌కు ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిందని అచ్చెన్నాయుడు గుర్తుచేశారు. వ్యవసాయ రంగంలో పెట్టుబడి ఖర్చులు తగ్గించడం, మార్కెటింగ్ సదుపాయాలు మెరుగుపరచడం తమ ప్రధాన లక్ష్యాల్లో ఒకటిగా ఉందని మంత్రి పేర్కొన్నారు. రైతుల ఆదాయాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషించే ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు.

### వారం - వర్జ్యం

18-11-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
త్రయోదశి ఉ.7.12
స్వాతి పూర్తి, విశాఖ కార్తె
వర్జ్యం : ఉ.11.19-1.07
దు.ఉ.8.30-9.15, 2) రా.10.06-10.51
శుభసమయం : సా.5.30-6.30
రాహుకాలం - మ.3.00-4.30

### వార్తాఫలం

**మేషం :** ఇతరులను నమ్మి ముఖ్యమైన కార్యక్రమాలను అప్పగించకండి. వ్యవహరించండి. రుణపత్రిదుల నుండి బయటపడతారు.

**వృషభం:**సమయస్ఫూర్తితో వ్యవహరించి లాభపడతారు.ధనలాభం.జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**మిథునం:** గత అనుభవాల పాఠాలు శ్రమ లేకుండా మిమ్మలను ముందుకు నడిపిస్తాయి. సన్నిహితుల నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**కర్కాటకం :** కోర్టు కేసుల నుండి బయటపడతారు.వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి.నూతన కార్యక్రమాల చేపడతారు.

**సింహం:**పాత మిత్రలను కలిసి ఆనందంగా గడుపుతారు. సాంకేతి విద్యావకాశాలు లభిస్తాయి. ఉద్యోగయత్నాలు కలిసి వస్తాయి.

**కన్య :** దీర్ఘకాలిక ఋణాలు వసూలవుతాయి. అరుదైన ఆహ్వానాలు అందుతాయి. దూర ప్రాంతాల నుండి సంతోషకరమైన వార్తలు అందుకొంటారు.

**తుల :** మీ శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. భాగస్వామ్య వ్యాపారాలు విస్తరిస్తారు. స్థిరాస్థి వృద్ధి చెందుతుంది. గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**వృశ్చికం:**స్థిరాస్థి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. శ్రమకు తగిన ఫలితాలు పొందుతారు.

**ధనుస్సు:**ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న అవకాశాలు లాభిస్తాయి.భూవివాదాలు తీరి లబ్ధి పొందుతారు.సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**మకరం:**సమస్యలు తీరి ఊరట చెందుతారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. సోదరులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**కుంభం:** దూరప్రాంత ప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడుతాయి.స్థలాలు క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**మీనం :** చేపట్టిన కార్యక్రమాలు సకాలంలో పూర్తిచేస్తారు.దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త ఆనందం కలుగుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అన్నమయ్య ప్రాజెక్టును ఆదుకోరా?

>>తర్వాత నేటికీ గ్రామాలకు రక్షణ ఇచ్చే జగతి కట్టలకు మరమ్మతులే లేవు. ఇది అన్నమయ్య ప్రాజెక్టు దారుణ పరిస్థితి.

2021 రాత్రి ఒక్కసారిగా అన్నమయ్య ప్రాజెక్టుకు చేయ్యేరు వరద పోటెత్తింది .లక్షల క్యూసెక్కుల వరద తన్నుకు వచ్చింది. 40 మందిని జల సమాధి చేసింది. ఊర్లకు ఊర్లు మునిగిపోయాయి. వందల ఎకరాల భూములు ఇసుక మేటలు అయ్యాయి. గ్రామాలు తుడిచిపెట్టుకుపోయాయి. జగన్ హయాంలో రెండున్నర సంవత్సరాల పాటు ప్రాజెక్టును పట్టించుకోలేదు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి ఒకటిన్నర సంవత్సరం దాటినా ఇంకా పరిస్థితుల్లో ఏమాత్రం మార్పు లేదు. ఫలితంగా రైతులు అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణం కోసం వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారు.వైసిపి హయాంలో పనులు చేపట్టిన కాంట్రాక్టర్ కూటమి ప్రభుత్వం మరలా అనుమతి ఇస్తేనే చేపడతామని అధికారులకు స్పష్టం చేశారు. అందుకు కారణం రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ హాయంలో చేపట్టిన ప్రాజెక్టుల పనులలో 25 శాతం పనులు కూడా పూర్తి కాకుంటే సంబంధిత ప్రాజెక్టు పనులను నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఈ నేపథ్యంలో నిపుణుల కమిటీ సిఫార్సులను అమలు చేసేందుకు ప్రభుత్వ అనుమతి కోరుతూ ప్రాజెక్టు అధికారులు నివేదిక పంపారు. నిపుణుల కమిటీ జూలై నెల 13న ప్రాజెక్టును పరిశీలించింది. పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ చైర్మన్, కేంద్ర జల సంఘం చీఫ్ ఇంజనీర్ రమేష్ కుమార్ నేతృత్వంలో కమిటీ ప్రాజెక్టును క్షుణ్ణంగా పరిశీలించింది. ఆయనతోపాటు జియో లాజికల్ సర్వే ఆఫ్ ఇండియా(జి ఎస్ ఐ)మాజీ డైరెక్టర్ రాజు,సిఇ సిడిఓ విజయ భాస్కర్, హైడ్రాలజీ గేట్ల నిపుణుడు సత్యనారాయణ, కడప ఇంచార్జ్ చీఫ్ ఇంజనీర్ శ్రీరామచంద్రమూర్తి(గత నెల 30న పదవి విరమణ చేశారు) ఉన్నారు. ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని వారి వెంట తీసుకువెళ్లారు. స్వయంగా డిజైన్లను పరిశీలించారు. ఇప్పటికే ప్రభుత్వ పరిశీలనలో ఉన్న డిజైన్లను పరిశీలించారు. అన్నిటినీ పరిశీలించిన తర్వాత ప్రాజెక్టుకు వస్తున్న వరద నీటి ఉధృతిని తట్టుకునేలా డ్యామ్ ను నిర్మించాలని, గతంలో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పలు అంశాలను పరిగణలోకి తీసుకొని అన్నమయ్య ప్రాజెక్టు పునర్ నిర్మాణం గాలి మరియు భూకంపం వచ్చినా తట్టుకునే స్థాయిలో నిర్మాణం పనులు చేపట్టాలని, అందుకు ప్రాజెక్ట్ నిర్మాణాల్లో చాలా అరుదుగా ఉపయోగించే కోర్ వాల్ పద్ధతిలో ఎర్త్ డ్యామ్ నిర్మాణాన్ని చేపట్టాలని నిపుణుల కమిటీ మధ్యంతర నివేదికలో స్పష్టం చేసింది. సాంప్రదాయ రాక్ ఫిల్మ్ నిర్మాణం వైపు కూడా నిపుణుల కమిటీ ఒక దశలో మొగ్గుచూపింది. తుంగభద్ర డ్యాం గేట్లు మొరాయించిన నేపథ్యంలో ఇక్కడ కూడా గతంలో జరిగిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అన్నమయ్య ప్రాజెక్టు గేట్ల పటిష్టతకు కూడా చర్యలు చేపట్టాలని నిపుణుల కమిటీ ప్రభుత్వానికి పంపింది. అయితే వచ్చిన చిక్కల్లా గతంలో టెండర్లు పిలిచిన ప్రకారం కాకుండా పనులు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీ సిఫార్సుల ఆధారంగా పనులు చేపట్టాల్సి ఉంది. ఈ సిఫార్సులు అమలు చేయాలంటే ప్రభుత్వ అనుమతి అనివార్యం. ఎందుకంటే గత ప్రభుత్వ హయాంలో బ్యారేజీ నిర్మాణం ప్రతిపాదనతో 787 కోట్ల అంచనా వ్యయంతో టెండర్లు పిలిచారు. తాజాగా బ్యారేజ్ ప్రతిపాదనను నిపుణుల కమిటీ పక్కన పెట్టింది. ఈ నేపథ్యంలో జలవనరుల శాఖ జిల్లా అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి ఇప్పుడున్న కమిటీ సిఫార్సు చేసిన పనులు చేపట్టేందుకు డయాఫ్రమ్ వాల్ పరిస్థితి ఎలా ఉందో కనుక్కోవడం, గేట్ల పటిష్టత తెలుసుకొనేందుకు వివిధ పరీక్షలు చేపట్టాల్సి ఉంది. ఈ పనులు చేపట్టిన తర్వాత ఫలితం తెలుసుకుని నిపుణుల కమిటీకి పంపాల్సి ఉంది. తర్వాతనే ప్రాజెక్టు పునర్నిర్మాణం విషయంలో పక్కాగా నిర్ణయం తీసుకునేందుకు అవకాశం ఉంది.

# వైకుంఠ ద్వార దర్శనంలో స్థానికులకు అవకాశమిస్తారా?



### - టోకెన్లు ఆఫ్‌లైన్‌లోనే ఇవ్వాలంటున్న భక్తులు

**తిరుమల,నవంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసంలో అత్యంత పవిత్రమైన వైకుంఠ ఏకాదశి,ద్వాదశి పర్వదినాల్లో తిరుమల ఆలయంలో వైకుంఠద్వారం తెరచి భక్తులకు కల్పించే దర్శనాల్లో స్థానికులకు ప్రాధాన్యతనిస్తారా అనే ప్రశ్నలు ఇప్పుడు బలంగా వినిపిస్తున్నాయి. గతంలో ఐదేళ్ళక్రిందట వరకు రెండురోజులు మాత్రమే (48గంటలు)వైకుంఠద్వారాలను తెరచి వుంచి దర్శనం చేయించే సందర్భంలో ఎలాంటి టోకెన్లు, టిక్కెట్లు లేకున్నా సరాసరి భక్తులను నేరుగా తిరుమలకు అనుమతించి వైకుంఠమ్ 1,2 క్యూకాంప్లెక్స్‌లు నిండితే నారాయణగిరి ఉద్యానవనాలు, ఆ తరువాత ఔటర్‌రింగురోడ్డుమీదుగా భక్తులను క్యూలైన్లలో అనుమతించేవారు. అందుకు తగ్గట్లు భక్తులకు కూడా తిరుమలలోనే సకల సౌకర్యాలు కల్పించి నిరంతరాయంగా అల్పాహారం, అన్నప్రసాదాలు, మంచినీరు.కాఫీ, పాలు పంపిణీ చేసిన సందర్భాలు ఉన్నాయి. అంతేగాక తిరుపతిలోనే కేవలం 60వేల వరకు ఎస్‌ఎస్‌డి టోకెన్లు స్థానికులకు మాత్రమే జారీచేసేవారు. బయటి వ్యక్తులు ఎవరూ కూడా తిరుపతికి చేరుకునేవారు కాదు. గత ఐదేళ్ళుగా వైకుంఠద్వార దర్శనాలను పదిరోజులు చేయడం, ఎలాంటి దర్శన టిక్కెట్, టోకెన్ లేని భక్తులను తిరుమలకు అనుమతించడం లేదు. పైగా రోజువారీ టోకెన్లు కూడా ఆయారోజుల్లో జారీచేయక ఒకేదఫాగా వరుసగా టోకెన్లు జారీచేసే విధానం వల్ల కూడా పరిస్థితి గందరగోళంగా మారుతుంది. ఇందుకు ఈ ఏడాది జనవరి 8న తిరుపతిలో జరిగిన విషాద ఘటనలే నిదర్శనం. అయితే ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ఎస్‌ఇడి టిక్కెట్లు 25వేల వరకు జారీచేసేవారు. ఇతర దర్శనాలన్నీ రద్దుచేసేవారు. అప్పట్లో చక్కటి ప్రణాళికలతో టిటిడి అధికారులు చిన్నపాటి లోటుపాటులేకుండా భక్తులకు వైకుంఠద్వార దర్శనాలు చేయించిన సందర్భాలు ఎక్కువ. ఇప్పుడు పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు కొనసాగిస్తుండటంతో డిసెంబర్ 30,31తేదీల్లో వైకుంఠ ఏకాదశి,ద్వాదశి పర్వదినాలకు స్థానికులకు మాత్రమే టోకెన్ అవకాశం కల్పించడం మంచిదని భక్తులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఆన్‌లైన్‌లో అందుకున్న వాళ్ళు ఆ రెండురోజులు తిరుమలకు వచ్చినా ఎలాంటి ఇబ్బందులు ఉండవనేది టిటిడి వర్గాల్లో కూడా వినిపిస్తున్న వాదనలు. 2026 జనవరి 1 నూతన ఆంగ్ల సంవత్సరం సెంటిమెంట్ ఉండటంతో భక్తులు ఆన్‌లైన్‌లోనే ముందుగా టోకెన్‌లు అందుకునే వీలు కల్పించాలని సూచనలు వస్తున్నాయి. జనవరి 8వతేదీ వరకు కొనసాగే వైకుంఠద్వార దర్శనాలను ఆఫ్‌లైన్‌లో తిరుపతిలో ఏరోజుకారోజు ముందుగా జారీ చేస్తే భారీగా భక్తులు చేరుకునే వీలుండదు. పైగా రద్దీని కట్టడిచేసే అవకాశం కలుగుతుంది. మరీ టిటిడి అధికారులు ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్ కొంత అనుభవం ఉండటంతో స్థానికులకోసం కేటాయించిన వైకుంఠద్వార దర్శనాలు ఆ రెండురోజులు వారికే ఇప్పించేలా చూడాలని కోరుతున్నారు. ఏకంగా ఆన్‌లైన్‌లో టోకెన్లు జారీచేస్తే సామాన్యభక్తులు, స్థానికులు వైకుంఠద్వార దర్శనాలకు దూరమై సమస్య మరింత జఠిలంగా మారుతుందనేది వినిపిస్తోంది.

# పోక్సో కేసులో ముగ్గురు అరెస్ట్

**తిరుపతి,నవంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** ఓ బాలిక(12)ను అపహరించి ఆపై మాయ మాటలతో అత్యాచారంచేసిన ముగ్గురు నిందితులను ఫోక్సో కేసు క్రింద తిరుపతి పోలీసులు అరెస్ట్ చేశారు. సోమవారం సాయంత్రం ఈ కేసు వివరాలను తిరుపతి తూర్పు పోలీసులు తెలిపారు. నగరంలోని ఈస్ట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని 12ఏళ్ళ బాలికను చంద్రగిరి శ్రీనివాసమంగాపురంకు చెందిన రోహిణి అనే మహిళ మాయమాటలు చెప్పి నమ్మించింది. ఈనెల 12వతేదీ నుండి బాలిక కనిపించకపోవడంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే బాలికను ఎవరు తీసుకెళ్ళారనే విషయాలను సాంకేతికంగా ఆరాతీసి రోహిణి బాలికను తీసుకెళ్ళి తమ్ముడు మల్లికార్జునకు అప్పగించింది. బాలికను మల్లికార్జున అనే బాలు, అతని స్నేహితుడు గుణశేఖర్ అనే గుణ పీలేరుకు తీసుకెళ్ళి బాలికపై అత్యాచారం చేసినట్లు పోలీసులు సమాచారం సేకరించారు. దీంతో ముగ్గురిపై ఫోక్సో కేసు నమోదు చేసి అరెస్ట్‌తో రిమాండ్‌కు తరలించినట్లు సిఐ శ్రీనివాసులు తెలిపారు. కాగా అమ్మాయిల తల్లిదండ్రులు పిల్లల వ్యవహారం, నడవడికపై నిఘా ఉంచాలన్నారు.

# తిరుమల సమాచారం

## శ్రీవారి సేవలో విశ్వేశ్వరప్రసన్నతీర్థస్వామి



**తిరుమల,నవంబర్ 17ప్రభాత వార్తప్రతి నిధి:** కార్తీకమాసం చివరిసోమవారం ఉదయం ఉడిపి ఫెజావర్‌మఠం పీఠాధిపతి విశ్వేశ్వరప్రసన్నతీర్థస్వామి శిష్యులతో కలసి ఆలయం వద్దకు విచ్చేశారు. స్వామివారికి టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,ఆలయ పేష్కార్‌రామకృష్ణ ఆలయమర్యాదలతో మహాద్వారం వద్ద స్వాగతం పలికారు.స్వామి ఆలయంలోపలకు చేరుకుని తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించారు. ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకులమండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుచానూరులో పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి ఆనం



**తిరుపతి,నవంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** సిరులతల్లి పద్మావతిఅమ్మవారి కార్తీకబ్రహ్మోత్సవాల్లో పట్టువస్త్రాలు సమర్పించే అవకాశం తన అదృష్టమని రాష్ట్రదేవాదాయశాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు తీసుకొచ్చే అవకాశం కల్పించిన సిఎం చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భక్తులు విశేషంగా వచ్చే అవకాశం ఉందని, మెరుగైన సౌకర్యాలు, వాహనసేవలు దర్శనం కల్పించేలా చూడాలన్నారు. సోమవారం సాయంత్రం మంత్రి ఆనంరామానారాయణరెడ్డి పట్టువస్త్రాలను తలపై పెట్టుకుని భక్తితో ఆలయం వద్దకు చేరుకున్నారు. ఇక్కడ చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తినాని, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, జెఇఒ వీరబ్రహ్మాం, ఆలయ డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్ స్వాగతం పలికి పట్టువస్త్రాలను ఆలయంలోపలకు చేర్చారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు మంత్రి అందుకున్నారు.

# డిసెంబర్‌లో అమరావతి బాలోత్సవం

**విజయవాడ,నవంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో '8వ పిల్లల పండుగ అమరావతి బాలోత్సవం డిసెంబర్ 9,10,11 తేదీలలో జరుగుతుంది. మొగల్‌రాజపురం సిద్ధార్థ కళాశాలలో బాలోత్సవం ప్రధాన కార్యదర్శి ఆర్ కొండలరావు ఈ విషయాన్ని వెల్లడించారు, నగరంలోని బాలోత్సవ్ భవన్‌లో బాలోత్సవం 2015 పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి ఆర్ కొండలరావు మాట్లాడుతూ. "పర్యావరణాన్ని కాపాడుకుందాం.. మంచి గాలి కోసం, మంచి జీవితం కోసం అనే "థీమ్" ముందుకు తెస్తూ ఈ బాలోత్సవాన్ని జరుపుతున్నామని తెలిపారు. పోటీల సందర్భంగా ఇచ్చే అంశాలలోను, నిర్వహణలోనూ పర్యావరణం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. తరగతి గదిలో సిలబస్, పరీక్షలు, మార్కులు ఒత్తిడిలో ఉన్న విద్యార్థులు చదువుతో పాటుగా ఇతర అంశాలలో వారి ప్రతిభను, శక్తి సామర్థ్యాలు ప్రదర్శించే వేదికగా బాలోత్సవం జరుగుతుందని తెలిపారు. అకడమిక్, కల్చరల్ అంశాలలో 60 పోటీలు జరుగుతాయని, విద్యార్థులు 2వ తరగతి నుండి 10వ తరగతి వరకు సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ విభాగాలలో పాల్గొంటారని చెప్పారు. విజయవాడ నగరం, ఎన్‌టిఆర్ జిల్లా, కృష్ణా జిల్లా, గుంటూరు జిల్లా, ఏలూరు జిల్లాల పరిధిలోని 200 పాఠశాలల నుండి 15000.

# కల్తీనెయ్యిలో వేగంగా సాగుతున్న దర్యాప్తు!

### - వైవి పిఏ చిన్నఅప్పన్నను సుదీర్ఘంగా విచారించిన సిట్

**తిరుపతి,నవంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూలకు కల్తీనెయ్యి సరఫరా జరిగిన కీలక పరిణామంలో సూత్రధారుల పాత్ర తేల్చేందుకు సిబిఐ సిట్ అధికారులు దర్యాప్తు వేగంగా సాగిస్తున్నారు. ఇప్పటికే కీలకవ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన సిట్ బృందం రిమాండ్ రిపోర్టుల్లోని ఆధారాల మేరకు మరింత వేగంగా ముందుకు కదులుతున్నారు.2020-2024 మధ్యకాలంలో తిరుమలకు ఆవునెయ్యికి బదులు కల్తీనెయ్యి సరఫరా చేయడంలో పలు డెయిరీలకు సామర్థ్యం లేకున్నా...అసలు పాలు సేకరణ, ఆపై వెన్నతీసి నెయ్యి తయారుచేయడం వంటి యంత్రాలు లేకున్నా టిటిడికి నెయ్యిని మాత్రం సరఫరాచేయడం పెద్ద సంచలనం కలిగించింది. ఇప్పుడు ఈ వ్యవహారంలో అసలు సూత్రధారులను పట్టుకునే ప్రయత్నంలో టిటిడి మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి వ్యక్తిగత సహాయకుడు చిన్నఅప్పన్నను నెల్లూరు జైలు నుండి ఐదురోజుల కస్టడీకి సోమవారం తీసుకున్నారు. నెల్లూరు జైలునుండి తీసుకువచ్చిన అతనిని ముందుగా సోమవారం ఉదయం తిరుపతి రుయా ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యపరీక్షలు చేయించారు. అనంతరం ఆయనను తిరుపతిలోని సిట్ తాత్కాలిక కార్యాలయంకు తీసుకువచ్చి లోతైన విచారణ మొదలుపెట్టారు. ఈ ఐదురోజులు పాటు విచారణలో గతంలో దేశంలోని పలు ప్రాంతాల్లో ఉన్న డెయిరీలు నెయ్యిని సరఫరా చేసేందుకు మీ పాత్ర ఎంతవరకు ఉన్నది,కనీసం నెయ్యి సరఫరా చేయడంలో అర్హత లేకున్నా మీరు వారితో జరిపిన సంభాషణలకు ఎవరి ప్రోద్బలం చేశారు,వారితో మాట్లాడమని ఎవరు చెప్పారనే ప్రశ్నలు సోమవారం సిట్ అధికారులు చిన్నఅప్పన్నను అడిగి వివరాలు రాబట్టినట్లు తెలుస్తోంది. టిటిడితో ప్రమేయం లేకున్నా ఎలా వారితో మాట్లాడారు అనేది ఇప్పుడు కీలకంగా రాబట్టిన సమాధానంగా తెలిసింది. బోలేబాబాడెయిరీతోబాటు ఏఆర్ డెయిరీ,వైష్ణవి డెయిరీ, ప్రీమియర్‌అగ్రిఫుడ్స్‌తో ఒప్పందంతో భారీగా కమీషన్లు 50లక్షల వరకు రాబట్టాలని చెప్పిందెవరు, మీ బ్యాంకు ఖాతాల్లో లావాదేవీలోల్ల 4.50కోట్ల రూపాయలు ఉండటం ఎక్కడిది,ఎవరి నుండి ఆ నగదు లావాదేవీలు జరిగాయని అడిగి సమాచారం సేకరించారు.అయితే అప్పన్న కొన్ని ప్రశ్నలకు నోరు మెదపలేదని తెలిసింది. అంతేగాక మీ పేరున ఉన్న 14వరకు స్థలాలు, ప్లాట్లు ఎక్కడ నుండి కొనుగోలు చేశారు, డబ్బులు ఎవరు ఇచ్చారు, మీ వెనుక కథ నడిపిందెవరని లోతైన విచారణ చేపట్టడంతో అప్పన్న మౌనంగా ఉన్నారని తెలిసింది. టిటిడి కొనుగోలు జిఎంతో మాట్లాడాలని ఎవరు చెప్పారు, ఎంత భారీ మొత్తంలో ఆస్తులు, నగదు ఎక్కడదనే కోణంలో తొలిరోజు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టేందుకు చేసిన ప్రయత్నంలో సిట్ అధికారులు అనుకున్న స్థాయిలో సమాధానాలు రాలేదని సమాచారం. కాగా ఈనెల 21వతేదీ వరకు చిన్నఅప్పన్న సిట్ కస్టడీలో ఉండనుండటంతో 19,20తేదీల్లో సిట్ అధికారులు హైదరాబాద్‌లోని వైవి సుబ్బారెడ్డి ఇంటికి వెళ్ళేందుకు రంగం సిద్ధంచేసుకుంటున్నారు. వైవికి సంబంధించి కల్తీనెయ్యి వ్యవహారంలో ఇంకొన్ని ఆధారాలు



సేకరించేందుకు చూస్తున్నారు.అప్పన్న ఇచ్చే సమాచారం ఆధారంగా వైవిని విచారణ చేయాలని చూస్తున్నారు.

అంతేగాక కల్తీనెయ్యి టెండర్లు, సరఫరా వ్యవహారంలో ఆయనకే కీలకమనేది సిట్ భావిస్తోంది. 2020వ సంవత్సరం నుండి 2024జూన్‌నెల వరకు కల్తీనెయ్యి సరఫరా చేసిన కుట్రలో ఇంకా సిట్ దర్యాప్తు కొనసాగుతోంది.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలి : ప్రముఖులు



**తిరుమల,నవంబర్ 17ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడు కొండల వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో అందరూ సుఖసంతోషా లతో ఉండాలని దేవుని ప్రార్థించి నట్లు పూర్వ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆర్‌వి రవీంద్రన్ తెలిపారు. సోమవారం ఉదయం కుటుంబంతో కలసి న్యాయమూర్తి ఉదయం విఐపి బ్రేక్‌లో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ప్రజలు సంతోషంగా ఉండాలి: జస్టిస్ వినోద్‌కుమార్



**తిరుమల,నవంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో దేశంలోని తెలుగుప్రజలందరూ సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. సోమవారం వేకువజామున సుప్రభాతం సేవలో చెన్నై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.వినోద్‌కుమార్, ఉదయం విఐపి బ్రేక్‌లో ఎంఎల్‌సి ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఇన్ఫోసిస్ అధినేత్రి, సుధానారాయణమూర్తిలు వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ ధికారులు స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.


# అందరి సహకారంతో సత్యసాయి శతాబ్ది ఉత్సవాలు

### - శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టి ఆర్.జె.రత్నాకర్

**శ్రీ సత్యసాయి జిల్లా, నవంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** శతజయంతి ఉత్సవ ఏర్పాటులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్, సత్య సాయి సేవా సంస్థలు, సత్యసాయి విద్యాసంస్థల్లోని పూర్వ విద్యార్థులు, భక్తులు, సాధారణ ప్రజలు ఎవరికి తోచిన రీతిలో వారు సమిష్టి గా శతాబ్ది ఉత్సవాల విజయవంతం కొరకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహాయ సహకారాలు అందిస్తున్నారని శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టి ఆర్. జె .రత్నాకర్ పేర్కొన్నారు. సోమవారం భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ఏడాది వేడుకలలో గ్లోబల్ భాగస్వామ్యం విస్తరించిందని,ప్రపంచవ్యాప్తంగా భగవాన్ సత్యసాయి ప్రేమ ప్రతిధ్వనిస్తోందన్నారు . ఫిజీ ఐలాండ్లో నిర్వహించిన శోభాయాత్ర నుంచి ఎవరెస్ట్ బేస్ క్యాంప్ వద్ద భక్తులు స్వామి చిత్రపటాన్ని తీసుకెళ్లడం, న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్ వరకు స్వామి ప్రదర్శనలు జరుగుతుండడం చూస్తే ప్రపంచవ్యాప్తంగా భక్తులు ఎలా స్పందిస్తున్నారో ఇట్టే అర్థమవుతుందన్నారు. భారతదేశంలోని మెట్రో రైళ్లలో సైతం స్వామి సందేశాలు ప్రసారం అవుతున్నాయని, భగవాన్ సత్యసాయిబాబా బోధనలైన "లవ్ ఆల్ సర్ ఆల్"... "హెల్ప్ ఎవర్ హర్ట్ నెవర్"... అనే సత్యసాయి సందేశం ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది భక్తులను ప్రేరేపిస్తున్నదన్నారు. సత్య సాయి శతజయంతి వేడుకలు పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో మహద్భావంగా ప్రారంభమయ్యాయని, దేశ విదేశాల నుండి భక్తులు లక్షలాదిగా తరలివస్తున్నడంతో సందడి సందడి నెలకొందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించి ఒక ప్రత్యేక మంత్రుల కమిటీని నియమించడం జరిగిందన్నారు. ఈ ఉత్సవాలు విజయవంతం చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సైతం మంత్రులతోను, ప్రభుత్వ యంత్రాంగం తో నిత్యం సమీక్షిస్తూ ఉత్సవాల విజయవంతానికి ప్రత్యేక చొరవ చూపడం.

# సంక్షేమ హాస్టళ్లలో మంచినీరు కలుషితమవుతుంటే, వార్డెన్లు ఏంచేస్తున్నారు?

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్



ఆర్టీజీఎస్ ద్వారా హాస్టల్స్ పనితీరును సమీక్షిస్తున్న విజయానంద్

**విజయవాడ,నవంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్షేమ హాస్టళ్లలో వరుస అవాంచనీయ సంఘటనలు ఎందుకు జరుగుతున్నాయి, హాస్టళ్లలో వార్డెన్లు ఏం చేస్తున్నారు అంటూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్టీజీఎస్‌లో సోమవారం పబ్లిక్ పర్ సెప్షన్ పైన, వివిధ శాఖల పనితీరుపైన సమీక్ష నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రాజేంద్రపాలెం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో బాలికలు అస్వస్థతకు గురైన అంశాన్ని ఆయన ఈ సమావేశంలో ప్రస్తావించి అధికారుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అసలు సంక్షేమ హాస్టళ్లలో ఏం జరుగుతోంది అంటూ ఆయన అధికారులను ప్రశ్నించారు. వరుస సంఘటనలు జరుగుతుంటే కఠిన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. హాస్టళ్లలో వార్డెన్లు ఏం చేస్తున్నారు. హాస్టళ్లలో పరిశుభ్రత, శుచికరమైన భోజనం, విద్యార్థులు ఆరోగ్య పరిస్థితి గురించి పట్టించుకోకుండా వారు ఇంకేం పనిచేస్తున్నారని ప్రశ్నించారు. వార్డెన్లు ఏం పట్టించుకోరా? ఇంత బాధ్యతారాహిత్యంగా పనిచేస్తుంటే చర్యలు తీసుకోకుండా మీరేం చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. హాస్టళ్లలో ప్రతి రోజూ నీటి పరీక్షలు ఎందుకు చేయించడం లేదన్నారు. నీటి పరీక్షలకు చేయించడానికి ప్రతి చోటా సదుపాయాలున్నాయని వాటిని ఎందుకు ఉపయోగించుకోవడం లేదన్నారు.

## రాష్ట్రపతి పర్యటనలో అత్యంత భద్రతా ఏర్పాట్లు



**తిరుమ,నవంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము రెండురోజుల తిరుపతి,తిరుమల పర్యటనకు ఈనెల 20వతేదీ విచ్చేస్తున్నారు. 0వతేదీ సాయంత్రం తొలుత తిరుచానూరుకు చేరుకుని శ్రీపద్మావతిఅమ్మవారిని దర్శించుకోనున్నారు. అనంతరం తిరుమలకు చేరుకుని ఆ రాత్రి బసచేస్తారు. 21వతేదీ వేకువజామున స్వామివారి అభిషేకసేవలోపాల్గొనే అవకాశం ఉంది. రాష్ట్రపతిపర్యటనలో ప్రముఖులు కూడా వచ్చే అవకాశం ఉన్నందున భద్రత పరంగా అత్యున్నతస్థాయిలో ఉండేలా చూస్తున్నారు. ఆలయ పరిసరాల్లో మానిటరింగ్, సిసికెమెరా పర్యవేక్షణ, యాక్సెస్‌కంట్రోల్, బారికేడింగ్, సున్నితమైన ప్రాంతాల్లో అదనపు సిబ్బంది వంటి అంశాలను కట్టుదిట్టంగా అమలుచేయాలని అధికారులు నిర్ణయించారు. ఆలయ పరిసరాల్లో రాష్ట్రపతితోబాటు ప్రముఖులు తప్ప మరెవరికీ అనుమతిఉండదనేది కూడా సూచించారు. ఏరియా డామినేషన్,రోప్‌పార్టీ, బిడి టీమ్ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, వైద్యబృందాలు అగ్నిమాపకశాఖ అత్యవసరం స్పందన విభాగాలు అందుబాటులో ఉండాలన్నారు. రాష్ట్రపతి పర్యటనపై సోమవారం సాయంత్రం తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వేంకటేశ్వర్, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, సంయుక్తకలెక్టర్ మౌర్య, అదనపు ఎస్పీలు రవిమనోహరచారి, రామకృష్ణ, ఎస్‌బి డిఎస్పీ వెంకటనారాయణ, సిఐ మద్దయ్యాచారి. డిఎస్పీలు కె.విజయశేఖర్, రామకృష్ణమ ఆచారి, భక్తవత్సలం,ప్రసాద్ ,తిరూచానూరు ఆలయ డిప్యూటీ ఇఒ పి.హరీంధ్రనాథ్, విఎస్‌ఒ గిరిధర్ తదితరులు పరిశీలించారు.

# లండన్ మ్యూజియంలో అమరావతి శిల్ప సంపదను తెచ్చేందుకు చర్యలు

### - కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్



గజేంద్రసింగ్ షేకావత్‌తో అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ జాస్తి

**విజయవాడ,నవంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** లండన్ బ్రిటిష్ మ్యూజియంలో అమరావతి శిల్ప సంపదని తెప్పిచ్చేదానికి కేంద్రం శరవేగంగా చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ వెల్లడించారు.ఢిల్లీలోని కేంద్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తో అమరావతి అభివృద్ధి కమిటీ ఛైర్మన్, అఖిల భారత పంచాయతీ పరిషత్ (ఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు భేటీ అయ్యారు ఈ మేరకు కేంద్ర మంత్రి నివాసంలో ఆయన కార్యాలయంలో కలిసి ఇటీవల భారత విదేశాంగ శాఖ అదనపు కార్యదర్శి పియూష్ శ్రీవాస్తవ నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వచ్చిన లేఖ ను కేంద్ర మంత్రి కి అందజేస్తూ ఒక వినతి పత్రాన్ని ఇచ్చారు ఈ సందర్భంగా కేంద్రమంత్రిని తిరుమల శ్రీవారి శేష వస్త్రంతో ఘనంగా సత్కరించి వెంకటేశ్వరస్వామి ప్రతిమను బహుకరించారు ఆంధ్రప్రదేశ్లోని ప్రాచీన వారసత్వ కట్టడాలు అభివృద్ధికి లండన్ మ్యూజియంలో ఉన్న అమరావతి అపురూప శిల్ప సంపద గురించి చర్చించారు కేంద్ర విదేశాంగ శాఖ, కేంద్ర సాంస్కృతిక శాఖ ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చెందిన అపురూప శిల్ప సంపదని భారతదేశానికి తీసుకువచ్చే దానికి శరవేగంగా చర్యలు తీసుకుంటున్నందుకు కేంద్రమంత్రికి, కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు తెలిపారు ఢిల్లీలో డాక్టర్ జాస్తి వీరాంజనేయులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పురావస్తు శాఖ త్వరగా చర్యలు తీసుకొని కేంద్ర విదేశాంగ శాఖ అదనపు కార్యదర్శి అడిగిన వివరాలను పంపాలన్నారు.

## ఐ బొమ్మ నిర్వాహకుడి అరెస్ట్‌పై పోలీస్ కమిషనర్ సజ్జనార్‌కు డిసిఎం పవన్ కల్యాణ్ అభినందనలు



**విజయవాడ,నవంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** చలనచిత్ర పరిశ్రమను ఆర్థికంగా దెబ్బతీస్తున్న పైరసీ వెబ్‌సైట్లు " ఐబొమ్మ," "బప్పం" టీవీ నిర్వాహకుడు ఇమ్మడి రవిని అరెస్ట్ చేసిన హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులను, నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్‌ను ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభినందించారు. చిత్ర పరిశ్రమకు తీవ్ర నష్టం కలిగిస్తున్న పైరసీపై ఉక్కుపాదం మోపడం స్వాగతించదగ్గ పరిణామమని ట్వీట్ చేశారు. "సినిమా పైరసీ ముఠాను అరెస్ట్ చేసిన హైదరాబాద్ పోలీసులకు, సిటీ కమిషనర్ వీసీ సజ్జనార్ కి అభినందనలు. డబ్బుల రూపంలోనే కాదు, సృజనాత్మకతనూ పెట్టుబడిగా పెట్టి నిర్మించే సినిమాలను విడుదలైన రోజునే ఇంటర్నెట్ లో పోస్ట్ చేస్తున్న ముఠాల వల్ల చిత్ర పరిశ్రమ తీవ్రంగా నష్టపోతోంది. సినిమా విడుదలే ఒక మహా యజ్ఞంగా మారిపోయిన తరుణంలో పైరసీ ముఠాలను కట్టడి చేయడం దర్శకనిర్మాతలకు సాధ్యం కావడం లేదు.

## గిరిజ తెగలు స్వచ్ఛమైన మనస్సుకు, సంస్కృతికి వారసులు

### వైద్య, ఆరోగ్య మంత్రి సత్య కుమార్

**విజయవాడ, నవంబర్ 17:** రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖామాత్యులు సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ఎస్టీ కమిషన్ నూతన చైర్మన్ గా భాద్యతలు చేపట్టిన సోళ్ల బొజ్జి రెడ్డికి, మరియు కమిషన్ సభ్యులుగా భాద్యతలు చేపట్టిన జీ. సునీత, కే. లక్ష్మి ్మ, కే. సాయిరాం, కే. మల్లేశ్వర రావు, వెంకటప్ప లకు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అప్పగించిన బాధ్యతలకు న్యాయం చేస్తారని దృఢంగా విశ్వసిస్తున్నానన్నారు. షెడ్యూల్డు కులాలు మరియు తెగల సంక్షేమానికి అన్ని విధాల చైర్మన్, సభ్యులు న్యాయం చేస్తారనే నమ్మకం ఉందన్నారు.

## నూతన సంవత్సరంలోనే 'సంబరాల ఏటిగట్టు'చిత్రం

### - శ్రీవారి సేవలో మెగానటుడు సాయిధరమ్‌తేజ్



**తిరుమల,నవంబర్17ప్రభాతవార్తప్రతినిధి:** వచ్చే ఏడాదిలో తన వివాహం ఉంటుందని, చక్కని సినిమాలు మంచి జీవితం ఇచ్చిన భగవంతునికి భక్తితో వినయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశానని మెగా కుటుంబంలోని సినీనటుడు సాయిధరమ్‌తేజ్ చెప్పారు. 2026 రానున్న కొత్తసంవత్సరంలో కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవారి ఆశీస్సులు కోరుతూ దర్శనం చేసుకున్నానన్నారు. వచ్చే ఏడాదిలో తాను నటించిన "సంబరాల ఏటిగట్టు"చిత్రం విడుదలవుతుందని తెలిపారు. ప్రేక్షకులు,అభిమానులు ఆదరిస్తారని భావిస్తున్నానన్నారు. సంబరాల ఏటిగట్టు చిత్రాన్ని రోహిత్ కెపి తెరకెక్కిస్తున్నారని చెప్పారు. ఐశ్వర్యలక్ష్మి కథానాయిక.తన జీవితంలో చాలా ముఖ్యమైన సినిమా ఇదని అన్నారు. అందరి అంచనాల్ని అందుకునేలా చిత్రంలో కష్టపడుతున్నానని తెలిపారు. సోమవారం ఉదయం చిత్రబృందంతో కలసి నటుడు ధరమ్‌తేజ్ ఆలయంలోనికి చేరుకున్నారు. ఉదయం నైవేద్యవిరామసమయంలో శ్రీవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అధికారులు వేదాశీర్వచనం అందించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. సాయిధరమ్‌తేజ్ ఫోటోలు దిగేందుకు భక్తులు ఉత్సాహం చూపారు.

అందరూ నిన్ను అవమానిస్తున్నప్పుడు వినయంగా ఉండడం మంచిది కాదు. కాని అందరూ నిన్ను ప్రశంసిస్తున్నప్పుడు వినయంగా ఉండడం మాత్రం చాలా అరుదైన విషయం.

-సెయింట్ బెర్నార్డ్

# పైరసీ 'బొమ్మ' లాటకు తెరపడింది !

సజావుగా సాగుతున్న సినీ వినోద వ్యాపారాన్ని అమాంతం మింగేసి సినీ జీవులకు బతుకు తెరువు లేకుండా చేయడమూ సమాజ విద్రోహంగానే భావించాలి. ఇప్పుడదే జరిగింది. ఓ చిన్న ముఠా అంతర్జాతీయ మోసానికి పాల్పడి పైరసీ భూతాన్ని సమాజం మీదకు వదిలిపెడితే దానికి బాలీవుడ్, హాలీవుడ్, టాలీవుడ్ సైతం చిత్రసీమ యావత్తూ 37 వేల కోట్లు మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. ఈ భూతాన్ని ఎలాఎదుర్కోవాలో తెలియక గత కొన్ని సంవత్సరాలుగా చిత్రసీమ విలవిల్లాడింది.ఇలా పైరసీని ప్రైవసీ దారిలో నడిపించి దాదాపు 20 కోట్లు గడించిన దొంగ పోలీసులకు దొరికిపోయాడు. ఎన్ని కోట్లు ఆర్జించినా ఆ నిందితుడు ఇప్పుడు కటకటాల్లో ఊచలు లెక్కించక తప్ప లేదు. విశాఖపట్నంకు చెందిన ఇమ్మడి రవి పోలీసుల చేత చిక్కాడు. తనకున్న సర్వర్లు ద్వారా 21వేల సినిమాలలో ఎవరికీ తెలియనీకుండా హ్యాకింగ్ చేయగలిగాడంటే జనం నివ్వెరపోయారు.ఎట్టకేలకు ఐబొమ్మ పైరసీకి తెరపడింది. అతి చిన్న వయసులోనే సినీ డిజిటల్ నేర సామ్రాజ్యాన్ని తన చెప్పుచేతల్లో పెట్టుకుని బొమ్మలాట ఆడించిన నింది తుడు చేతికి చిక్కాక సినీ నిర్మాతలు కాస్తంత ఊపిరి పీల్చుకున్నారు. తన నెట్వర్క్‌తో కొత్త సినిమా విడుదలైన కొన్నిగంటల్లోనే పైరసీ జరిగిపోతుంది. తాను సొంతంగా ఒక్క సినిమాను కూడా హ్యాక్‌చేయలేదు. రికార్డు చేయ లేదు. మూవీ రూల్జ్, తమిళ్ వన్ సహా మరికొన్నిపైరసీ వెబ్‌సైట్‌ల నుంచి అప్‌లోడ్ అయిన సినిమాలనే హెచ్‌డి వెర్షన్‌లోకి రికార్డు చేసి నిమిషాల్లోనే సినీ ప్రేక్షకులకు అందించేవాడు. ఇవన్నీ రెండో కంటికి తెలియడనుకోవ డంలోనే దొరికిపోయాడు. ఎంత తెలివైన నేరస్థుడేనా ఎక్కడో చిన్నతప్పుతో దొరికిపోతాడనుకునే దానికి ఇదే నిదర్శనం. అందుకేనేమో 'దమ్ముంటే నన్నుపట్టుకోండి!?' అని పోలీసులకే సవాల్ విసిరాడు. కానీ ఓ బెట్టింగ్ యాప్ చేసిన చెల్లింపులు ఈతడిని పట్టేశాయి. శుక్రవారం హైదరాబాద్‌లో తన ఫ్లాట్లో ఉండగా పైరసీ మాస్టర్‌మైండ్ రవిని పోలీసులు అరెస్ట్ చేశారు. 35 బ్యాంకు ఖాతాల్లోని రూ.3కోట్ల రూపాయలను ఫ్రీజ్ చేశారు. ఎన్నో హార్డ్ డిస్కు, కంప్యూటర్లు, పైరసీ కేసెట్లు స్వాధీ నం చేసుకున్నారు. ఒంటరిగా కరేబియన్ దీవులలో నివసిస్తూ ఐ.బొమ్మకు అనుబంధంగా చాలా ప్రాక్సీ వెబ్సైట్లకు అనుసంధానం చేసి ఉచితంగా కొత్త సినిమాలు చూపించేవాడు. అలా నెమ్మదిగా వారి దృష్టిని బెట్టింగ్ యాప్‌ల వైపు మళ్లించడం అతని హాబీ. ఒక్క తెలుగు చిత్రసీమకే సాలీనా దాదాపు 27వేల కోట్ల మేరకు నష్టం కలిగించిన ఈ పైరసీ వ్యవహారంలో ఎవరికీ దొరక్కుండా ఐపి నంబర్లు, అవి ఉన్న లొకేషన్స్‌ను మార్చి చూపడంలో అతనికి ఉన్న మేధాశక్తి అపూర్వం. అందుకే ఆరు నెలల పాటు సైబర్ క్రైమ్ పోలీసులకు పట్టుబడ కుండా దాక్కోగలిగాడు.నెలకు కనీసం 35 లక్షల మందికి పైగా ఐబొమ్మ వెబ్సైట్ ద్వారా కొత్త సినిమాలు వీక్షిస్తుంటారు. అతని నెట్వర్క్‌కు అతనే బాస్ అయినందున వెంటనే పట్టుకోలేకపోయారు. సినిమా విడుదలైన గంటల వ్యవధిలోనే పైరసీ కాపీని బయటకు వచ్చేసేది. అందుకు తగిన ఏర్పాట్లు, తమిళనాడులోని ఇద్దరి ద్వారా కథ నడిపించేవాడు. ఈ నేపథ్యంలో సినీ పరిశ్రమ పెద్దల ఫిర్యాదుతో పోలీసులు 89 వెబ్సైట్లపై కేసు నమోదు చేశారు. ఇంతకు ముందు థియేటర్లలో సినిమాలు రికార్డు చేస్తూ సర్వర్లను హ్యాక్ చేస్తున్న ఐదుగురు కీలక నిందితులను అరెస్ట్ చేశారు.ఐబొమ్మ నెట్వర్క్ దేశవ్యాప్తంగా ఉన్నదని, గతంలో బీహార్, ఉత్తరప్రదేశ్ ఐబొమ్మ ఏజెంట్లను అరెస్ట్ చేశారు. ఐబొమ్మలో బెట్టింగ్ యాప్‌ల ప్రకటనల ద్వారా కూడా రవి కోట్లాది రూపాయలు సంపాదించినట్లు పోలీసులు గుర్తించారు. బెట్టింగ్ యాప్స్ కేసు దర్యాప్తులోకొన్ని అకౌంట్స్ వివరాలలో ఐబొమ్మతో జరిపిన లావాదేవీలు బయటపడ్డాయి.వీటి ఆధారంగా పోలీసులకు కూపీ లాగగా ఐబొమ్మ గుట్టురట్టయింది.అతనికి ఐబొమ్మ, బప్పమ్, ఐవిన్ టీవీల పేర్లతో పైరసీకి పాల్పడుతుంటాయి. కరీబియన్ దీవుల్లోని సెయింట్ నేవీ దేశపు పౌరసత్వం ఉంది. ఆ దేశమే ఈ వ్యవహారాన్ని నడపడంతో తన్నెవరూ కనిపెట్టలేరని అనుకుని ఉంటాడు. అశ్వినీ కుమార్, కిరణ్ కుమార్ వంటి హ్యాకర్లకు తనకు బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులు ఇచ్చిన సొమ్ము నుంచి సినిమాకు 30వేలనుంచి లక్ష రూపాయల వరకు చెల్లించేవాడు. హ్యాక్ అయిన కంటెంట్‌ను నిమిషాల వ్యవధిలోనే తన వెబ్సైట్లకు అప్లోడ్ చేయగలగడం అతని నైపుణ్యం.అయితే సినీవర్గాలు తమ సినిమా పైరసీ కాకుండా హైలెవల్ సెక్యూరిటీ కోసం డిజిటల్ సర్వర్లలో భద్రపర్చుకుంటారు. కానీ ఆసర్వర్లను కూడా హాక్ చేయగల సత్తాఉంది. రవి కూడా ఒక సర్వర్నే నమ్ముకోకుండా మరో పది సర్వర్‌లను ముందు జాగ్రత్తగా నిర్వహించేవాడు. ఒకవేళ ఐబొమ్మ మూతపడితే ప్రత్యామ్నాయంగా వాడుకునేందు కు మరో 65 మిర్రర్ వెబ్సైట్లను సిద్ధం చేసుకున్నట్టుగా పోలీసులు గుర్తించారు. ఈ మొత్తం వ్యవహారం చూస్తే దొంగ ఎప్పటికైనా దొరికిపోతాడన్న వాస్తవం తెలుపుతోంది.దేశంలో ఇతరప్రాంతాల్లో కూడాఇలాంటి పైరసీ కార్యకలాపాలు ఉన్నాయి. వాటిని కూడా సమూలంగా నాశనం చేస్తే తప్ప పరిశ్రమ బతకదు.రవిని ఆరాతీయగా తనవద్దనున్న 50 లక్షల మంది సబ్‌స్క్రైబర్‌ల డాటాని కూడా డార్క్ వెబ్‌సైట్‌లకు అమ్ముకున్నట్లు పోలీసులు కనుగొన్నారు. అయితేఅలాంటి సమాచారం చేరకూడని వారికి చేరితే నష్టం కలుగుతుందని, పైరసీ సినిమాలకు దూరంగా ఉండాలని పోలీసుల హెచ్చరికలను గమనంలోకి తీసుకోవాల్సిందే!

మీరు సాహసంతో పనిని చేపట్టలేకపోతే మీరు ఓటమికి గురికానేరారు. కాని మీరు జీవితంలో ఏదీ సాధించలేకపోతారు.



వినోబా భావే

కష్టానికీ, సుఖానికీ మూలం భావన, భావనకి మూలం మనస్సు. కనుక మనస్సును నియంత్రించుకోవాలి.



వివేకానందుడు

# ప్రజావాక్కు



### బిఆర్ఎస్‌కు ఎదురు దెబ్బ!

తెలంగాణ సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణం తర్వాత అనివార్యమైన జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నిక ఫలితం తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీసింది. కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఆఖండ మెజార్టీతో విజయంసాధించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన తొలి పెద్ద పరీక్షగా భావించారు. ఈ విజయం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వానికి, కాంగ్రెస్ అమలు చేస్తున్న 'ఆరు' గ్యారెంటీలకు ప్రజల నుంచి లభించిన ఆమోద ముద్రగా రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఇప్పటికైనా బీ.ఆర్.ఎస్ తమవైఫల్యాలను గుర్తించి, ప్రజలకు దగ్గరయ్యేలా,బలమైన ప్రజాసమస్యలపై పోరాడేలా తమవిధానాలను మార్చుకోకపోతే,2028సార్వత్రిక ఎన్నికలకు ముందే తెలంగాణ రాజకీయాల నుండి ప్రాధాన్యతను కోల్పోయే ప్రమాదం పొంచి ఉంది.

- దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### నాణ్యత లోపిస్తున్న అల్పాహార భోజనం

ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు అందించే అల్పాహారం రెండు పూటలా భోజనానికి చెల్లించే ధర రూపాయల 72రూపాయలు.మెనూ అమలుచేయాలని ఉన్నా అమలు చేయడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. రోగులు ఈ ఆహారం అయిష్టంగా తింటున్నారు.ఉదయం అల్పాహారం లోఇడ్లీ,ఉప్మా,పాలు బ్రెడ్,కిచిడీ రోజువారికి అందించాలి. ఖచ్చితంగా భోజనంతో పాటు గుడ్డు ఉండాలి. అనంతరం పప్పు సాంబారు, పెరుగు లేదా మజ్జిగ ఇవ్వాలి, ఒక రోజుకి ఇచ్చే రూ.72గిట్టుబాటు కాకపోవడం వల్ల ఈ సమస్య వస్తుందని కాంట్రాక్టర్లు వాపోతున్నారు.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

### సైనిక్ స్కూళ్ల సంఖ్య పెంచాలి

సైనిక్ స్కూల్‌లు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 2 చోట్ల ఉన్నాయి. అందులో ఒకటి వరంగల్ జిల్లా ఖానాపురం మండలం అశోక్‌నగర్‌లో గిరిజన సైనిక్ స్కూల్ ఉంది. మరొకటి కరీంనగర్‌జిల్లాచొప్పదండి మండలంరుక్మా పూర్‌లో షెడ్యూల్డ్ క్యాస్ట్ సైనిక్‌స్కూల్ ఉంది. ఇదే తరహాలో బాలికలకు, వెనుకబడిన తరగతులకు, మైనారిటీ వారికి ఒక్కొక్క సైనిక్ స్కూళ్లను ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

- రాపాక రవీందర్, జనగాం

### సుప్రీం సూచనను సమర్థించాలి

సుప్రీంకోర్టు ఈ మధ్య హైకోర్టులకు కింద కోర్టులకు ఓ సూచన చేయడం జరిగింది. ఏమంటే కోర్టులలో కేసులు ఏ రోజు ఫైలు చేయడం జరిగింది, ఎన్నివాయిదాలు ఏకారణం చేత వేయబడింది, ఎప్పుడు ఎంతకాలనికి తుది తీర్పు యివ్వబడింది మొదలైన సమాచారం ఎప్పటికప్పుడు సుప్రీంకోర్టుకు నివేదిక పంపాలని కోరింది. దీనివల్ల అనవసర కాలాయాపన ఎందుకయిందో తెలుస్తుంది. కోట్లకేసులు దశాబ్దాలుగా కోర్టుల్లో పేరుకుపోయాయి. అసలు చట్టంలోనే లా ఆఫ్ లిమిటేషన్ ఉన్న మాట మరుగున పడేశారు. అమెరికా వంటి దేశాలలో సివిల్, క్రిమినల్ కేసులు ఓ కాలపరిమితిలో పరిష్కారం అవుతాయట. చూద్దాం సుప్రీం చేసిన ఈ కొత్త సూచన ఎంత వరకు పాటిస్తారో. కేంద్ర ప్రభుత్వం కూడా సుప్రీం సూచనను సమర్థించాలి.

- ఎన్.రామలక్ష్మి, సికింద్రాబాద్

### ట్రంప్ సుంకం ప్రపంచ మార్కెట్లకు ఊరట

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రకటించిన కీలక నిర్ణయం అంతర్జాతీయ వాణిజ్య వర్గాల్లో చర్చనీయాంశమైంది. 200కు పైగా ఆహార ఉత్పత్తులపై దిగుమతి సుంకాలను గణనీయంగా తగ్గిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం ప్రపంచ మార్కెట్లకు తాత్కాలిక ఉపశమనం కలిగించే చర్యగా భావిస్తున్నారు.సుంకాల తగ్గింపు వల్ల అమెరికాలోకి వచ్చే ఆహార ఉత్పత్తుల ధరలు తగ్గేఅవకాశం ఉంది. ఇదినేరుగా వినియోగదారులకు ప్రయోజనం చేకూర్చడమే కాక, రీటైల్ రంగంలో పోటీని పెంచి, నాణ్యమైన ఉత్పత్తులు సరసమైన ధరలకు అందుబాటులోకిరావడానికి మార్గం సుగమం చేస్తుంది. ముఖ్య ఆహార విభాగాల్లో ఈ మార్పు కనిపించనుంది.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### పదివేలతోనే గెలుపు

బీహార్ ఎన్నికల్లో బిజెపి ఘనవిజయం ఎన్నికల ముందు మహిళల అకౌంట్లో పదివేల రూపాయలు వేయడం వలన జరిగిందని చెప్పవచ్చు. ఈ రోజుల్లో ఓటర్లు ప్రత్యక్షంగా డబ్బులు ఇస్తేనే ఓట్లు వేస్తున్నారు. పార్టీమీద అభిమానం కాదు. కాంగ్రెస్ మీద ద్వేషం అంతకన్నా కూడా కాదు. కాంగ్రెస్ ఇప్పుడు డబ్బులు ఇచ్చే స్థితిలో లేదు. ఓట్ చోరీ జరిగిందని, ప్రతి ముఖ్యమైన సీసీటీ పుటేజులను ఎలక్షన్ కమిషన్ దాచేసిందని ఆరోపణలు కూడా ఉన్నాయి. ఏది ఏమైనప్పటికీ ప్రజాస్వామ్యంలో సామాన్యుడు ఓటు ప్రభుత్వాధినేతలను నిర్దేశిస్తుంది.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# దేశ రాజకీయాలకు బీహార్ ఎన్నికలు దిక్సూచి?

**కాంగ్రెసు ముఖ్యనాయకత్వం ఇంకా భావిలో కప్ప మాదిరే ఆలోచన చేస్తే కుదరదేమో! ఏదో ఒక రోజున అసలు సిసలైన నాయకత్వానికి ఆ పార్టీ పగ్గాలు ఇస్తేనే, మరొక ఎన్నికలలో అధికారం మీద ఆశలు పెట్టుకోటానికి అవకాశం లభిస్తుందా! కాదని, అర్బన్ నాయకత్వాన్ని వదలకుండా ఉంటే అంతే సంగతులు అని ప్రజలు అన్నా ఆశ్చర్య పడాల్సిన అవసరం లేదు. తెలంగాణ విషయంలో కాంగ్రెసు-రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని కొన్నాళ్లైనా బలహీనపర్చకుండా ఉంటేనే, పార్టీకి మనుగడ ఉంటుంది. అంతేకాని కాంగ్రెసులో కుమ్ములాటలు జన్మహక్కుగా భావిస్తే ఓటమి కూడా వారి జన్మహక్కు అవుతుంది. మనదేశ రాజకీయాలు వైవిధ్యభరితంగా ఉన్నా ఇంతవరకూ ప్రజలు ఇష్టమైన పార్టీలనే ఓట్ల ద్వారా పాలనకు అర్హుల్ని చేస్తున్నారు. ఆ విషయంలో మాత్రం ఏకత్వం ప్రతిబింబిస్తున్నది.**



రావులపాటి సీతారాంరావు

నిన్నటి బీహార్ అసెంబ్లీ ఎన్నికలను విశ్లేషిస్తే కొన్ని వాస్తవాలు గమనంలోకి తీసుకోక తప్పదు. సానుకూల విషయం ఏమిటంటే ఓటర్లు సుస్థిరంగా ఉండే ప్రభుత్వానికే పట్టం కట్టారు. కేంద్రంలో కానీ, రాష్ట్రాలలో కానీ ఏకపక్ష పాలన అంటే ఒకే పార్టీ అధికారంలోకి రావటం ఇప్పట్లో జరిగేపని కాదని తేలిపోయింది. కూటముల ప్రభుత్వాలు, రాష్ట్రాలలో కేంద్రంలో రాజ్యం ఏలక తప్పదని ఈ దేశ ఓటర్లు తీర్పు ఇచ్చారు. మినహాయింపులు ఇక్కడో, అక్కడో (తెలంగాణ అనుకున్నా సిపిఐ, ఎఐయంయం-ఓవైసీ పార్టీలు కాంగ్రెస్‌కు బై ఎలక్షన్‌లో మద్దతు పలికాయి) ఉన్నాయి కానీ కొట్టొచ్చేట్లు గమనించదగ్గ పరిణామాలు కానేకావు. మోడీ అప్రతిహతంగా ప్రధానమంత్రిగానే కాకుండా రాజకీయ నాయకుడిగా తన ప్రభావాన్ని అత్యంత ప్రతిభావంతంగా (దక్షిణాది రాష్ట్రాలలో కాదు) ఎన్నికలలో చూపిస్తున్నారు. అది సుస్థిర పాలనకు ఒక సానుకూల అంశంగా లెక్కలోకి తీసుకోవచ్చు. ఓటర్లు ప్రలోభాలకు లొంగినట్లు బయటకు కనపడ్డా, ఓటింగ్ విషయంలో మాత్రం తామునచ్చిన, మెచ్చిన పార్టీకో కూటమికో, గంపగుత్తుగా సహాయసహకారాలు అందిస్తున్నారు. ఇది ఒక సానుకూల పరిణామంగా ప్రజాస్వామ్యంలో ప్రజల అభీష్టాన్ని నిలబెట్టేదిగా చెప్పుకోవచ్చు. అయితే ఏకాభిప్రాయం దేశంలో పార్టీల మధ్య అనేక సమస్యల్లో కుదరక పోవచ్చు కానీ, ఇతర దేశాలతో మన దేశం కారణాంతరాల వల్ల సఖ్యత సాధించటంలో ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పుడు ప్రతిపక్షాలు తమ వంతు సహాయ సహకారాలు అందించటం తప్పనిసరి. గత కాలంలో అలాంటి సఖ్యత రాజకీయ పార్టీలలో కనపడేది. ప్రస్తుతం ఆ ముఖ్యమైన అవగాహన కానరావటం లేదు. పైగా అధికారం అనేది తమ పార్టీకే ఎల్లకాలం ఉండాలనే ఆలోచన ప్రతిపార్టీలోనూ బలంగా కనపడుతున్నది. ఇతర దేశాల ప్రభుత్వాలు మన దేశాన్ని కించపరుస్తున్న సంఘటనల్లో కూడా అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీలు ఏకాభిప్రాయ దృక్పథం కనపర్చటం లేదు. ఇలాంటి దిగ్భ్రాంతికర పరిణామం ప్రజలకూ ఏ పార్టీ అధికారంలో ఉన్నా మంచిదికాదు. అధికారంలోకి రావాలని ప్రతిపార్టీ కోరుకోవటంలో తప్పు లేదు కానీ, ఎల్లకాలమూ తమ పార్టీయే అధికారంలో ఉండాలి, అందుకోసం ఎంతకైనా తెగిస్తాం, దేశం నష్టపోయినా సరే అదే పద్ధతిని పాటిస్తాం అని అధికారంలో ఉన్న పార్టీలు అనుకుంటే ప్రజాస్వామ్యం మూణ్ణాళ్ల ముచ్చటే అవుతుంది. పాకిస్థాన్ దేశం పడుతున్న అవస్థలు చూస్తూనే ఉన్నాం. పొరుగుదేశాలైన బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక లాంటివి పాలనను సాగించలేక, కుదురైన ప్రజాస్వామ్య పద్ధతులను అవలంబించలేక సతమతమవుతున్నాయి. మనదేశంలో ఏమాత్రం ఆ విధమైన దురదృష్ట మార్పులకు చోటిస్తే గాంధీ, నెహ్రూ, అంబేద్కర్, పటేల్, ఆజాద్ లాంటి గొప్పనాయకులు స్వాతంత్ర సముపార్జన తర్వాత లౌకిక పాలనకు కన్న



కలలు కల్లలుగా మిగిలి పోయే ప్రమాదం ఉంది. అందుకే ఆ ప్రమాదం రాకముందే విజ్ఞతతో, హేతుబద్ధ ఆలోచనతో, విభిన్న దృక్పథాలు పార్టీలపరంగా ప్రతిబింబించినా, ప్రజాస్వామ్య పరధుల్లోనే, నియంతృత్వ పోకడలను అధిగమించి అన్నిపార్టీలు, ప్రజల సహకారంతో దేశాభివృద్ధికి సుస్థిరత్వానికి బాటలు వేసినప్పుడు భారత్ తన ప్రత్యేకతను అంతర్జాతీయంగాకోల్పోదు. అస్థిరతకు తావివ్వని పరిస్థితులను అధికారపార్టీ కల్పించక తప్పదు. ఒకటికి పదిసార్లు, అన్ని పార్టీలను ముఖ్యమైన విషయాలలో కలుపుకొని పోయేందుకు ప్రయత్నించక తప్పదు. మన రాజ్యాంగంలో 'సెక్యూలర్' అన్న పదం ప్రత్యేకంగా చేర్చటానికి మనసా వాచా ఆ సిద్ధాంతాన్ని మన ప్రజలూ, నాయకులూనమ్మినందువల్లనే, అన్ని ధర్మాలనూ, మతాలనూ సిద్ధాంతాలనూ, గౌరవిస్తూనే, ఏక త్రాటిపై దేశాన్ని నడిపించేందుకు మన రాజ్యాంగంలో ప్రత్యేకంగా కొన్ని నిర్దిష్టమైన మౌలిక సూత్రాలను చట్టాల లో, ప్రకరణలలో పొందుపర్చటం జరిగింది. తు.చ తప్ప కుండా ప్రజల కోసం ప్రజాస్వామ్య పద్ధతులు పరిఢవిల్లటానికి, వాటిని అమలుపర్చాల్సిన నైతిక బాధ్యత ప్రజాప్రతి నిధులూ, పార్టీలపై ఉన్న విషయాల్ని ప్రక్కకు నెట్టేసి, మా యిష్టమొచ్చిన రీతిలో పాలన సాగిస్తాం అని అను కుంటే పొరుగు రాజ్యాల పరిస్థితే మనకు సంభవించవచ్చు. బీహార్ ఎన్నికలు, ఎంతవరకు కరెక్టో కాని, కుల ప్రాబల్యా నికి ఈసారి పెద్దపీట వేసినట్లులేదు. లాలూ ప్రసాద్ లాంటి వారు గణనీయంగా ఓట్లు సాధించినా, కుల పరంగా సీట్లు తెచ్చుకోవటంలో విఫలమయ్యారు. కాంగ్రెసు పార్టీ పెద్ద రికాన్నికాదని, ముఖ్యమంత్రి పదవి తమకే కావాలని పట్టు పట్టిన తేజస్వీ యాదవ్ చివరకు ప్రజల మెప్పును పొందలేక తోడబుట్టిన వారిని కూడా దూరం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. తెలంగాణలో కానీ, ఆంధ్రప్రదేశ్‌లో కానీ, చివరకు బీహార్‌లో కూడా తోబుట్టువులు (ఆడపిల్లలు) విలపిస్తూతమ సొంత కుటుంబాన్ని కాదనే పరిస్థితి ఏర్పడిందంటే అధికార వ్యామోహం కుటుంబాలను ఎంతగా క్షుద్ర రాజకీయాలకు బలి చేస్తుందో ఈ ఉదాహరణలు చెప్పకనే చెబుతున్నాయి. పరిపాలనా దక్షత అవసరమని బీహార్,ఎ.పి ఎన్నికలు నిరూపిస్తున్నాయి. కాంగ్రెస్ ముఖ్యమైన పార్టీగా ఉన్న మహా ఘట్ బంధన్‌కూ, ఎన్.డిఏ కూటమికి నాయకత్వ విధానాన్ని నిర్ణయించుకోవటంలో స్పష్టత ఓటర్లు గమనించి ఓట్లు వేస్తున్నారు.ఎపిలో కూటమిలోని ప్రధాన నాయకుడు చంద్రబాబు నాయుడు అంటే బిజెపిలోని నాయకులలోని కొందరికి గిట్టకపోయినా ఆయనకే పగ్గాలు ఇవ్వక తప్పలేదు. ప్రజాభిప్రాయాన్ని ఆవిధంగా గౌరవించక తప్పలేదు. బీహార్‌లోనూ నితీష్‌కుమార్ పరిపాలనాదక్షతను, బిజెపికి ఎన్నికలలోసీట్లు ఎక్కువ సాధించినా, కాదనలేని పరిస్థితి. సి.యం పదవి ఆయనకే కట్టబెట్టక తప్పలేదు.కాంగ్రెసు ముఖ్యనాయకత్వంఇంకా భావిలో కప్పమాదిరే ఆలోచనచేస్తే కుదరదేమో! ఏదో ఒక రోజున అసలు సిసలైన నాయకత్వానికి ఆ పార్టీ పగ్గాలు ఇస్తేనే, మరొక ఎన్నికలలో అధికారం మీద ఆశలు పెట్టుకోటానికి అవకాశం లభిస్తుందా! కాదని, అర్బన్ నాయకత్వాన్ని వదలకుండా ఉంటే అంతే సంగతులు అని ప్రజలు అన్నా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. తెలంగాణ విషయంలో కాంగ్రెసు- రేవంత్‌రెడ్డినాయ కత్వాన్ని కొన్నాళ్లైనా బలహీనపర్చకుండా ఉంటేనే, పార్టీకి మనుగడ ఉంటుంది. అంతేకాని కాంగ్రెసులో కుమ్ములాటలు జన్మహక్కుగాభావిస్తే ఓటమి కూడా వారి జన్మహక్కుఅవుతుంది. మన దేశ రాజకీయాలు వైవిధ్యభరితంగా ఉన్నా ఇంతవరకూ ప్రజలు ఇష్టమైన పార్టీలనే ఓట్ల ద్వారా పాలనకు అర్హుల్ని చేస్తున్నారు. ఆ విషయంలో మాత్రం ఏకత్వం ప్రతిబింబిస్తున్నది. •

# భవిష్యత్తుపై సోషల్ మీడియా ప్రభావం ఎంత!

తరిగోపుల నారాయణస్వామి

సామాజిక మాధ్యమాలు ఆధునిక ప్రపంచంలో మనిషి జీవితంలో అనివార్య భాగంగా మారిపోయాయి. ఒకే క్షణంలో ప్రపంచం నలుమూలల నుంచి సమాచారాన్ని అందించగల ఈ వేదికలు వ్యక్తుల ఆలోచనలను, అభిరుచులను, జీవనశైలిని ప్రభావితం చేస్తున్నాయి. ప్రతి సంఘటన, ప్రతి అభిప్రాయం, ప్రతి స్పందన ఇప్పుడు ప్రజల ముందుకు వేగంగా చేరే పరిస్థితి నెలకొంది.సామాజిక మాధ్యమాలు వినియోగదారులకు అభ్యాసం, అవగాహన, సమాచార వినిమయానికి విస్తృతమైన అవకాశాన్ని కల్పిస్తున్నాయి. విద్యార్థులకు పాఠ్య సమాచారాన్ని తెలుసుకునే అవకాశాలు పెరగడమే కాకుండా ఉద్యోగ అవకాశాలు, కొత్త నైపుణ్యాలపై అవగాహన కూడా పొందే వీలుంది. ఈ వేదికలు సృజనాత్మకతను ప్రపంచానికి చాటుకునేందుకు మంచి సాధనమయ్యాయి. మన సమాజంలో సామాజిక చైతన్యాన్ని పెంచడంలో కూడా ఈ మాధ్యమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి.వివిధ సమస్యలపై ప్రజల్లో చర్చలు, స్పందనలు, పరిష్కారాలపై ఆలోచనలు ఉద్భవించడం సామాజిక మాధ్యమాల కారణంగానే సాధ్యమైంది. ఎన్నో సేవా కార్యక్రమాలు, రక్తదాన పిలుపులు, విపత్తు సమయంలో సహాయక చర్యలు వేగంగా జరుగుతున్నాయి. రోజువారీ వార్తలు, ప్రభుత్వ పథకాలు, ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన సమాచారాన్ని చాలా మంది మొబైల్‌లోనే తెలుసుకోవడం ఆలవాటైపోయింది. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు కూడా ఈ వేదికలు జ్ఞాన ద్వారాలను తెరిచి పెట్టాయి. ప్రపంచం చిన్నదై చేతిలోకి వచ్చేసిన సమాజం ఇది. అయితే ఈప్రయోజనాలతో పాటు అనేక అనర్థాలు కూడా పెరుగుతున్నాయి.అపోహలు,అసత్య ప్రచారాలు, వదంతులు సామాజిక మాధ్యమాల్లో వేగంగా వ్యాపించి సమాజంలో గందరగోళాన్నిసృష్టిస్తున్నాయి.నిజం, అబద్ధం మధ్య తేడా తెలియక చాలామంది తప్పుడు సమాచారాన్ని నమ్మేపరిస్థితి ఏర్పడుతోంది. అనవసర వాదోపవాదాలు, వ్యక్తిగత దూషణలు కూడా పెరుగుతూ మానవ సంబంధాల బలహీనతకు దారితీస్తున్నాయి. పిల్లలు, యువత చదువుపై దృష్టిని కోల్పోయి ఎక్కువ సమయం ఫోన్లలో గడపడం ఒక పెద్దసమస్యగా మారింది. మానసిక ఆరోగ్యం




పై కూడా ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. గోప్యతకు సంబంధించిన సమస్యలు కూడా తీవ్రమవుతున్నాయి. వ్యక్తిగత వివరాలను అందరితో పంచుకోవడంవల్ల భద్రతా సమస్యలు తలెత్తే అవకాశాలు పెరుగుతున్నాయి. ఫోటోలు, వీడియోలు,వ్యక్తిగత సమాచారం దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఎప్పుడూ ఉంటుంది. సమయ వృథా అనేది సామాజిక మాధ్యమాల వల్ల ఉద్భవిస్తున్న మరో పెద్దసమస్య. రోజులో కొద్దిసేపు మాత్రమే ఉపయోగించాలని అనుకున్నవారు గంటల తరబడి అర్థరహిత స్క్రోలింగ్‌లో మునిగిపోతున్నారు. ఇదివారి పనితీరుపై, వ్యక్తిగత జీవితంపై ప్రభావం చూపుతోంది. ఈ మాధ్యమాల వినియోగంలో జాగ్రత్తలు తప్పనిసరి. ఎలాంటి సమాచారాన్ని చూసినా వెంటనే నమ్మకుండా ధృవీకరించుకునే అలవాటు పెంపొందించుకోవాలి. తెలియని వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు పంచుకోకూడదు. గోప్యతా నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చు. పిల్లలు, యువత వినియోగాన్ని తల్లిదండ్రులు పర్యవేక్షించడం అత్యవసరం. చదువుకు, అభ్యాసానికి సహకరించే రీతిలో ఈ వేదికలను వినియోగించే అలవాటు పెంచాలి. సమయ పరిమితి పెట్టుకుని ఉపయోగించడం మంచిది. ప్రతికూల ప్రభావాలకు దూరంగా ఉండేలా అవగాహన పెంపొందించాలి. సరైన అవగాహనతో, సానుకూల దృష్టితో ఈ వేదికలను ఉపయోగించడం నేటి తరానికి అత్యంత అవసరం. సమాజానికి ఉపయోగపడే సమాచారం, సృజనాత్మక ఆలోచనలను పంచుకోవడం ద్వారా మనం ఈ మాధ్యమాలను సద్వినియోగం చేసుకో వచ్చు. ఈ వేదికలను ఉపయోగించే సమయంలో మన భావోద్వేగాలను, స్పందనలను నియంత్రించడం కూడా చాలా ముఖ్యం. కోపంతో, ఆవేశంతో, ఆలోచించకుండా ఇచ్చే స్పందనలు అనవసర సమస్యలకు దారితీస్తాయి. ప్రశాంతంగా, పరిశీలనతో వ్యవహరించడం మంచి అలవాటు. సామాజిక మాధ్యమాల్లో మన మాటలకు బాధ్యత ఉందనే విషయాన్ని ఎప్పుడూ గుర్తుంచుకోవాలి. మనం పంచే ప్రతి సమాచారం మరెంతో మందిని ప్రభావితం చేయగలదు. కాబట్టి నిజాయితీ, నైతికత, సానుకూలతతో వ్యవహరించడం సమాజానికి మేలు చేస్తుంది. భవిష్యత్తులో సామాజిక మాధ్యమాలు మరింత ప్రభావం చూపే అవకాశం ఉంది. అందువల్ల వాటి వినియోగంలో విజ్ఞానంతో, సంయమనంతో ఉంటేనే ప్రయోజనాలను పొందగలుగుతాం. సరికొత్త ప్రపంచంలో సరికొత్త ఆలోచనలకు ఇవి వేదికలు కావాలి. •

# వన్యమృగ సంరక్షణ సామాజిక బాధ్యత

రామ కిష్టయ్య సంగన భట్ల

జంతు రాజ్యంలో అడవికి రాజైన సింహం తర్వాత అగ్రస్థానం పులిదే. పెద్దపులి రాజసం ఇతర ఏ జంతువుకు రాదు. వేటగాళ్ల బారి నుంచి కాపాడేందుకు ప్రభుత్వాలు లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నా.. ఆశించిన ఫలితాలు కనిపించడం లేదు. గత వందేళ్లలో పులుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. పులులు మనగడను ప్రశ్నార్థకంగా మార్చేస్తున్నాయి. పెద్దపులులను భవిష్యత్ తరాలు జూలోనే చూసేలా పరిస్థితులు తయారవుతున్నాయి. నాగరిక సమాజం పులుల పాలిట శాపంగా మారుతోంది. 1972 నవంబర్ 18వ తేదిన భారత జాతీయ జంతువుగా పెద్దపులిని స్వీకరించారు.ప్రభుత్వం జాతీయ జంతువుగా ప్రకటించింది. పులి భారతదేశం, బంగ్లాదేశ్, మలేషియా, దక్షిణ కొరియా దేశాలకు జాతీయ జంతువు. శాస్త్రీయ నామం పాంథేరా టైగ్రిస్. టైగర్ అనే పదం గ్రీకు భాషలోని టైగ్రిస్ నుండి వచ్చింది. దాని అర్థం బాణం. పాంథేరా అంటే పసుపు జంతువు అని అర్థం. సుమారు 11 అడుగుల పొడవు, 300 కిలోల వరకు బరువు ఉంటుంది. సుమారు 5 మీటర్ల దూరం వరకు దూకుతుంది. గంటకు 65 కిమీ వేగంతో పరుగెడుతుంది. పులి ఒంటి మీద దాదాపుగా 100 చారలు ఉంటాయి. ఏ రెండు పులుల ఒంటి మీద చారలూ ఒకేలా ఉండవు. పెద్దపులి ఉందంటే ఆ అడవిలో పర్యావరణ సమతుల్యం పరిఢవిల్లుతుంది. ఒక పులి సంచరించే ప్రాంతం చుట్టుపక్కల మరో పులి సంచరించదు. 25 నుంచి 30 కిలోమీటర్ల మేర ఒక పులి తన సామ్రాజ్యాన్ని విస్తరిస్తుంది. ఫుడ్ పిరమిడ్‌లో అగ్రస్థానంలో ఉండే పెద్ద పులి నివసించాలంటే ఆ ప్రాంతంలో చిన్నా, పెద్దా అన్ని రకాల జంతువులుండాలి. మంచి వర్షపాతం ఉండాలి. పచ్చని చెట్లతోకూడిన దట్టమైన అడవి అయ్యి ఉండాలి. ఇది పెద్దపులి రాజసం. మన దేశంలో రాయల్ బెంగాల్ టైగర్ ప్రపంచంలోనే ప్రసిద్ధి చెందిన జాతి. రాణా టైగర్‌గా వ్యవహరించే ఈ పులిని మన ప్రభుత్వం జాతీయ జంతువుగా ప్రకటించింది. పులి (పాన్థెర టైగ్రిస్) ఫెలిడే కుటుంబానికి చెందినది. పాన్థెరా తరగతికి చెందిన నాలుగు పెద్ద పిల్లులలో ఇది ఒకటి. భారతదేశం ప్రపంచంలో కెల్లా అత్యధికంగా అడవులలో నివసించే పులుల జనాభాను కలిగి ఉన్న దేశం. వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ ప్రకారం, ప్రపంచంలోని పులులలో ఎక్కువ శాతం భారత దేశంలోనేఉన్నాయి. పూర్వకాలంలో పులులు ఎక్కువగా వుండేవి. ప్రజారక్షణ కారణంగా రాజులు వాటిని వేటాడేవారు. ఇప్పుడు వాటికే రక్షణ కరువైంది అనటంలో ఎటువంటి సందేహం లేదు. పులులను వేటాడటానికి, స్మగ్లింగ్ చేయటానికి కారణం పులి చర్మం, గోర్లు, దంతాలు చాలా విలువైనవిగా భావి



స్తున్నారు. పులిలో ఔషధగుణాలు వున్నాయి అని నమ్ముతారు. ఔషధ గుణాలు వున్నట్టు ఎటువంటి శాస్త్రీయమైన ఆధారాలు లేవు. పులుల్ని వేటాడటం ఆ తర్వాత వాటి చర్మాలను ఇంట్లోని గోడలకు వేలాడదీయటం మన పూర్వపు రాజులకు ఒక ఆట. పులిగోర్లను లాకెట్లలో ధరించి మేడలో వేసుకోవటం రాచరికానికి హోదాగా భావించేవారు. మొఘల్ చక్రవర్తులలో అక్బర్‌కు పులుల వేట అంటే చాలా ఇష్టం. పులుల్ని వేటాడటం అనేది రాచరికపు హుందాతనానికి దర్పణంగా భావించేవారు. జానపద సాహిత్యంలో రాజకుమారుల వీరత్వాన్ని తెలపాలంటే, శౌర్యాన్ని ప్రదర్శించాలంటే పులులతో తలపడటమే ఉండేది. రాజులు, జమీందారులు పూర్వం వేటను వినోదంగా భావించేవారు. గ్రామాల్లోకి వచ్చే పులులను వేటగాళ్లు కాపుకాసి మట్టుబెట్టేవారు. అడవుల విస్తీర్ణం తగ్గిపోవటం వలన, ఇలాంటి వేటల వలన కారణాలు ఏమైతేనేం నేడు పులుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. పులి మన జాతీయ జంతువు. పూర్వ పు రాజులు పులుల బొమ్మలను తమ జెండాల మీదా, మిలటరీ చిహ్నాలుగానూ ఉపయోగించేవారు. క్రీడల పోటీల సమయంలో వాటిని ఆయాదేశాల మస్కట్‌లుగా కూడా రూపొందిస్తునారు. అడవుల విస్తీర్ణం తగ్గిపోవడం వల్ల, వేట గాళ్ల వల్ల పులుల సంఖ్య 2010 సంవత్సరంలో లెక్కల ప్రకారం 3200 సంఖ్యకు తగ్గిపోయాయి. పెద్ద సైజుఅడవి పులులు 3.38 మీటర్ల పొడవు వరకు ఉంటుంది. 380 కిలోల బరువును కలిగి యుంటుంది. సాధారణ మగపులి దాదాపు 250 కిలోల బరువు ఉంటుంది. ఆడపులి సుమా రు 160 కిలోల వరకు బరువు ఉండవచ్చు. సాధారణంగా పులులలో 41 రకాల ఉపజాతులున్నాయి. వీటిలో ఎన్నో రకాల పులులు ప్రస్తుతం అంతరించాయి. అంతరించిపోయే దశలో ఉన్నాయి. అందువలనే పులుల సంరక్షణ చాలా ఆవశ్యకం. ప్రస్తుతం ఉన్న జాతుల్లో బెంగాల్ టైగర్, ఇండో చైనీస్ టైగర్, మలయన్ టైగర్, సైబీరియన్ టైగర్, సౌత్ చైనా టైగర్, సుమత్రన్ టైగర్ ఉన్నాయి. భారత్, నేపాల్, టర్కి భూటాన్, రష్యా దేశాలలో పులులు ఎక్కువగా ఉంటాయి. 1913లో ప్రపంచవ్యాప్తంగా పులులు లక్ష దాకా ఉండేవి. పులులు అధికంగా జీవిస్తున్న దేశాలలో భారతదేశం మొదటి స్థానంలో ఉన్నది. మన దేశంలో పలు 47అభయారణ్యాలు ఉన్నాయి. భారత్‌లో పన్నెండేళ్లలో పులుల సంఖ్య రెట్టింపైంది. 2006లో 1,411గా ఉన్న వీటి సంఖ్య, 2010లో 1,706గా ఉన్న పులుల సంఖ్య 2014 నాటికి 2,226కు, 2018లో 2,967కు చేరింది. గత ఆరేళ్లలో ఏడు వందలకు పైగా పెరిగింది. 2014లో అవిభాజ్య ఆంధ్రప్రదేశ్‌లో పులుల సంఖ్య 68కాగా, 2018 నాటికి ఏపీ,తెలంగాణల్లో కలిపి వీటి సంఖ్య 74కుచేరింది. ఏపీలో 48, తెలంగాణలో 26 పులులు ఉన్నాయి. పెద్ద పులులు గతంలో దట్టమైన అరణ్యాల్లోనే ఉండేవి. మను షుల జాడ ఉంటే మకాం మార్చేవి. కొన్నాళ్లుగా పులుల సంతతి పెరుగుతోంది. అదే సమయంలో అటవీ విస్తీర్ణం తగ్గుతోంది. ఈ క్రమంలో ఆవాసం కోసం అటవీ శివారు ప్రాంతాలకు అంటే జనావాసాల సమీపానికి పులులు వచ్చేస్తున్నాయి.అడవుల పెంపకంపై దృష్టి సారించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. •

# మళ్లీ నితీషే సిఎం

## 20న బీహార్ కొత్త ప్రభుత్వం ఏర్పాటు

## ఆర్జేడి శాసనసభా పక్షనేతగా తేజస్వి ఎన్నిక



**పాట్నా, నవంబరు 17:** బీహార్‌లో 20వ తేదీన కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది. ముఖ్యమంత్రిగా నితీష్ కుమార్ నేతృత్వంలోనే సర్కార్ ఏర్పాటు కాబోతున్నదని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు దిలీప్ జైస్వాల్ సోమవారం ప్రకటించారు. మరోవైపు సిఎం నితీష్‌కుమార్ అధ్యక్షతన మంత్రివర్గం సమావేశమై ప్రస్తుత అసెంబ్లీని రద్దు చేయాలని కోరుతూ తీర్మానం ఆమోదించారు. అనంతరం సిఎం పదవికి రాజీనామా చేసి గవర్నర్ అరిఫ్ మొహమ్మద్ ఖాన్‌కు అందజేశారు. నూతన ప్రభుత్వం ఏర్పాటయ్యేవరకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని నితీష్‌కుమార్‌ను గవర్నర్ కోరారు. ఇదిలా ఉండగా, ఎన్‌డిఏ భాగస్వామ్య పక్ష ఎమ్మెల్యేలతో మంగళవారం సిఎం నితీష్ సమావేశం కానున్నారు. ఈ భేటిలో ఎన్‌డిఏ శాసనసభాపక్ష నేతగా నితీష్‌కుమార్‌ను ఎన్నుకోనున్నట్లు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు దిలీప్ జైస్వాల్ తెలిపారు. ఇదిలా ఉండగా, బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జి, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌తో హెచ్‌ఏఎం అధ్యక్షుడు జితిన్‌రామ్ మాంజీ సమావేశమై మంత్రివర్గ కూర్పుపై చర్చించారు. ఎన్‌డిఏ మరో భాగస్వామ్య పార్టీ ఆర్‌ఎల్‌డి చీఫ్, రాజ్యసభ సభ్యుడు ఉపేంద్ర కుష్వాహ కూడా కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌తో భేటీ అయి, కేబినెట్ కూర్పుపై సమాలోచనలు జరిపారు. తేజస్వి యాదవ్ ఆర్‌జెడి శాసనసభా పక్ష నేతగా ఎన్నికయ్యారు. సోమవారం నిర్వహించిన ఆర్‌జెడి ఎమ్మెల్యేల సమావేశంలో ఈ మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 243 స్థానాలున్న బీహార్ అసెంబ్లీలో 10శాతం సీట్లు(25) సాధించిన ఆర్‌జెడి ప్రతిపక్షంగా గుర్తింపు దక్కనుంది. బీహార్ అసెంబ్లీ కొలువుదీరిన తర్వాత ప్రతిపక్ష నేతగా ఆర్‌జెడి అగ్రనేత తేజస్వి యాదవ్‌ను గుర్తింపుపొందనున్నారు. రాఘోపూర్ స్థానంలో తేజస్వి యాదవ్ 14,532 ఓట్లతో బిజెపి అభ్యర్థి సతీష్ కుమార్‌పై విజయం సాధించిన విషయం తెలిసిందే.

### ఆపరేషన్ సిందూర్ ట్రైలర్ మాత్రమే..

## దుశ్చర్యలకు దిగితే సినిమా చూపిస్తాం

### పాకిస్థాన్‌కు ఆర్మీచీఫ్ తీవ్రస్థాయి హెచ్చరికలు



**న్యూఢిల్లీ, నవంబరు 17:** దాయాది పాకిస్థాన్‌కు భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది మరోసారి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఈ ఏడాది మేలో నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ కేవలం 88 గంటల ట్రైలర్ మాత్రమేనని అన్నారు. దాయాది ఏదైనా దుశ్చర్యలకు పాల్పడితే గట్టి గుణపాఠం చెప్పేందుకు భారత సైన్యం సిద్ధంగా ఉందని ఆయన తీవ్ర స్వరంతో హెచ్చరికలు జారీ చేశారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఉపేంద్ర ద్వివేది ఈ సందర్భంగా మాట్లాడారు. 'ఆపరేషన్ సిందూర్ 88 గంటల్లో ముగిసిన ట్రైలర్ మాత్రమే. భవిష్యత్తులో ఎలాంటి పరిస్థితులకైనా మేం సిద్ధంగా ఉన్నాం. పాక్ అవకాశం ఇస్తే పొరుగుదేశంతో బాధ్యతాయుతంగా ఎలా ప్రవర్తించాలో దాయాదికి మేము నేర్పిస్తాము' అని వ్యాఖ్యానించారు. పాకిస్థాన్‌తో వ్యవహరించే విషయంలో భారత ప్రభుత్వం కొత్త విధానాలను అనుసరిస్తున్నట్లు తెలిపారు. భారత ప్రభుత్వం ఎప్పుడూ దేశ ప్రజల శ్రేయస్సు, పురోగతిపై దృష్టి పెడుతుందని జనరల్ ద్వివేది తెలిపారు. తన మార్గంలో ఎవరైనా అడ్డంకులు సృష్టిస్తే దీటుగా స్పందిస్తుందన్నారు. ఉగ్రవాదులకు మద్దతిచ్చే దేశాలతో చర్చలు ఉండవని తేల్చి చెప్పారు. ఉగ్రవాద గ్రూపులకు మద్దతిస్తూ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని దాయాది పాక్‌కు జనరల్ ఉపేంద్ర ద్వివేది గట్టిగా హెచ్చరించారు.

## ఇడి విచారణకు మళ్లీ అనిల్ అంబానీ గైర్హాజరు



**న్యూఢిల్లీ, నవంబరు 17:** రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్ అనిల్ అంబానీ మరోసారి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) విచారణకు గైర్హాజరయ్యారు. ఫెమా కేసులో ఇడి ముందు ఈ నెల 14న విచారణకు రావాల్సి ఉండగా.. ఆయన హాజరు కాలేదు. విడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరవుతునని ఇడిని అభ్యర్థించారు. ఆయన విజ్ఞప్తిని తిరస్కరించిన ఇడి.. సోమవారం (17)న విచారణకు హాజరుకావాలంటూ రెండోసారి సమన్లు జారీ చేసింది. సోమవారం సైతం అనిల్ అంబానీ విచారణకు దూరంగా ఉన్నారు. చెప్పిన తేదీకి విడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరవుతానని ఇడికి మరోసారి తెలియజేసినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో అనిల్ అంబానీకి మరోసారి సమన్లు జారీ చేస్తారా? లేదా? అనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. బ్యాంకులను మోసం చేసిన మనీ లాండరింగ్ కేసులో అనిల్ అంబానీకి ఇడి సమన్లు జారీ చేసింది. ఆగస్టులో కూడా ఇదే కేసులో అనిల్‌ను సుమారు 10 గంటలపాటు ఇడి ప్రశ్నించింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) నుంచి రూ. 2,929 కోట్ల రుణం తీసుకున్న రిలయన్స్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్ (ఆర్‌కామ్), మనీ లాండరింగ్‌కు పాల్పడిందనేది ఆరోపణ. ఆగస్టు 21న కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ) నమోదు చేసిన ఎఫ్‌ఐఆర్ ఆధారంగా ఇడి విచారణ కొనసాగుతోంది, ఈ కేసులో సిబిఐ ఇప్పటికే ముంబయిలోని అంబానీ ఇంటితోపాటు పలు చోట్ల సోదాలు నిర్వహించింది.

### ఓటర్ జాబితాల సవరణను స్వాగతించిన అసోం సిఎం

**గువాహతి, నవంబరు 17:** అసోం రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ చేపట్టాలని కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం ఆదేశించింది. తుది ఓటర్ల జాబితాను వచ్చే ఏడాది ఫిబ్రవరి 10న ప్రచురిస్తామని వెల్లడించింది. ఈ ప్రత్యేక సవరణ జనవరి ఒకటి వరకు చేపట్టాలని అసోం ప్రధాన ఎన్నికల అధికారులకు ఈసీ సూచించింది. అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ రాష్ట్రంలో ప్రత్యేక సవరణ నిర్వహించాలన్న ఈసీ నిర్ణయాన్ని స్వాగతించారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని చెప్పారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేశారు. జనవరి ఒకటి వరకు ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ నిర్వహించాలన్న ఈసీ నిర్ణయాన్ని అసోం ప్రభుత్వం స్వాగతిస్తోందన్నారు. ఇది అర్హత ఉన్న పౌరులందరికీ స్పష్టమైన, అప్‌డేట్ చేసిన ఖచ్చితమైన ఓటరు జాబితాను సిద్ధం చేయడంలో సహాయపడుతుందన్నారు. ఈ సవరణ పారదర్శకంగా, సకాలంలో పూర్తయ్యేలా ఎన్నికల సంఘానికి ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. వచ్చే ఏడాది అసోం అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇదిలా ఉండగా అక్టోబర్‌లో కేంద్ర ఎన్నికల సంఘం 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో రెండోదశ 'సర్' కోసం నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత, తుది ఓటర్ల జాబితా ఫిబ్రవరి 7న ప్రచురించనున్నారు.



### ఆత్మాహుతి బాంబర్ సహచరుడి విచారణ

## శ్రీనగర్‌లో పొలిటికల్ సైన్స్ గ్రాడ్యుయేట్ డ్యానిష్ అరెస్టు

**న్యూఢిల్లీ, నవంబరు 17:** ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన కారు బాంబు పేలుడుపై జాతీయ దర్యాప్తు సంస్థ దర్యాప్తులో కీలక విషయాలు వెల్లడయ్యాయి. కశ్మీరీ ఆత్మాహుతి బాంబర్ డాక్టర్ ఉమర్ నబీ సహ కుట్రదారుడు అమీర్ రషీద్ అలీ కీలక విషయాలు వెల్లడించాడు. అంతేకాకుండా డాక్టర్ ఆదిల్ రాథర్, డాక్టర్ ముజఫర్ గనైతో సహా ఇతర నిందితుల విచారణ ఆధారంగా శ్రీనగర్ పోలీసులు పొలిటికల్ సైన్స్ గ్రాడ్యుయేట్ డానిష్‌ను అరెస్ట్ చేశారు. డాక్టర్ ఉమర్ పేలుడు పదార్థాలు ఉన్న వాహనాన్ని ఢిల్లీలోని రద్దీగా ఉండే ప్రదేశంలో, ఆధ్యాత్మిక ప్రదేశాల్లో వదిలిపెట్టి వెళ్లాలని కుట్ర పన్నినట్లుగా అధికారులు తెలిపారు. ఆత్మాహుతి బాంబర్ కోసం అన్వేషన జైష్ ఏ మహ్మద్‌తో ముడిపడి ఉన్న అంతర్రాష్ట్ర ఉగ్రవాద నెట్‌వర్క్‌పై దర్యాప్తులో ప్రమాదకరమైన కొత్త కోణం వెలుగులోకి వచ్చినట్లయ్యింది. డానిష్ విచారణ ఆధారంగా 2021లో టర్కీకి వెళ్లిన డాక్టర్ ముజమ్మిల్ అహ్మద్ ఘనీ వైట్‌కాలర్ టెర్రరిస్ట్ మాడ్యూల్ సభ్యుడు డాక్టర్ ముజమ్మిల్ అహ్మద్ ఘనీతో కలిసి డాక్టర్ ఉమర్ తీవ్రవాదం వైపు వెళ్లాడని అక్కడ జైష్ ఏ మహ్మద్ భూగర్భ గ్రౌండ్ కార్యకర్తను కలిశాడు. ఈ అనుమానితుల ప్రొఫైల్ 20 సంవత్సరాల కిందట నియంవించబడిన ఉగ్రవాదుల ప్రొఫైల్ నుంచి భిన్నంగా ఉంది. 2000వ సంవత్సరం నుంచి 2020 వరకు ఉగ్రవాద సంస్థలు ఇప్పటికే ఉగ్రవాద కార్యకలాపాల్లో పాల్గొన్న యువతపై దృష్టి సారించాయి. జైళ్లలో పెద్ద సంఖ్యలో యువత పెద్ద సంఖ్యలో యువత తీవ్రవాదానికి గురయ్యారు. ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు దాడిలో డాక్టర్ ఒమర్ నబీ 30 నుంచి 40 కిలోగ్రాముల పేలుడు పదార్థాలను ఉపయోగించారు. ఇప్పటివరకు జరిగిన దర్యాప్తులో పేలుడులో అమ్మోనియం నైట్రేట్ ఉపయోగించినట్లు నిర్ధారించారు. పేలుడును మరింత శక్తివంతం చేయడానికి అమ్మోనియం నైట్రేట్‌తో పాటు ఇతర పేలుడు పదార్థాలను ఉపయోగించారని అనుమానిస్తున్నారు. అమ్మోనియం నైట్రేట్‌తో ఏ రసాయనాలను ఉపయోగించారో తెలుసుకోవడానికి దర్యాప్తు కొనసాగుతోంది. కారు వెనుక భాగంలో పేలుడు పదార్థాలు నిల్వ చేసినట్లు అనుమానిస్తున్నారు. డాక్టర్ ఒమర్ నబీ కారు హుడ్‌కు డిటోనేటర్‌ను అమర్చి, కారు వెనుక భాగంలో నిల్వ చేసిన పేలుడు పదార్థాలను పేల్చడానికి దాన్ని ఉపయోగించారని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. రెండు రోజుల కిందట పార్కింగ్ స్థలంలో 3.29 గంటల పాటు ఉమర్ బస చేసిన సమయంలో పేలుడు పదార్థాలను తయారు చేసి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. ఒంటరిగా పేలుడు పదార్థాలను తయారు చేశాడా మరెవరైనా సహాయం అందించారాఅన్న విషయం తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇందు కోసం దర్యాప్తు సంస్థలు మొత్తం ప్రాంతం నుంచి డంప్ డేటాను సేకరించాయి. దర్యాప్తు సంస్థలు సంఘటన స్థలం నుంచి 40కిపైగా నమూనాలను సేకరించాయి. డిటోనేటర్ హుడ్ కింద ఉన్న బ్యాటరీకి అనుసంధానించినట్లుగా అనుమానిస్తున్నారు. సంఘటనా స్థలం నుంచి పలు సన్నని వైర్లను సైతం స్వాధీనం చేసుకున్నారు. ఢిల్లీ ఎన్‌సీఆర్, హర్యానాలోని దాదాపు 5వేల సీసీటీవీ కెమెరాల సహాయంతో దర్యాప్తులు పేలుడు తర్వాత దాదాపు 500 నుంచి 600 మీటర్ల వ్యాసార్థంలో ఐ20 కారు ముక్కలను స్వాధీనం చేసుకున్నాయి. ఏ రకమైన పేలుడు పదార్థం కారును చిన్న ముక్కలుగా విరిచిందో తెలుసుకోవడానికి వారి ఫోరెన్సిక్ దర్యాప్తు జరుగుతోంది. ఢిల్లీ, హర్యానా, జమ్మూ కశ్మీర్, యూపీలోని వివిధ ప్రాంతాలలో దర్యాప్తు బృందాలు నిరంతరం దాడులు జరుపుతున్నాయి. ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడులో మరణించిన ఆటో డ్రైవర్ బిలాల్ అహ్మద్ పోస్టుమార్టం ఇంకా పెండింగ్‌లోనే ఉంది. జమ్మూ కశ్మీర్‌లోని గందర్బాల్‌లో నివసించే బిలాల్ కుటుంబం ఎస్ఎస్‌పీ ద్వారా ఢిల్లీ పోలీసులను సంప్రదించి ఢిల్లీకి వస్తామని చెప్పింది. ఈరిక్షా డ్రైవర్ అయిన బిలాల్ వస్తువులను వదిలి ఎర్రకోటకు తిరిగి వస్తుండగా పేలుడులో గాయపడ్డాడు. చికిత్స పొందుతూ గురువారం మరణించాడు. అదే సమయంలో ఆత్మాహుతి బాంబర్ దాడి చేసిన డాక్టర్ ఒమర్ నబీ మృతదేహంలోని పలు ముక్కలు మార్చురీకి తరలించారు.

మృతదేహాన్ని డీఎన్ఏ ద్వారా గుర్తించారు. భద్రతా బలగాలు అతని కుటుంబాన్ని ప్రశ్నిస్తున్నాయి.

> **పేలుడులో ఆటోడ్రైవర్ బిలాల్ మృతి, మృతదేహంకోసం ఇప్పటికీ రాని కుటుంబీకులు**
>
> **ఆత్మాహుతిబాంబర్ చేయిని భద్రపరిచిన అధికారులు**

## పశ్చిమబెంగాల్ రాజ్‌భవన్‌లో తనిఖీలు



> **ఆయుధాలు, మందుగుండు సామగ్రి నిల్వ చేశారంటూ గవర్నర్‌పై టిఎంసి ఎంపి కల్యాణ్ ఆరోపణలు!**

**కోల్‌కతా, నవంబర్ 17:** పశ్చిమ బెంగాల్ రాజ్‌భవన్ ప్రాంగణంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రిని నిలువ చేశారంటూ టిఎంసి ఎంపి కల్యాణ్ బెనర్జీ చేసిన ఆరోపణలు చర్చనీయాంశంగా మారాయి. వీటిని తీవ్రంగా పరిగణించిన గవర్నర్ సివి ఆనంద్‌బోస్ సోమవారం రాజ్‌భవన్‌లో భద్రతా సిబ్బందితో తనిఖీలు చేయించారు. 'ఆయుధాలు, మందుగుండు సామగ్రిని నిలువ చేశారా? అని గుర్తించేందుకు కోల్‌కతా పోలీసులు, కేంద్ర బలగాలు, బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లతో కూడిన బృందానికి గవర్నర్ బోస్ నేతృత్వం వహించారు. అని ఓ అధికారి తెలిపారు. ప్రస్తుతం పశ్చిమబెంగాల్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కొనసాగుతోంది. ఎన్నికల ప్రక్రియను ప్రక్షాళన చేసేందుకు ఎస్ఐఆర్ ఎంతో అవసరమని శనివారం గవర్నర్ వ్యాఖ్యానించారు. ఇది జరిగిన గంటల వ్యవధిలోనే గవర్నర్, రాజ్‌భవన్‌ను టిఎంసి ఎంపి కల్యాణ్ బెనర్జీ లక్ష్యంగా చేసుకున్నారు. రాజ్‌భవన్ లోపల బిజెపి నేరస్థులకు గవర్నర్ ఆశ్రయం కల్పించారు. వారికి బాంబులు, తుపాకులు సమ కూర్చారు అని తీవ్ర ఆరోపణలు చేశారు. దీంతో గవర్నర్ ఉత్తర బెంగాల్‌లో తన పర్యటనను కుదించుకుని రాజ్‌భవన్‌కు తిరిగి వచ్చారు. ఈ క్రమంలోనే తని ఖీలకు నేతృత్వం వహించారు. సోదాల కోసం రాజ్‌భవన్ ప్రాంగణాన్ని ఖాళీ చేయించారు. పోలీస్ అవుట్‌పోస్ట్ వద్ద కూడా సిబ్బందిని మోహరించారు. వివిధ విభాగాల అధికారులు కూడా ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. గవర్నర్ వెంట జర్నలిస్టులతో పాటు ప్రముఖులు ఉన్నారు. ఇదంతా ప్రత్యక్ష ప్రసారం చేయించారు అని సంబంధిత అధికారి తెలిపారు. బెనర్జీ ఆరోపణలపై చట్టపరమైన అభిప్రాయం కోరినట్లు గవర్నర్ బోస్ ఇప్పటికే తెలిపారు. మరోవైపు ఈ వ్యవహారంపై కోర్టులో పోరాటానికి సిద్ధంగా ఉన్నానని, తనను బెదిరిం చలేరని ఎంపి కల్యాణ్ బెనర్జీ స్పష్టం చేశారు.

## ఉగ్రవాద గ్రూపులకు మద్దతు కొనసాగిస్తే తీవ్ర పరిణామాలు

### పాక్‌ను హెచ్చరించిన భారత్ సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది

**న్యూఢిల్లీ, నవంబర్ 17:** పాకిస్థాన్‌కు భారత సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది తీవ్ర హెచ్చరికలు చేశారు. ఉగ్రవాదులను, వారి మద్దతుదారులను భారత్ ఒకే విధంగా పరిగణిస్తుందని ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. పాకిస్తాన్‌తో వ్యవహరించే విషయంలో భారత ప్రభుత్వం కొత్త విధానాలను అనుసరిస్తున్నట్లు తెలిపారు. భారత్‌ను లక్ష్యంగా చేసుకుంటున్న ఉగ్రవాద గ్రూపులకు మద్దతును కొనసాగిస్తే పాక్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఉగ్రవాద ముఠాలను ఎగదోయడం మానుకోకుంటే ఆ దేశ అస్థిత్వమే ప్రమాదంలో పడుతుందన్నారు. భారత ప్రభుత్వం ఎప్పుడూ దేశ ప్రజల పురోగతి, శ్రేయస్సుపై దృష్టి పెడుతుందని, తన మార్గంలో ఎవరైనా అడ్డంకులు సృష్టిస్తే, దీటుగా స్పందిస్తుందని జనరల్ ద్వివేది అన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్‌లో ఉగ్రవాద స్థావరాల ఉనికి గురించి ప్రపంచానికి ఆధారాలు అందించామన్నారు. చర్చలు, ఉగ్రవాదం ఎన్నటికీ కలిసి సాగవని రక్తం, నీరు కలిసి ప్రవహించబోవని పాక్‌కు గట్టి హెచ్చరికలు చేశారు. ప్రస్తుతం బ్లాక్‌బెయిల్ భయపడే స్థితిలో భారత్ లేదని శత్రువులను ఎదుర్కోవడానికి దేశంలోని నేతలంతా ఒక్కతాటిపై పని చేస్తున్నారన్నారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూకశ్మీర్‌లో పరిస్థితి మెరుగుపడిందన్నారు. ఇంతకు ముందుతో పోల్చితే దేశమైన చైనాతో భారత్ సంబంధాలు బలపడుతున్నాయన్నారు.

### ఢిల్లీపేలుళ్లకు నేపాల్‌నుంచి సెకండ్‌హ్యాండ్‌ఫోన్ల కొనుగోలు

### ఏడు ఫోన్లు, 18 సిమ్‌కార్డులు వినియోగం

**న్యూఢిల్లీ, నవంబరు 17:** ఢిల్లీ పేలుళ్ల కుట్రదారులు సెకెండ్ హ్యాండ్ ఫోన్లను ఉపయోగించినట్లు తేలింది. కుట్రదారులు పొరుగుదేశం నేపాల్‌లో ఏడు సెకెండ్ హ్యాండ్ ఫోన్లను కొనుగోలు చేసి దాదాపు 17 సిమ్ కార్డులను ఉపయోగించినట్లు తేలింది. అందులో ఆరు సిమ్ కార్డులను ఉత్తరప్రదేశ్ కాన్పూర్‌లోని బెకాన్‌గంజ్ అడ్రెస్‌తో తీసుకున్నట్లు దర్యాప్తులో తేలింది. సంబంధితకు సిమ్ కార్డుకు ఇచ్చిన ఆధారాల ఆధారంగా భద్రతా అధికారులు దర్యాప్తు సాగిస్తున్నారు. వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్‌లో పలువురు వైద్యులను అదుపులోకి తీసుకున్నారు.

## కాంగో రాగి గనుల్లో కుప్పకూలిన వంతెన

### 32 మంది మృతి, మరికొందరికి గాయాలు

**కిన్షాసా(కాంగో), నవంబరు 17:** ఆఫ్రికా దేశం కాంగోలో ఘోర ప్రమాదం జరిగింది. రాగి గనిలో వంతెన కుప్పకూలింది. దీంతో 32 మంది మృతి చెందారు. కాంగోలోని లువాలాబా ప్రావిన్స్‌లోని కలాండో సైట్‌లో రాగి గని ఉంది. ఈ మైనింగ్ సైట్‌లో వందలమంది కార్మికులు పనిచేస్తున్నారు. ఈ క్రమంలో మైనింగ్ వద్ద కాల్పుల శబ్దం వినిపించడంతో ఇరుకైన వంతెనపై కార్మికులు ఒక్కసారిగా పరుగులు తీశారు. దీంతో అది కుప్పకూలిపోయింది. ఈ ప్రమాదం ఇప్పటివరకు సుమారు 32 మంది చనిపోయారని మైనింగ్ ఏజెన్సీ తెలిపింది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వెల్లడించింది. కాంగోలో ఈ ఏడాది జరిగిన అతిపెద్ద మైనింగ్ ప్రమాదాల్లో ఒకటిగా నిలిచింది. 49 మంది మరణించారని, మరో 20 మంది దవాఖానాలో చికిత్స పొందుతున్నారని, వారి పరిస్థితి విషమంగా ఉందని రాయిటర్స్ వర్గాలు పేర్కొన్నాయి. కాంగోలో మైనింగ్ గని ముఖ్యమైన జీవనాధారం.

దాదాపు 15 లక్షల నుంచి 20 లక్షల మంది ఈ గని ద్వారా ఉపాధి పొందుతున్నారు. పరోక్షంగా లక్షలాది దీని మీద ఆధారపడి బతుకుతున్నారు. అయితే కనీస భద్రతా చర్యలు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఈ ప్రమాదానికి సంబంధించిన విడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది

## సంక్షిప్తంగా..

### పాక్‌లోఉవ్వెత్తున నిరసనలు



**ఇస్లామాబాద్, నవంబరు 17:** పాకిస్థాన్‌లో ఇటీవల ఆమోదం పొందిన 27వ రాజ్యాంగ సవరణ తీవ్ర రాజకీయ దుమారాన్ని రేపుతోంది. ఈ సవరణకు వ్యతిరేకంగా సింధ్ ప్రావిన్స్‌లో నిరసనలు వెల్లువెత్తాయి. పాకిస్థాన్ అవామీ తెహ్రీక్ (పీఏటీ), దాని మహిళా విభాగం సింధియానీ తెహ్రీక్ (ఎస్టీ) ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగుతున్నాయి. కార్పొరేట్ ఫార్మింగ్, సింధు నదిపై కొత్త కాలువలు, సింధ్ వనరుల దోపిడీని నిరసిస్తూ కార్యకర్తలు వీధుల్లోకి వచ్చి తమ గళం వినిపిస్తున్నారు. జైల్ రోడ్ నుంచి స్థానిక ప్రెస్ క్లబ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పీఏటీ అధ్యక్షుడు వసంద్ థారీ మాట్లాడుతూ, 27వ సవరణ ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అని అభివర్ణించారు. ఈ సవరణ ద్వారా పాలకులు రాజ్యాంగాన్ని వక్రీకరించి, ప్రాథమిక హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు.

### భార్య లగేజీలో బాంబు ఉందని భర్త బెదరింపులు




**డల్లాస్, నవంబరు 17:** అమెరికాలో ఓ ప్రయాణికుడు సృష్టించిన కలకలంతో యునైటెడ్ ఎయిర్‌లైన్స్ విమానాన్ని అత్యవసరంగా ల్యాండ్ చేయాల్సి వచ్చింది. డాలస్ నుంచి షికాగో వెళ్తున్న విమానంలో తన భార్య లగేజీలో బాంబు ఉందని ఓ వ్యక్తి సిబ్బందికి చెప్పడంతో తీవ్ర గందరగోళం నెలకొంది. అప్రమత్తమైన పైలట్, విమానాన్ని వెంటనే దారి మళ్లించారు. ప్రయాణికుడి హెచ్చరికతో విమానాన్ని మిస్సోరీలోని సెయింట్ లూయిస్ లాంబెర్ట్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఉదయం 8:40 గంటల సమయంలో సురక్షితంగా దించేశారు. సమాచారం అందుకున్న వెంటనే ఎమర్జెన్సీ సిబ్బంది, బాంబ్ స్క్వాడ్ బృందాలు అక్కడికి చేరుకున్నాయి. ప్రయాణికులందరినీ కిందకు దించి, లగేజీని క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

### ఎప్‌స్టీన్ ఫైల్స్‌పై వెనక్కి తగ్గిన ట్రంప్




**వాషింగ్టన్, నవంబరు 17:** అమెరికాను కుదిపేసిన సెక్స్ కుంభకోణం ఎప్‌స్టీన్ ఫైల్స్‌కు సంబంధించిన విషయంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యూ టర్న్ తీసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన ఫైల్స్‌ను బహిర్గతం చేసే బిల్లుకు మద్దతు ఇవ్వాలని హౌస్ రిపబ్లికన్లను కోరారు. దీన్ని ఇంతకుముందు వ్యతిరేకించిన ఆయన.. ఇప్పుడు నిర్ణయాన్ని మార్చుకోవడం అమెరికాలో సంచలనంగా మారింది. 'దాయడానికి ఏమీ లేదు' అని ట్రంప్ ట్రూత్ సోషల్ మీడియాలో పోస్టు చేశారు. రిపబ్లికన్ పార్టీ విజయాల నుంచి దృష్టి మరల్చడానికే 'రాడికల్ లెఫ్ట్ డెమోక్రాట్'లు సృష్టించిన తప్పుడు ప్రచారం అని ఎప్‌స్టీన్ ఫైల్స్ కేసును ఉద్దేశించి అన్నారు. రిపబ్లికన్లు మళ్లీ అమెరికా ప్రయోజనాలపై దృష్టి కేంద్రీకరించాలని కోరారు.

### వ్యవస్థీకృత లోపాలవల్లే ఎగుమతుల సంక్షోభం

**కరాచి, నవంబరు 17:** పాకిస్థాన్ ఎదుర్కొంటున్న ఎగుమతుల సంక్షోభం తాత్కాలిక సమస్య కాదని, దశాబ్దాలుగా పేరుకుపోయిన లోతైన వ్యవస్థాగత లోపాల ఫలితమని ప్రపంచ బ్యాంకు తీవ్రంగా హెచ్చరించింది. దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాలంటే తక్షణ సంస్కరణలు చేపట్టాలని సూచించింది. ప్రపంచ బ్యాంకు తన తాజా నివేదికలో పాకిస్థాన్ బలహీనమైన ఎగుమతులకు గల కారణాలను విశ్లేషించింది. అస్థిరమైన విధానాలు, వక్రీకరించిన మార్కెట్లు, సంస్కరణలను అమలు చేయడంలో నిరంతర వైఫల్యమే ప్రస్తుత దుస్థితికి కారణమని స్పష్టం చేసింది. 1990లలో పాక్ జీడీపీలో ఎగుమతుల వాటా 16 శాతంగా ఉండగా, 2024 నాటికి అది కేవలం 10 శాతానికి పడిపోయిందని నివేదిక పేర్కొంది. ఇదే సమయంలో భారత్, బంగ్లాదేశ్, వియత్నాం వంటి దేశాలు ఎగుమతుల్లో గణనీయమైన వృద్ధిని సాధించాయని గుర్తుచేసింది.

## సిఎంతోపాటు ప్రముఖ నటుల నివాసాలకు మళ్లీ బాంబు బెదరింపులు



**చెన్నై,నవంబరు 17:** తమిళనాడులో ప్రముఖులను లక్ష్యంగా చేసుకుని ఆకతాయిలు మరోసారి రెచ్చిపోయారు. సీఎం ఎంకే స్టాలిన్‌తో పాటు ప్రముఖ నటులు అజిత్ కుమార్, అరవింద్ స్వామి, ఖుష్బూ నివాసాల్లో బాంబులు పెట్టినట్లు ఆదివారం రాత్రి ఈమెయిల్ ద్వారా బెదిరింపులు వచ్చాయి. ఈ హెచ్చరిక ఈ మెయిల్ డీజీపీ కార్యాలయానికి కూడా రావడంతో పోలీసులు తక్షణమే అప్రమత్తమయ్యారు. ఈమెయిల్ సమాచారం అందిన వెంటనే, బాంబు నిర్వీర్యక దళాలు రంగంలోకి దిగాయి. సీఎం స్టాలిన్, ముగ్గురు నటుల నివాసాలకు ఏకకాలంలో చేరుకుని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టాయి. గంటలపాటు సాగిన సోదాల్లో ఎక్కడా ఎలాంటి పేలుడు పదార్థాలు లభించకపోవడంతో అదంతా ఉత్తిదేనని తేలింది. దీంతో అధికారులు, కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. నటుడు అజిత్ కుమార్‌కు బాంబు బెదిరింపు రావడం వారం రోజుల్లో ఇది రెండోసారి కావడం గమనార్హం. గత వారం కూడా చెన్నైలోని ఇంజంబాక్కంలో ఉన్న ఆయన నివాసానికి గుర్తు తెలియని వ్యక్తి నుంచి బెదిరింపు కాల్ వచ్చింది. ఇటీవల కాలంలో చెన్నైలో ఇలాంటి బెదిరింపులు ఎక్కువయ్యాయి. కొద్ది రోజుల క్రితం నటుడు అరుణ్ విజయ్ ఇంట్లో, సంగీత దర్శకుడు ఇళయరాజా స్టూడియోలో బాంబులు పెట్టామని ఇలాగే బెదిరింపులు రాగా, అవి కూడా ఆకతాయిల పనేనని తేలింది. వరుస ఘటనలపై పోలీసులు సీరియస్‌గా దృష్టి సారించారు. బెదిరింపు ఈమెయిల్స్ పంపిన వారిని గుర్తించేందుకు దర్యాప్తు చేస్తున్నారు. తమిళనాడులోని పలువురు ప్రముఖుల ఇళ్లు, కార్యాలయాలకు గత కొన్నిరోజులుగా వరుస బాంబు బెదిరింపులు వస్తున్న విషయం తెలిసిందే. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, టీవీకే చీఫ్, ప్రముఖ నటుడు విజయ్, ప్రముఖ నటులు త్రిష, నయనతార, ప్రభు, రజినీకాంత్, ధనుష్, ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ ఇళయరాజా స్టూడియోస్, బీజేపీ ప్రధాన కార్యాలయానికి, డీజీపీ ఆఫీసుకి, రాజ్‌భవన్, చెన్నైలోని అమెరికా, రష్యా, ఇంగ్లాండ్, థాయిలాండ్, శ్రీలంక, సింగపూర్ కార్యాలయాలకు గుర్తుతెలియని వ్యక్తుల నుంచి ఈ మెయిల్స్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చాయి. చెన్నైలోని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ నివాసానికి కూడా ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. అయితే, అవన్నీ నకిలీ బెదిరింపులు.

## దేశంలో తొలిసారి లూప్ లైన్‌లో

# నర్సాపురం వందే భారత్ ఎక్స్‌ప్రెస్

- జనవరి 12 నుండి చెన్నై-నర్సాపురం వందే భారత్ సేవలు ప్రారంభం
- అమృత్ భారత్ స్టేషన్ పథకంలో జిల్లాకు అదనంగా 47.31 కోట్ల నిధులు మంజూరు
- నర్సాపురం నుండి అరుణాచలం ఎక్స్‌ప్రెస్ రెగ్యులరైజేషన్‌కు గ్రీన్ సిగ్నల్



భీమవరం: ప్రభాతవార్త : దేశంలోనే తొలిసారిగా లూప్ లైన్‌లో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ నడిపేందుకు అనుమతి లభించిందని, జనవరి 12 నుండి చెన్నై నుండి నర్సాపురం వందే భారత్ ఎక్స్‌ప్రెస్ సేవలు అందుబాటులోకి వస్తాయని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తెలిపారు. సోమవారం భీమవరంలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చెన్నై నుండి విజయవాడ వరకు నడిచే ?వందే భారత్ రైలును నర్సాపురం వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు వచ్చిన వారం రోజుల్లోనే ప్రారంభించాలని భావించామని అయితే కొన్ని సాంకేతిక ఇబ్బందులు, ఆ రైలుకు ముందస్తు రిజర్వేషన్ల ప్రయాణికులు చేయించుకోవడం వల్ల జనవరి 12 నుండి నర్సాపురం నుండి వందే భారత్ నడపడానికి నిర్ణయించామని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ వివరించారు. అయితే ప్రారంభ తేదీ ఇంకా ముందుగా ఉండేలా కేంద్ర రైల్వే మంత్రి, ఉన్నత అధికారులతో మాట్లాడి ప్రయత్నిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రధానమంత్రి ?అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా జిల్లాలోని తాడేపల్లిగూడెం, భీమవరం, నర్సాపురం రైల్వే స్టేషన్ల అభివృద్ధి కోసం ఇప్పటికే మంజూరైన 95.44 కోట్ల రూపాయల పనులతో పాటు, తాను అదనంగా ప్రతిపాదనలు పంపి మరో 47.31 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించానని శ్రీనివాస వర్మ తెలిపారు. భీమవరం జంక్షన్, ఆకివీడు రైల్వే స్టేషన్లలో ఫిబ్రవరి చివరి నాటికి లిఫ్ట్ నిర్మాణ పనులు పూర్తవుతాయని తెలిపారు. అలాగే వీరవాసరం, అత్తిలి రైల్వే స్టేషన్లలో కూడా లిఫ్టు నిర్మించాలని ప్రతిపాదన పంపక అధికారులు సానుకూలంగా స్పందించారని వెల్లడించారు. పనులన్నీ వేగంగా పూర్తి చేయాలని రైల్వే అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. నర్సాపురం నుండి అరుణాచలం వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలును రెగ్యులర్ చేయడానికి రైల్వే అధికారులు అంగీకరించారని శ్రీనివాస వర్మ పేర్కొన్నారు. విశాఖపట్నం-వారణాసి ఎక్స్‌ప్రెస్ నర్సాపురం వరకు పొడిగింపు. పగటిపూట నర్సాపురం నుండి విశాఖకు ఒక ఎక్స్‌ప్రెస్ ట్రైన్. ?నర్సాపురం నుండి బెంగళూరుకు రెగ్యులర్ రైలు, సికింద్రాబాద్-విశాఖపట్నం వందే భారత్ కు తాడేపల్లిగూడెంలో హాల్ట్. ?ఈ ప్రతిపాదనలన్నీ త్వరలోనే కార్యరూపం దాల్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు.

**సీఎం రిలీఫ్ ఫండ్ నుండి చెక్కుల పంపిణీ**

కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ కార్యాలయం ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న 15 మంది లబ్ధిదారులకు మంజూరైన దాదాపు 13 లక్షల విలువైన చెక్కులను కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ లబ్ధిదారులకు అందజేశారు.

**డబుల్ ఇంజిన్ సర్కార్ పై నమ్మకంతో ఏపీకి భారీ పెట్టుబడులు**

రాష్ట్రంలో ఉన్న 'డబుల్ ఇంజిన్' సర్కార్‌పై పారిశ్రామికవేత్తలకు పూర్తి నమ్మకం ఏర్పడటం వల్లే విశాఖపట్నంలో జరిగిన సీఐఐ సమ్మిట్‌లో ఊహించిన దాని కంటే పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. ?సోమవారం భీమవరంలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ?విశాఖలో నిర్వహించిన 30వ సీఐఐ సమ్మిట్ భారీ విజయవంతమైందని, ?12 రంగాలలో రూ. 13 లక్షల కోట్లకు పైగా భారీ పెట్టుబడి పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చి 613 అవగాహన ఒప్పందాలు (ఎంఓయూలు) చేసుకున్నారని తెలిపారు. ?ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో 16 లక్షల 25 వేల ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందన్నారు. ?అత్యధికంగా ఇంధన రంగం, పరిశ్రమల రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారని వివరించారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్ని విధాలా సహకరిస్తున్నారని, మౌలిక సదుపాయాల కల్పనకు లక్షలాది కోట్ల రూపాయల నిధులను మంజూరు చేశారని కేంద్రమంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు.

?కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఒకే కూటమి ప్రభుత్వాలు ఉంటే అభివృద్ధి వేగవంతం అవుతుందని మొదటినుంచి తాము చెప్పామని, ఇప్పుడు అదే జరుగుతోందని ఆయన అన్నారు. ?ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్, యూఏఈ, లండన్ వంటి దేశాల్లో, మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియాలో పర్యటించి పారిశ్రామికవేత్తలను ఆహ్వానించడం ఫలించిందని తెలిపారు. ?గత ప్రభుత్వ వైఖరితో రాష్ట్రం నుండి తరలివెళ్లిన పరిశ్రమలు కూడా తిరిగి వస్తామని ఎంఓయూలు చేసుకున్నాయని శ్రీనివాస వర్మ వెల్లడించారు.

**ఉక్కు రంగంలో భారీ వృద్ధి, ఉపాధి అవకాశాలు**

తాను ప్రాతినిధ్యం వహిస్తున్న ఉక్కు శాఖలో రాష్ట్రానికి పెద్ద పీట

7వ పేజీలో

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## వృద్ధులను ప్రేమగా చూడండి

### ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్పర్సన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్.శ్రీదేవి ...





ఏలూరు, నవంబరు 17: ప్రభాతవార్త :జాతీయ న్యాయసేవాధికార సంస్థ న్యూఢిల్లీ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాలు ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్పర్సన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్.శ్రీదేవి, సోమవారం ఏలూరు మండలం వెంకటాపురం ప్రేమాలయం వృద్ధుల ఆశ్రమంలో న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్.శ్రీదేవి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వయోవృద్ధులు హక్కులు, చట్టాలు పైన అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా ఈరోజు ప్రేమాలయంలోని వయోవృద్ధులకు ఈ అవగాహన సదస్సును నిర్వహించామని తెలిపారు. వృద్ధులు పట్ల జాలి, దయ చూపటం కాదని, ప్రేమా ఆప్యాయతలను పంచి సమాజంలో గౌరవంగా జీవించేలా చూడాలని అన్నారు. మనం కూడా కొన్నేళ్ళు తర్వాత వృద్ధులము అవుతామని గుర్తుపెట్టుకోవాలన్నారు. వయోవృద్ధులు వారి పిల్లలు నుండి సంరక్షణ మరియు పోషణ లోపం అయిన వారి నుంచి భరణి ఇప్పించడం, పిల్లలకి ఇచ్చిన ఆస్తులు గిఫ్ట్ డీడ్ ను రద్దు పరచడం

7వ పేజీలో

## విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన



నరసాపురం ప్రభాతవార్త : ప్రతి సంవత్సరం జరుపుకునే చైల్డ్ సేఫ్టీ వీక్ సందర్భంగా, అర్పణ్ ఎన్జీఓ పిల్లల హక్కులు, భద్రత మరియు శ్రేయస్సును ప్రోత్సహిస్తూ వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమానికి అనుగుణంగా, పడాల చారిటబుల్ ట్రస్ట్ కూడా ఆప్స్ అసోసియేట్స్ సహకారంతో నవంబర్ 14 నుంచి 20 వరకు జరిగే అబ్జర్వేషన్ వీక్‌లో అవగాహన కార్యక్రమాలు మరియు ఇంటరాక్టివ్ సెషన్‌లను నిర్వహించనుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు నరసాపురం మున్సిపల్ ఇంగ్లీష్ మీడియం టెన్త్ వార్డ్ విద్యార్థులకు బాలల హక్కులు, రహదారి భద్రత, మరియు వ్యక్తిగత రక్షణ విద్య అంశాల మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పడాల చారిటబుల్ ట్రస్ట్ పశ్చిమగోదావరి జిల్లా కోఆర్డినేటర్ ఆకుల మౌనిక ఆధ్వర్యంలో వాలంటీర్లు రొంగల శైలజ, మరియు జాస్మిత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుల మౌనిక మాట్లాడుతూ ఈ వారంలో వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ, విద్యార్థులు ఇంటి వద్ద, పాఠశాలలో మరియు బహిరంగ ప్రదేశాల్లో తీసుకోవలసిన రక్షణ విషయాల గురించి, వివిధ రకాల పిల్లల దుర్వినియోగం తదితర అంశాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టౌన్ ఎస్సై విజయలక్ష్మి, అడ్వకేట్ పిప్పళ్ళ సుప్రజ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బాల కుమారి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## లోక్ అదాలత్ పై దృష్టి పెట్టాలి



నరసాపురం ప్రభాతవార్త : ఈ సంవత్సరంలో చివరిగా డిసెంబర్ 13వ తారీకున జరిగనున్న జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు రాజీ చేసి కక్షిదారులకు సమన్యాయం అందించుటలో న్యాయవాదులు భాగస్వామ్యం కావాలని,నర్సాపురం 10వ అదనపు జిల్లా జడ్జి మరియు చైర్ పర్సన్ ఎ. వాసంతి ఈ రోజు మధ్యాహ్నం స్థానిక కోర్టు హాల్ నందు న్యాయవాదులకు నిర్వహించిన సమావేశంలో అన్నారు. న్యాయవాదులు కూడా తమ తమ కక్షిదారులకు లోక్ అదాలత్ యొక్క ముఖ్య ఉద్దేశం ను వివరించాలన్నారు. రోజూ కోర్ట్ లో ఆవరణలో జరుగుచున్న మధ్యవర్తిత్వం ను ఉపయోగించుకుని కక్షిదారులకు సమన్యాయం అందించుటకు న్యాయవాదులు పూర్తి సహకారాన్ని అందించాలని న్యాయవాదులకు సూచనలిచ్చారు . ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి జి. గంగరాజు, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూ. డివిజన్) ఆర్. వరలక్ష్మి, అదనపు సివిల్ జడ్జి (జూ . డివిజన్) ఎస్. రాజ్య లక్ష్మి బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వి. నాగేశ్వరరావు, జనరల్ సెక్రెటరీ వి. సూర్య ప్రకాష్ న్యాయవాదులు పాల్గొన్నారు.



## గోవధపై ఉద్యమం చేస్తా - మాజీ మంత్రి కారుమూరి

తణుకు, నవంబర్ 17(ప్రభాత వార్త): విశాఖలో కేంద్ర నిఘా విభాగం పట్టుకున్న 1.89 లక్షల కిలోల గోవు మాంసం వ్యవహారాన్ని ప్రభుత్వం తాత్సారం చేయిస్తుందని మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు విమర్శించారు. తణుకు పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లేహం ఫుడ్ ప్రొడక్ట్స్ కర్మాగారం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థానికుల పక్షాన నిలబడే తాను ఉద్యమం చేస్తానని చెప్పారు. గోవు మాంసం తాలూకా వ్యవహారంలో తణుకు పశువధ శాలకు లింకు ఉందంటూ ప్రసార సాధనాల్లో కథనాలు వస్తున్నాయని, కానీ పదిరోజులు గడుస్తున్నా ఇంతవరకు ఈ వ్యవహారంలో మినిస్ట్రీకానీ, సనాతనిగా చెప్పుకునే పవన్ కల్యాణ్, బీజేపీకి సంబంధించి ఇక్కడ ఉన్న కేంద్ర మంత్రికానీ పెదవి విప్పడంలేదని ధ్వజమెత్తారు. ఈ చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడిన సుమారు రెండు నెలల నుంచి ఫ్యాక్టరీ ప్రాంతంలో దుర్వాసన మొదలై ఇబ్బందులుపడుతున్నామని స్థానిక మహిళలు రోడ్డెక్కారని గుర్తుచేశారు. తణుకులో ఎమ్మెల్యే బాధ్యతలు తీసుకున్న కొన్ని రోజుల్లోనే గేదెలు, ఆవులు, ఆంబోతులు వధించేస్తున్నారని మొదటి నుంచి మొత్తుకున్నానని, బాధితుల వెంట అండగా నిలబడ్డానని అన్నారు. బాధిత మహిళలు రోడ్డెక్కినా పట్టించుకోలేదని, వారిపై దాడులుచేయించారని, తమ పోలీసు అధికారులతో బెదిరించి కేసులు కూడా పెట్టించారని విమర్శించారు. ఇక చేసేదిలేక పవన్‌కల్యాణ్‌ను కలిసేందుకు బస్సు వేసుకుని మరీ వెళ్లారని, రెండుసార్లు వినతిపత్రాలు ఇచ్చినా పట్టించుకోకపోవడం దుర్మార్గమని అన్నారు. చివరకు నేను స్వయంగా న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తే ఏకంగా ఢిల్లీ నుంచి ప్రత్యేకంగా న్యాయవాదులను దించి వాజ్యాన్ని బెంచి పైకి రాకుండా అడ్డుకుంటున్నారని విమర్శించారు. చంద్రబాబు ప్రభుత్వ మద్దతుతోనే ఈ పశువధ శాల నడుస్తుందనే విషయం ప్రజలకు కూడా అర్థమైందని అన్నారు. ఏది ఏమైనా ఈ పశువధ శాలను మూయించే వరకు నిద్రపోనని, హిందూ ధార్మిక సంఘాలు, గోసేవాసమితి, అన్ని రాజకీయ పార్టీలు, ప్రజల కలయికతో ఉద్యమం చేస్తానని స్పష్టం చేశారు.



## రసన ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాలు

ఏలూరు, నవంబరు 17: ప్రభాతవార్త : ఏలూరు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సోమవారం "58 వ" జాతీయగ్రంథాలయ వారోత్సవాలు ఎంతోఘనంగాకొన సాగుతున్నాయని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎమ్. శేఖర్ బాబు తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించి ఆయన మాట్లాడుతూ ప్రముఖ రసన సాహితి సాంస్కృతిక సంస్థ వారి ఆధ్వర్యంలోవివిధ పాఠశాలలవిద్యార్థిని, విద్యార్థులకు దేశభక్తిగీతాలపోటీలు వందేమాతరం గీతాలాపన అనంతరం గ్రంథాలయ ప్రతిజ్ఞతో కార్యక్రమం సాగిందన్నారు. ఈదుపల్లి వెంకటేశ్వరరావు "రసన"అధ్యక్షులు బాలిన సత్యనారాయణ న్యాయనిర్ణేతగా పాల్గొన్నారన్నారు. కార్యక్రమంలో పి. రామకృష్ణ ఏలూరు కళాకారుల సంఘం అధ్యక్షులు, పి.ఆంజనేయులు (రిటైర్డ్) సర్ సి.ఆర్. ఆర్ కళాశాల ప్రొఫెసర్, చలసాని. వెంకటసురేంద్ర (పెప్సీ) జర్నలిస్టు & సోషల్ వర్కర్, "రసన" సహాయకులు ఈదుపల్లి సందీప్, తదితరులు పాల్గొన్నారన్నారు. గ్రంథాలయోద్యమకారులు, గ్రంథాలయశాస్త్ర పితామహులు అయిన ఎస్ ఆర్.రంగనాథన్, అయ్యంకి. వెంకటరమణయ్య, పాతూరి.నాగభూషణం వార్లను స్మరించుకుంటూ సంస్మరణ సభను ఏర్పాటు చెయ్యడంజరిగిందన్నారు. ఈకార్యక్రమానికి జిల్లాగ్రంథాలయసంస్థ కార్యదర్శి ఎమ్ శేఖర్ బాబు సభాఅధ్యక్షులుగా పాల్గొనారు. అతిథులుగా స్టేట్ బ్యాంక్ఆఫ్ ఇండియా ఎస్ బి ఐ చీఫ్ మేనేజర్ బి. శాంతిరాజు,మరియు ఏలూరుజూనియర్ కళాశాల జూనియర్ లెక్చరర్ ఇన్ లైబ్రరీ & ఇన్ఫర్మేషన్ సైన్స్ లైబ్రేరియన్ పి. జ్యోతి పాల్గొని గ్రంథాలయోధ్యమంలో పాల్గొన్న పితామహులచిత్రపఠములకు ముందుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్యంగా స్వాతంత్ర్యఉద్యమాన్నిబ్రిటీష్ వారి నుండి పోరాడి ఎలా స్వాతంత్ర్యాన్నిపొందామో అలాగే గ్రంథాలయోద్యమంలోఉద్యమ కారులత్యాగాలఫలితంగా గ్రంథాలయాల ఏర్పాటునుదేశ వ్యాప్తంగాఏర్పాటు చేయుటకువారికృషి ఎంతగానోఫలించిందిఅని ఎంతోగొప్పగాచెప్పవచ్చును. ఆరకంగాప్రతిగ్రామంలో గ్రంథాలయం ఏర్పడింది. కావున గ్రంథాలయంలో ప్రతి ఒక్కపాఠ కుడువినియోగించుకొని భవిష్యత్ లోఉన్నత స్థానానికి చేరాలనిపాఠకులకువిలువైన సందేశాన్నీఇచ్చారు. అనంతరం ఎస్ బి ఐ చీఫ్ మేనేజర్ మాట్లాడుతూదేశంలో నిశ్శబ్దంగాఉండే ప్రాంతం ఏదైనాఉందంటేఅదికేవలం గ్రంథాలయంఅనిఅన్నారు. నా యొక్కజీవన అభ్యాసపయనం ఏలూరులోని బాలల గ్రంథాలయంనుంచే ప్రారంభించాను. అక్కడవెళ్ళి చదువుకొనినేనుఈరోజు ఈస్థాయిలోఉన్నానని ఎంతో గర్వంగాచెప్పారు. జ్యోతి మాట్లాడుతూ గ్రంథాలయోద్యమకారులు అంటే ఎవరోమీకూతెలుసా అని విద్యార్థులనుఅడిగారు వారిలో ఎస్ ఆర్. రంగనాథన్ గ్రంథాలయశాస్త్ర పితామహులుగారిగురించిచెప్తూ మనరాష్ట్రంఒక్కటేకాదు ప్రపంచమంతటాగర్వించదగ్గ వ్యక్తిఆయనఆయనను తమిళనాడురాష్ట్రంఅంతట గురువుగాభావిస్తారు. అటువంటివ్యక్తులనుఈరోజు మేముస్మరించుకోవడం ఎంతో అదృష్టంగాభావిస్తున్నాను అంటూసభాకార్యక్రమం ఘనంగాముగి%శీ%చారు. కార్యక్రమంలో వి టి. సందీప్ కుమార్ అసిస్టెంట్ లైబ్రేరియన్, బి రమేష్, ఎండీ అస్లామ్ పాషా, కె.నాగ రోజామణి, బివిఎన్. లక్ష్మీ,పాఠకులుతదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నాయక జన్మదిన వేడుకలు


### నియోజకవర్గం లో సేవా కార్యక్రమాలు అమలు



నరసాపురం ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ పుట్టినరోజు సందర్భంగా, నరసాపురం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఈరోజు కేక్ కటింగ్ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడాయి. నరసాపురంలోని కళ్యాణి గ్రామీణ మానసిక దివ్యాంగుల పాఠశాల, లెప్రోసి కాలనీ, నరసాపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, అంబేద్కర్ సెంటర్, మొగల్తూరు సొసైటీ, మొగల్తూరులోని SR పెట్రోల్ బంక్, ముత్యాలపల్లి, కాళీపట్నం ఈస్ట్, పేరుపాలెం, తూర్పు తాళ్లు మరియు ఎల్ బి చర్ల ప్రాంతాల్లో స్థానిక ప్రజలతో కలిసి ఈ వేడుకలు ఆనందభరితంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలలో బొమ్మిడి సునీల్ పాల్గొని, నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలతో కలిసి ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కోటిపల్లి వెంకటేశ్వరరావు, ఆకన చంద్రశేఖర్, వలవల నాని,కొల్లాటి గోపి, నిప్పులేటి తారక రామారావు, బందెల రవీంద్ర , బందేల భారతి, దేశినీడి గంగాధర్, వాతాడి కనకరాజు, పోలిశెట్టి సాంబ, పోలిశెట్టి నలిని, అంబటి అరుణ,తోట అరుణ, పెమ్మాడి కిరణ్, గ్రంధి నాని, గన్నబత్తుల దుర్గాప్రసాద్, నల్లి బుల్లి రాజు, పెమ్మడి సుధాకర్, మద్దాల రాజా నాయుడు ఆచంట ఆనంద్ , ఓలేటి దేవి, వాటాల రామారావు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## హర హర మహాదేవ!



పెనుగొండ, నవంబర్ 17 ప్రభాతవార్త: కార్తీక సోమవారం సందర్భంగా, శ్రీ వాసవి శాంతిధాం క్షేత్రంలోని శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగేశ్వర సహిత నగరేశ్వర మందిరం లో భక్తుల కోసం విశేష అలంకారంతో దివ్యదర్శనం ఏర్పాటు చేయబడింది. ఈ మహా పర్వదినం సందర్భంగా ఆలయం సువర్ణకాంతి, పుష్పాల అలంకారాలు, దీపాల వెలుగుతో మాంత్రిక వాతావరణంలో మునిగింది. ప్రారంభం నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆలయంలోని ప్రధాన దేవాలయం మరియు జ్యోతిర్లింగేశ్వర స్వామి సమేత నగరేశ్వరస్వామి విగ్రహాలు భక్తులకి కనువిందుగా ఉన్నాయి. భక్తులు ఈ పవిత్ర సందర్భంలో ప్రార్థనలు చేసి శాంతి, ఆనందం, ఆరోగ్యం కోసం దివ్య క్షేమాన్ని పొందే అవకాశం పొందారు. అంతేకాక, ఆలయం నిర్వాహకులు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన దీపాల ప్రదర్శన, పుష్పాల అలంకారం, సాంప్రదాయ సంగీత కార్యక్రమాలు మరియు భక్తిగీతాలతో ఈ ఉత్సవాన్ని మరింత వైభవంగా మార్చారు. భక్తులు, స్థానికులు, మరియు పర్యటకులు ఈ కార్యక్రమంలో భాగంగా ఉన్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు సాయంకాలం వరకు ఆలయాన్ని సందర్శించి, కార్తీక సోమవారపు పవిత్రతను అనుభవించారు. ఈ సందర్భంగా స్థానిక పంచాయతీ, ఆలయ కమిటీ సభ్యులు భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్టు తెలిసింది.

## ఎమ్మెల్యే పితాని చేతుల మీదుగా

### ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం,

పెనుమంట్ర-ప్రభాతవార్త,: మండలంలోని ఓడూరు రైతు సేవ కేంద్రం వద్ద ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ఖరీఫ్-2025 సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన వరికి మద్దతు ధర సాధారణ రకానికి బస్తాకు రూ. 1777 ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. అలాగే ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను అనుగుణంగా తేమశాతం 17% మించకుండా ఉన్నటువంటి ధాన్యాన్ని రైతులు రైతు సేవా కేంద్రాల వద్ద అమ్ముకోవాలని తెలిపారు. రైతులు ధాన్యం తూకం చూసేటప్పుడు 40 కేజీల 600 గ్రాములు తూకం తూయాలని రైతులకు తెలియజేశారు. అలాగే మండలంలోని 28,989 మెట్రిక్ టన్నులు ధాన్యము లక్ష్యం మరియు గోనె సంచులు 7,24,725 అవసరంగా నిర్దేశించడం జరిగిందన్నారు. అయితే అన్ని రైతు సేవా కేంద్రాల వద్ద రైతులకు గోనె సంచులు ఇప్పటికే అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. గోనెసంచులు గురించి రైతులకు ఏ విధమైనటువంటి ఇబ్బంది కలగకుండా ఉంటుందని తెలియజేశారు. రైతులు సమస్యలను గురించి పితాని మాట్లాడుతూ పి ఆర్ 126 అనే రకాన్ని రాబోయే దాల్వాలో రైతులు సాగు చేసుకో వచ్చునని రైతులకు హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు మరియు సొసైటీ అధ్యక్షులు మరియు మెంబర్లు మరియు మండల తాసిల్దార్ జి రవికుమార్ ఎంపీడీవో కృష్ణమూర్తి మండల వ్యవసాయ అధికారిని మరియు నీటి సంఘాల చైర్మన్ మరియు సభ్యులు, రైతు నాయకులు రైతులు, కౌలు రైతులు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



నరసాపురం శాఖ గ్రంథాలయంలో మంగళవారం జరిగిన కవి సమ్మేళనం లో పాల్గొన్న కవులు రచయితలు సామాజిక కార్యకర్తలు.
ప్రభాతవార్త నరసాపురం



## ఇది ప్రజాస్వామ్యంపై దాడి,జెడ్పీటీసీ కర్రి గౌరీ సుభాషిణి



పెనుమంట్ర-ప్రభాతవార్త : హిందూపురం వైఎస్సార్ సీపీ కార్యాలయంపై టీడీపీ నాయకులు చేసిన దాడిని ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా పెనుమంట్ర జెడ్పీటీసీ కర్రి గౌరీ సుభాషిణి అభివర్ణించారు. సోమవారం మార్టేరులో ఆమె మాట్లాడుతూ ప్రస్తుత కూటమి పాలనను, గత వైసీపీ పాలనను బేరీజు వేసుకున్న ప్రజలు తిరిగి తమ పార్టీ వైపు మొగ్గు చూపడం అధికారపార్టీ సహించలేక పోతుందన్నారు. అందుకే భౌతిక దాడులకు తెగబడుతూ ప్రతిపక్షపార్టీ నాయకులను భయపెట్టాలని చూస్తోందని చెప్పారు. బాలకృష్ణ అనుచరులే ఈ దాడి చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో ప్రజాస్వామ్య విలువలు ఎంత పతనం అయ్యాయో తెలిపేందుకు ఈ ఘటన ఒక నిదర్శనమని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలకు భయపడేది లేదని, ప్రభుత్వం చేస్తున్న అక్రమాలపై ప్రజల తరపున పోరాడతామని స్పష్టం చేశారు. అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదన్నారు. అధికారం చేతిలో ఉందన్న అహంకారంతో వ్యవస్థలను అడ్డుపెట్టుకుని ఇలాంటి దాడులకు పాల్పడితే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఇలాంటి వాటిని ప్రోత్సహించే చంద్రబాబుకు సువరిపాలన, ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. పార్టీ శ్రేణులు ధైర్యంగా పోరాడాలని, రానున్న ఎన్నికల్లో ప్రజలు తిరిగి జగన్ మోహన్ రెడ్డికి పట్టం కడతారని పిలుపునిచ్చారు.


## గ్రంథాలయంలో "వక్తృత్వ పోటీలు"



పెనుమంట్ర-ప్రభాతవార్త : మండలంలోని మార్టేరు శాఖా గ్రంథాలయంలో 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల భాగంగా మంగళవారం "వక్తృత్వ పోటీలు(అంశం:- "విద్యార్థులపై సోషల్ మీడియం ప్రభావం" ( మరియు కవిసమ్మేళనం, సెమినార్ లు, రచయితల సందేశాలు,"నిర్వహించడం జరిగిందని గ్రంథ పాలకుడు పిటి శివకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గుడిమెట్ల రామారెడ్డి, మానవత పెనుమంట్ర మండల అధ్యక్షులు శిరం విశ్వనాథం, మానవత ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా కన్వీనర్ కొత్త సత్యనారాయణమూర్తి, విశ్రాంత ఇంగ్లీషు టీచర్ పడాల సువర్ణ గౌరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

వార్త
విలేకరులు కావలెను
వార్త తెలుగున దిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.
ఏలూరు జిల్లా... జంగారెడ్డిగూడెం, జంగారెడ్డిగూడెం రూరల్, ఏలూరు, ద్వారకాతిరుమల, కామవరపుకోట, టి.నర్సాపురం, చింతలపూడి, పెదవేగి, పోలవరం, కొయ్యలగూడెం
పశ్చిమ గోదావరి జిల్లా... ఆకివీడు, గణపవరం, నిడమర్రు, ఆచంట, పాలకొల్లు, వీరవాసరం, యలమంచిలి, పెనుగొండ
ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది ఫోన్ నెంబర్ కు సంప్రదించవలెను..
ఫోన్: 9704502377

## అయ్యప్ప మహా పడిపూజ



అత్తిలి -నవంబర్ 17 (ప్రభాతభార్త): అత్తిలి మండలం ఈడూరు గ్రామంలో గల అయ్యప్ప దీక్ష మందిరంలో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం గురుస్వామి వాడపల్లి శేఖరాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం ఏనుగు అంబారీ తో పేటతుళ్ల ఊరేగింపు ఉత్సవం నిర్వహించారు. సాయంత్రం మహా పడిపూజ కార్యక్రమం జరిగింది. తణుకు శాసనసభ్యుడు ఆరిమిల్లి రాధాకృష్ణ ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుండి 40 మంది గురు స్వాములు ఈ పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆదర్శవంతంగా...!

### కొవ్వూరి వారి షష్టిపూర్తి మహోత్సవం,



పెనుమంట్ర-ప్రభాతవార్త : కన్న తల్లిదండ్రులను పట్టించుకోని నేటి ఆధునిక యుగంలో వెలగలేరు గ్రామానికి చెందిన కొవ్వూరి వెంకటేశ్వర్ రెడ్డి శ్రీమతి వెంకట రామచంద్ర కళ షష్టిపూర్తి మహోత్సవం తన కుమార్తె అల్లుడు హైదరాబాదులో ఉంటున్న ద్వారంపూడి సాయి శంకర్ రెడ్డి శ్రీమతి వంశీ ప్రియ ఘనంగా జరిగి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా "ప్రభాతవార్తతో" కుమార్తె వంశీ ప్రియ మాట్లాడుతూ "మా నాన్నగారు మాకోసం ఎంతో కష్టపడ్డారు. ఎన్నో బాధలు" అనుభవించారు. మమ్మల్ని ఈరోజు ఈ స్థాయికి తీసుకుని వచ్చారు. ప్రస్తుతం మేము హైదరాబాద్ లో సాఫ్ట్ వేర్ లో స్థిర పడ్డాం. అందుకు మా నాన్నగారి కారణం. అందుకే ప్రతి ఒక్కరూ కన్న తల్లిదండ్రులను ఒక స్టేజికి వచ్చాక తమ పిల్లలు వలె చూసుకోవాలని ఆమె అన్నారు. వెలగలేరు తన స్వగృహం దగ్గర ఘనంగా షష్టిపూర్తి మహోత్సవం జరిపారు. అందులో భాగంగా విగ్నేశ్వర పూజ, సత్యనారాయణ స్వామి వ్రతం, మండపరాధన, లక్ష్మి నారాయణ హోమం, నవగ్రహ హోమం, అభ్యం,గన స్నానం, పాదపూజా, మంగళహారతి, ఆశీర్వచనం, ఇవ్వటం జరిగింది. కార్తీక మాసం ఆఖరి సోమవారం తాంబూలం తో పాటు చక్కని కార్తీక్ భోజనాలు పెట్టుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పిల్లలు తల్లిదండ్రులు షష్టి పూర్తి మహోత్సవాలు జరపడం వల్ల ఆ కుటుంబంలో బంధాలు అనుబంధాలు బలపడి ఉంటాయి.

## వీఆర్ఏల యాక్షన్ కమిటీ



అత్తిలి- నవంబర్ 17 ( ప్రభాత వార్త): తాడేపల్లిగూడెం డివిజన్ లో గల వీఆర్ఏల మండల అధ్యక్షు లు కార్యదర్శులతో సమావేశం అత్తిలి లో లంకపల్లి శ్రీకాంత్ అధ్యక్షతన నిర్వహించారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆరు సంఘాలతో ఒకే జేఏసీగా యాక్షన్ కమిటీ గా ఏర్పాటు చేసినట్లు వీఆర్ఏల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బి.వి.ఏ.వి. పందు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జేఏసీ యాక్షన్ కమిటీ కార్యదర్శి బి గణేశ్వరరావు పాల్గొన్నారు. డిసెంబర్ 16 న సిసీఎల్ ఏ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సమావేశం నిర్ణయించింది.. సంఘ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బి.వి.ఏ.వి. పందు,జిల్లా కార్యదర్శి మోటూ మోషే, జిల్లా గౌరవ అధ్యక్షులు వెరిచెర్ల వెంకట్రావు, అత్తిలి మండల అధ్యక్షుడు లంకపల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు.

**తాడేపల్లిగూడెం డివిజన్ అధ్యక్షుడుగా లంకపల్లి శ్రీకాంత్**

అత్తిలి మండలం వీఆర్ఏల అత్యవసర సమావేశం తాడేపల్లిగూడెం డివిజన్ అధ్యక్షుడిగా లంకపల్లి శ్రీకాంత్ ను ఎన్నుకున్నారు. ఐదు మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, మండలంలో ఉన్న వీఆర్ఏలు పాల్గొన్నారు.జిల్లా వీఆర్ఏ అధ్యక్షులు బుంగా గణేష్, జిల్లా సెక్రెటరీ ముటూరి మోషే,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బి. వి. ఏ.వి.పందు, కార్యవర్గ సభ్యులు సుబ్బయ్య, బుల్లబ్బాయి,బాలయ్య, జాన్ మోషే, వెంకట్రావు,నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

## ఆధార్ నమోదుకు ప్రత్యేక శిబిరాలు

అత్తిలి /గణపవరం -నవంబర్ 17 (ప్రభాతవార్త ):గణపవరం మండలంలో 17 నుండి 26 వరకు ఆధార్ నమోదు ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో ఆర్.బేబీ శ్రీలక్ష్మి తెలిపారు. ఐదు నుండి ఏడు సంవత్సరాల లోపు పిల్లల ఆధార్ నమోదు తో పాటు, 15 నుండి 17 సంవత్సరాల లోపు పిల్లల ఆధార్ నవీనీకరణ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. 17 నుండి 26 వరకు గణపవరంలో గల వివిధ పాఠశాలల వద్ద ఈ కార్యక్రమంలో జరుగుతుందని తెలిపారు. 17న సరి పల్లి గ్రామంలోని, 17, 18 తేదీలలో సిహెచ్ అగ్రహారం, కాశిపాడు గ్రామాలలోనూ, 18న సరి పల్లి గ్రామంలో, 19, 20 తేదీలలో పిప్పర గ్రామంలోని, 20 న జల్లికొమ్మర, వెలగలేరు గ్రామాల్లోనూ, 21,22 తేదీలలో వరదరాజపురం, కొత్తపల్లి, కేశవరం గ్రామాలలో ఆధార్ నమోదు జరుగుతుందన్నారు. 22న అర్ధవరం గ్రామంలో, 24 న జల్లికొమ్మర,అప్పన్న పేట, గ్రామంలోనూ, 24,25 తేదీలలో ఎస్ కొందేపాడు,ముప్పర్తిపాడు,వెంకట్రాజపురం, మొయ్యరు గ్రామాల్లోని, 25న ఏ గోపవరం, ముగ్గళ్ల గ్రామాల్లోని, 26న డీకే వల్లి, కోమర్రు, వల్లూరు,వీరేశ్వరపురం, వాకపల్లి గ్రామాల్లో నమోదు కార్యక్రమాలు జరుగుతాయని ఎంపిడిఓ తెలిపారు.

## కారుమూరీ... డైవర్షన్ పాలిటిక్స్ మానుకో

### తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ధ్వజం



తణుకు, నవంబర్ 17(ప్రభాత వార్త): మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు డైవర్షన్ పాలిటిక్స్ మానుకోవాలని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ హితవు పలికారు. తణుకు మండలం ముద్దాపురం గ్రామంలో హత్యకు గురైన నాగ హారిక కేసు విషయంలో సమాధానం చెప్పలేని కారుమూరి ఇప్పుడు ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. సోమవారం తణుకు కూటమి కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 2022 నవంబర్ 12న హత్యకు గురైన నాగ హారిక కేసు విషయంలో అప్పటి పోలీసులపై ఒత్తిడి తీసుకురావడంతోనే కేసును పక్కదో పట్టించాలని గుర్తు చేశారు. మృతురాలు నాగ హారిక తండ్రి ముళ్ళపూడి శ్రీను సవతి తల్లి ముళ్ళపూడి రూప కలిసి హత్య చేశారని ఆరోపణలు వెలువెత్తినప్పటికీ అప్పటి మంత్రిగా ఉన్న కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఈ కేసును పక్కదో పట్టించారని చెప్పారు కేవలం. ఈ కేసులో ప్రధాన నిందితురాలుగా ఉన్న రూప అప్పట్లో వైసిపి తణుకు మండలం మహిళా అధ్యక్షురాలుగా ఉండడంతోనే అప్పట్లో నాగ హారిక కు అన్యాయం చేసారని చెప్పారు. ఈ కేసులో అప్పటి మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, పోలీసులు పెద్ద ఎత్తున ముడుపులు తీసుకున్నారని మృతురాలి మేనమామ, అమ్మమ్మ, తాతయ్యలు ఆరోపిస్తున్నారని చెప్పారు. అప్పట్లోనే పోస్టుమార్టం రిపోర్టులో తలభాగం పగిలి పెట్రోలు పోసి నిప్పు అంటించారని నివేదిక వచ్చినప్పటికీ అధికార పార్టీ ఒత్తిళ్ళతో పోలీసులు బయట పెట్టలేదని చెప్పారు. ఈ అంశాన్ని పక్కదోవ పట్టించేందుకు ఇప్పుడు ముసలి కన్నీరు కారుస్తున్న మాజీ మంత్రి కారుమూరి లేహం ఫుడ్ ప్రొడక్ట్స్ కర్మగారంపై ఉద్యమం చేస్తానంటూ ప్రగల్బాలు పలకడం హాస్యాస్పదంగా ఉందని చెప్పారు. నాగ హారిక కేసు వెలుగులోకి వచ్చిన తర్వాత హైదరాబాదు పారిపోయిన మాజీ మంత్రి కారుమూరి తన జేబు సంస్థలైన మీడియా ప్రతినిధులను లేహం ఫుడ్స్ కర్మాగారం వద్దకు పంపించి హత్య కేసును పక్కదోవ పట్టించారని ఆరోపించారు. ఇప్పుడు స్థానికులను తీసుకువచ్చి మీ వెంట నేనున్నానంటూ ఉద్యమం చేస్తానంటూ హామీలు గుప్పిస్తున్నారని ఎద్దేవా చేశారు. లేహం ఫుడ్స్ కర్మాగారం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థానికుల సమస్యను పరిష్కరించడానికి ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఈ అంశంలో వారికి ఎప్పుడూ తాను అండగా ఉంటానని ఎమ్మెల్యే రాధాకృష్ణ చెప్పారు. ఇప్పటికైనా మాజీ మంత్రి కారుమూరి స్పందించి నాగ హారిక మేనమామ, అమ్మమ్మ, తాతయ్యలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## పెనుగొండలో దొంగరావిపాలెం రేషన్ బియ్యం పట్టివేత

పెనుగొండ, నవంబర్ 17 ప్రభాత వార్త: పెనుగొండ జిల్లా దొంగరావిపాలెం వద్ద న్ హ 216ఏ రహదారిలో విజిలెన్స్ డిపార్ట్మెంట్ సిబ్బంది పెద్ద ఘన విజయం సాధించారు. పెరవలి వైపు నుండి రావులపాలెం వైపు వెళ్తున్న ఏ పి -05-టీల్ -0589 బోలేరో వాహనాన్ని తనిఖీ చేసినప్పుడు, వాహనంలో అక్రమంగా రేషన్ బియ్యం ఉండటం గుర్తించబడింది. వాహనంలో 50 కేజీల బస్తాల్లో 58 బస్తాలు, మొత్తం 2900 కేజీలు, విలువ 1,16,000/- రూపాయలు స్వాధీనం చేయబడింది. సివిల్ సప్లయ్ రెవెన్యూ ఇన్స్పెక్టర్, పెనుగొండ మండలం ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పెనుగొండ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయబడింది. ముద్దాయిల వివరాలు: 1. కందక మణికంఠ, పాలకొల్లు2. ఉన్నమట్ల మణికంఠ, నరసిపూడి గ్రామం, ఆలమూరు మండలం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా3. బోలేరో డ్రైవర్ – మర్నా బాలాజీ, ఉల్లంపర్రు గ్రామం, పాలకొల్లు మండలం.వాహనం మరియు రేషన్ బియ్యం పై దర్యాప్తు కొనసాగుతోంది, అలాగే ఇతర సంబంధిత అక్రమ కార్యకలాపాలను గుర్తించడం కోసం అధికారులు పరిశీలిస్తున్నారు.

## దేశంలో తొలిసారి లూప్ లైన్‌లో

లభించిందని శ్రీనివాస వర్మ సంతోషం వ్యక్తం చేశారు. ?విశాఖ స్టీల్ ప్లాంట్ ను లాభాల బాట పట్టించేందుకు కేంద్రం నుండి 11,500 కోట్ల భారీ ప్యాకేజీ సాధించడం జరిగింది. ఇప్పుడు కొత్తగా ?ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా: అనకాపల్లి జిల్లా ముతుకూరు వద్ద సుమారు రూ. 1.4 లక్షల కోట్ల భారీ పెట్టుబడితో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది అని, విజయనగరం జిల్లా గుర్ల మండలం, కెల్ల గ్రామంలో రూ. 8,570.50 కోట్ల వ్యయంతో గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్‌ను నిర్మించేందుకు ముందుకు రావడం శుభపరిణామం అన్నారు. ?ఈ ప్లాంట్ల ఏర్పాటు రాష్ట్ర అభివృద్ధికి, ఉపాధి పెంచేందుకు దోహదపడుతుందని మంత్రి పేర్కొన్నారు. దేశ జిడిపిలో ఉక్కు ఉత్పత్తి కీలకంగా వ్యవహరిస్తుందని, ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో ఉక్కు ఉత్పత్తి సామర్థ్యం పెంచేందుకు అధిక ప్రాధాన్య ఇస్తున్నారని ఆయన తెలిపారు విశాఖపట్నం త్వరలో డేటా సెంటర్‌లకు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీస్‌కు కేంద్రంగా రూపుదిద్దుకోనుందని మంత్రి శ్రీనివాస వర్మ తెలిపారు. మొత్తం రూ. 3.53 లక్షల కోట్లు రూపాయల పెట్టుబడులతో ప్రముఖ కంపెనీలు డేటా సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గూగుల్ డేటా సెంటర్ పెట్టుబడి ?1.33 లక్షల కోట్లు, రిలయన్స్ 1000 మెగావాట్ల అధునాతన డేటా సెంటర్ ? 1.10 లక్షల కోట్లు, బ్రూక్‌ఫీల్డ్ 1000 మెగావాట్ల డేటా సెంటర్ ? 1.10 లక్షల కోట్ల భారీ పెట్టుబడితో నెలకొల్పనున్నారు అని ఆయన అన్నారు. ?ఈ పెట్టుబడులు ఆంధ్రప్రదేశ్‌లో టెక్నాలజీ, పునరుత్పాదక శక్తి రంగాలలో గణనీయమైన వృద్ధికి దోహదపడతాయి శ్రీనివాస వర్మ అన్నారు.

## వృద్ధులను ప్రేమగా చూడండి

తిరిగి తల్లిదండ్రులకు చెందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అవసరమైతే ఆ బాధ్యతలను న్యాయ సేవాధికార సంస్థలు తీసుకుంటాయని, అటువంటి సమస్యలు ఉన్నవారు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవచ్చని తెలిపారు. అవసరమైన వారికి ఉచిత న్యాయవాదిని నియమించి వారి యొక్క కేసులను ముందుకు తీసుకువెళ్ళి, వారిని అన్ని విధాలుగా ఆదుకోవడం జరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు, ప్రేమాలయం గౌరవాధ్యక్షులు టి.వి.ఆర్.గురూజీ, ప్రెసిడెంటు టి.సుబ్బారావు, సెక్రటరీ రాంబాబు, వైస్ ప్రెసిడెంటు యం.యన్.వి.మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. తదనంతరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు స్థానిక ప్రత్తెబాద నందు ఉన్న పట్టణ నిరాశ్రయుల వృద్ధుల ఆశ్రమం నందు వయో వృద్ధుల చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించి, చట్టాలపై అవగాహన కలిగించారు. సంక్షేమ పథకాలు పొందటంలో కాని మరి ఏ ఇతర సమస్య ఎదురైనను జిల్లా న్యాయ సేవాధికార సంస్థల సంప్రదించ వచ్చుని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ అడ్వకేట్ పి.వెంకటేశ్వరరావు, తుమ్మలపల్లి స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజరు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## పెనుగొండలో వాటర్ లీకేజ్ సమస్య పరిష్కారం



పెనుగొండ, నవంబర్ 17 ప్రభాతవార్త: పెనుగొండ మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో మెయిన్ వాటర్ లైన్‌లో ఏర్పడిన లీకేజ్ కారణంగా గత నాలుగు రోజులుగా నీటిలో మట్టి కలుస్తూ ప్రజలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. లీకేజీ స్థానం స్పష్టంగా గుర్తించేందుకు పంచాయతీ సిబ్బంది నాలుగు రోజుల పాటు నిరంతరం శ్రమించగా, ఈరోజు చివరకు సమస్యను గుర్తించి పూర్తిగా సరిచేశారు.లీకేజ్ కారణంగా ఈరోజు ఉదయం నుండి మెయిన్ రోడ్‌లోని డాక్టర్ కోటేశ్వరి దేవి గారి వీధి, స్టేట్ బ్యాంకు వీధి, శ్రీరామ్ నగర్, వెలమపేట, జేవిఎల్ నగర్ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా అంతరాయం ఏర్పడింది. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పంచాయతీ అధికారులు ముందుగానే సమాచారం అందించారు.పాత పైప్ పూర్తిగా దెబ్బతిన్నట్లు గుర్తించడంతో, సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు అక్కడ కొత్త పైపులైన్ అమర్చడం జరిగింది. మరమ్మతు పనులు పూర్తి కావడంతో నీటి సరఫరా తిరిగి సాధారణ స్థితికి వచ్చింది.గ్రామంలో శానిటేషన్ కార్యక్రమాలు కూడా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో పంచాయతీ పార్కులోని మొక్కలను పరిశీలించి వాటి పెరుగుదల, నీటిపారుదల, సంరక్షణపై అధికారులు సమీక్ష నిర్వహించారు. గ్రామ పరిశుభ్రత, పచ్చదనాన్ని మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటున్నట్లు శానిటేషన్ సిబ్బంది తెలిపారు. ఈ మొత్తం పనులు పెనుగొండ గ్రామ సర్పంచ్ నక్క శ్యామల సోనీ శాస్త్రి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించబడినట్లు పంచాయతీ పేర్కొంది. గ్రామ ప్రజలు సమస్యను త్వరితంగా పరిష్కరించిన సర్పంచ్ మరియు సిబ్బందిని అభినందించారు.

## సొసైటీ అధ్యక్షుడు నిప్పులేటి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు



మొగల్తూరు నవంబర్ 17 (ప్రభాతవార్త) పిఎసిసి సొసైటీ కార్యాలయం నందు ప్రభుత్వ విప్. మరియునరసాపురం శాసనసభ్యుడు బొమ్మిడి నాయకర్ పుట్టినరోజు వేడుకలు సొసైటీ చైర్మన్ నిప్పులేటి తారక రామారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయక సోదరుడు బొమ్మిడి సునీల్ ముఖ్య అతిథిగా హాజరై అభిమానులు సమక్షంలో కేకును కట్ చేసి వేడుక నిర్వహించారు. చైర్మన్ నిప్పులేటి తారక రామారావు మాట్లాడుతూ నరసాపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ప్రజలకు పార్టీకి చేస్తున్న విశేష సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు సీఈవో కొత్తపల్లి గోవిందరాజులు, కూటమి నాయకులు, జన సైనికులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కాలికేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు



మొగల్తూరు నవంబర్ 17 ( ప్రభాతవార్త) కాళీపట్నం పడమర గ్రామ పంచాయతీ పరిధి పల్లవ పాలెం లో వెలసి ఉన్న శ్రీ కాళికా సమేత కాలికేశ్వర స్వామి వారి ఆలయం నందు కార్తీక మాసం ఆఖరి సోమవారం స్వామివారికి ఆలయ అర్చకులు కొత్తలంక మహేష్ స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో భక్తులకు భారీ అఖండ అన్న సమారాధన నిర్వహించారు నిర్వహించారు , కాళీపట్నం పాతపాడు గొల్లపాలెం దారతిప్ప , నాగిడిపాలెం తదితర గ్రామాల నుండి భక్తుల పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని, అభిషేక ములు నిర్వహించి, నైవేద్యమును సమర్పించారు అనంతరం ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన అఖండ అన్న సమారాధన స్వీకరించారు. కమిటీ సభ్యులు భక్తులకు అసౌకర్యములు కలగకుండా దగ్గరుండి చూసుకున్నారు.


## మండల విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులుగా మన్మధరావు

### ప్రధాన కార్యదర్శిగా పురుషోత్తం



చాట్రాయి,నవంబర్17, ప్రభాతవార్త చాట్రాయి బూరుగు గూడెం గ్రామానికి చెందిన గ్రంథాల వరం గ్రామానికి చెందిన కోడూరు పురుషోత్తం ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన కార్యక్రమం అధ్యక్షులు బ్రహ్మశ్రీ అరిగే పిచ్చయ్య చారి, ప్రధాన అధ్యక్ష కార్యదర్శులను ఏకగ్రీవముగా ఎన్నిక మోహన్ రావు ఏకగ్రీవముగా ఎన్నుకున్నట్లు మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులుగా నాగమన్మధరావు, ప్రధాన కార్యదర్శిగా జనార్ధన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విశ్వబ్రాహ్మణ సంఘం ఘనంగా నిర్వహించగా నూజివీడు నియోజకవర్గ కార్యదర్శి బ్రహ్మశ్రీ బెజ్జంకి గంగాధర్ ఆధ్వర్యంలో చేశారు. అదే విధంగా కోశాధికారిగా పువ్వాడ తెలిపారు.ఈ కార్యక్రమానికి చాట్రాయి మండల గ్రామాల విశ్వబ్రాహ్మణ కుటుంబ సభ్యులు భారీగా తరలి వచ్చి నూతనంగా ఎన్నికైన వారిని అభినందించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మన్మధరావు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మల ఐక్యత కోసం తన వంతు కృషి చేస్తానని చెప్పారు. విశ్వ బ్రాహ్మణులు ఐక్యత ఉంటే ఎన్నో విజయాలను సాధించవచ్చు అని ఆయన అభిప్రాయపడ్డారు.

## జాతీయ స్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైన హీల్ విద్యార్థి



ఆగిరిపల్లి నవంబర్ 17 ప్రభాకర్: విజయనగరంలో గతవారంజరిగిన అండర్ 19 రాష్ట్ర ఖోఖో పోటీల్లో కృష్ణా జిల్లా జట్టు తృతీయ స్థానం సాధించడంతో, ఆ పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కె.కె.లక్ష్మీధర్ జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని హీల్ ప్రిన్సిపాల్ యార్లగడ్డ లతా చౌదరి తెలిపారు. 2026 జనవరిలో మధ్యప్రదేశ్ లోని జబల్పూర్ లో జరిగే జాతీయస్థాయి ఖో ఖో పోటీలకు లక్ష్మీధర్ ఆంధ్ర ప్రదేశ్ బృందానికి ప్రాతినిధ్యం వహిస్తాడని చెప్పారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమం లో హీల్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.కోనేరు సత్య ప్రసాద్,సీఈవో కూరపాటి అజయ్ కుమార్,వైస్ ప్రిన్సిపల్ ఎం.హరీష్,పీఈటీలు ఎస్. నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, జెట్లీ, మహిత, గోపి, టీచింగ్ మరియు భోధనేతర సిబ్బంది విద్యార్థిని అభినందించారు.

## చాట్రాయి మండలంలో కుక్కలు కోతులు సైర విహారం

### - పుష్కరకాలంగా ఆగచాట్లు
### - పట్టించుకోని పాలకులు అధికారులు



ప్రభాతవార్త చాట్రాయి : చాట్రాయి మండలంలో అనేక గ్రామాలలో ఊర కుక్కలు, కోతులు సైర్య విహారం చేయడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఇప్పటికే చాలా గ్రామాలలో కోతులు కుక్కల వలన గాయాలు పడిన వారి సంఖ్య వందల సంఖ్యలో ఉందని చిన్నపిల్లలు సైతం పాఠశాలకు వెళ్లే సమయంలో నానా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చాలామంది విద్యార్థులు కోతులకు కుక్కల వల్ల గాయాల పాలు అవుతున్నారని వీటిని తక్షణమే నివారించాలని పలువురు కోరుతున్నారు.పుష్కర కాలం నుండి కోతులతో పల రకాలుగా ఇబ్బందులు పడుతున్నప్పటికీ పాలకులు పట్టించుకోకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రమైన చాట్రాయిలో 1000 కి పైగా కోతులు ఉండగా దాదాపుగా మండలంలో అన్ని గ్రామాలలో 300 నుండి 500 వరకు కోతులు ఉన్నట్లు ప్రజలు తెలియజేస్తున్నారు. కోతులను కుక్కలను నివారించాలనిగత ప్రభుత్వం హయాంలో పలుమార్లు స్పందన కార్యక్రమంలో అర్జీలు సమర్పించినప్పటికీ స్పందించిన వారే కరువయ్యారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయాలలో కోతులను నివారిస్తామని నేతలు హామీ ఇవ్వటమే కానీ పట్టించుకున్న దాఖలాలు లేవని పలువురు ఆరోపిస్తున్నారు.ఇళ్ళవద్ద పడుతున్న ఇబ్బందులతో పాటు కోతులు పంట పొలాలకు సైతం చేరి పంటలను నాశనం చేస్తున్నాయని దీనివల్ల దిగుబడి గణనీయంగా తగ్గిపోతుంది అని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోతులు బెడద నుండి తట్టుకునేందుకు నిత్యం టపాసులు పేల్చుకుంటూ దీపావళి పండుగ జరుపుకోవాలని పరిస్థితి ఏర్పడిందని ప్రజలు వినిపిస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు దీనిపై దృష్టి సారించి కోతులను కుక్కలను నివారించాలని దీనికి సంబంధించి ప్రజలకు స్పష్టమైన హామీ ఇవ్వాలని పలువురు కోరుతున్నారు.



## చనుబండ లో గ్రంథాలయ వారోత్సవాలు - విద్యార్థులకు వక్తృత్వ పోటీలు



చాట్రాయి, నవంబర్ 17, ప్రభాతవార్త చాట్రాయి మండలం,చనుబండ శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా సోమవారం స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు వక్తృత్వ పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా పి. శ్రీనివాసరావు సిధార్థ హై స్కూల్ కరస్పాండంట్ మరియు ఉపాధ్యాయులు వి.రవికుమార్ మరియు ఎన్. మోహిని వ్యవహరించారు. సీనియర్స్ మరియు జూనియర్స్ విభాగానికి వారికి ఇష్టమైన స్వాతంత్ర్య సమర యోధుల జీవిత చరిత్ర అనే అంశం మీద డిబేట్ పోటీలను నిర్వహించారు.సబ్ జూనియర్స్ విభాగానికి కథలు చెప్పడం, పద్యాలు చెప్పడం, జాతీయ గీతాలు పాడడం వంటి పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సిధార్థ స్కూల్, మెయిన్ ఎంపీపీ, మరియు చనుబండ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రంధాలయాదికారి కె. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రేషన్ బియ్యం విక్రయంపై ఇరువురిపై కేసు

అత్తిలి -నవంబర్ 17 ( ప్రభాతవార్త )అత్తిలి పాలూరు రోడ్డులో జవ్వాది ఉమా కు చెందిన నాలుగు షాపులు ఉన్న రేకు షెడ్డులో గల ఒక షాపులో నిలువ ఉంచిన 5 వేల కేజీల పిడిఎఫ్ బియ్యాన్ని విక్రయిస్తున్న ఇర్రి గౌరీ శంకర్ పై కేసు నమోదు చేసినట్లు ఇరగవరం ఎస్. ఐ.జానా సతీష్ తెలిపారు. బియ్యాన్ని కొంటున్న ఆలమూరు కి చెందిన గుడిమెట్ల నాగేంద్ర రెడ్డి అవి కూడా అతడే డిప్యూటీ తాసిల్దార్ ఎం మురళీమోహన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఏలూరు విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ వారికి వచ్చిన ఫిర్యాదు మేరకు తనిఖీచేసినట్లు ఎస్సై తెలిపారు.

# రైతులకు గుడ్‌న్యూస్

## 19న 'అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్' నిధులు

- అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అన్నదాత సుఖీభవ పథకం అమలయ్యేలా చర్యలు చేపట్టండి
- అధికారులను ఆదేశించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి, డైరెక్టర్, అన్ని జిల్లాల జేడీలతో మంత్రి సమీక్ష
- రైతులు అర్హత వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశం కల్పించాలని ఆదేశం



టెక్కలి (శ్రీకాకుళం జిల్లా), నవంబరు 17 ప్రభాతవార్త: అన్నదాత సుఖీభవ పథకాన్ని ఈ నెల 19న రెండో విడత నిధులు జమ చేయనున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం టెక్కలి నియోజకవర్గంలోని నిమ్మాడ క్యాంప్ కార్యాలయం నుంచి రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి, డైరెక్టర్, 26 జిల్లాల జేడీలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పలు సూచనలను అధికారులకు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ నిధులు అదేరోజు విడుదల చేయనున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వాటా కలిపి రైతుల ఖాతాల్లో జమ చేయనున్న నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాతో కలిపి మొత్తం రూ.7వేలు అందించనున్నామని తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి రైతుకూ అన్నదాత సుఖీభవ పథకం లబ్ధి అందాలని, రైతులకు చేయూతనివ్వడం భారం కాదు బాధ్యత అని గుర్తెరగాలని అన్నారు. అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం రెండో విడత అమలు కార్యక్రమం పండుగ వాతావరణంలో జరగాలని అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ నెల 19న వైయస్సార్ జిల్లా కమలాపురం నియోజకవర్గంలో అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి రైతుల ఖాతాల్లో నగదు జమ చేసేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అవసరమైన చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. ఎన్‌పిసీఏలో ఇన్ యాక్టివ్‌గా ఉన్న ఖాతాలను యాక్టివేట్ చేయాలని క్షేత్ర స్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు సన్వయం చేసుకుని పర్యవేక్షణ చేసి వాటిని సరిచేయాలని సూచించారు. అర్హులైన రైతులు చనిపోయిన పక్షంలో వారి వారసులకు డెత్ మ్యూటేషన్ చేసి ఈ పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్నదాత సుఖీభవ పథకం అర్హత ఉన్నవారు ఆన్లైన్లో రైతులు నమోదు చేసుకునే విధానాన్ని సులభతరం చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం కింద రెండో విడత 46,62,904 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుందని అధికారులు మంత్రికి వివరించారు. అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం కింద రూ.3077.77 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయనున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిధులు విడుదల చేయనున్నాయని చెప్పారు. ఈ పథకంపై సందేహాల నివృత్తి కోసం టోల్‌ఫ్రీ నంబరును అందుబాటులో ఉంచాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. అన్నదాత సుఖీభవ అందుకునే రైతుల సెల్‌ఫోన్లకు ఒక రోజు ముందే సందేశాలు వెళ్లాలి. రైతులు తమ ఖాతాలను యాక్టివేట్ చేసుకునేలా వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. తొలి విడతలో జమ కానివి రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులు పరిశీలించి అర్హత ఉన్న వారికి అన్నదాత సుఖీభవ పథకం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా పండగ వాతావరణంలో జరగాలని అధికారులకు సూచించారు. వెబ్‌ల్యాండ్‌లో నమెదు కానివి, అర్హత ఉన్నవారికి అందలేదని రైతుల నుంచి వస్తున్న ఫిర్యాదులు పరిశీలించి అర్హత ఉన్న రైతులకు పథకం అందేలాచర్యలు తీసుకోవాలని సూచించారు. కింది స్థాయి సిబ్బంది గ్రామాల్లో పర్యటించి రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.

## నవ్యాంధ్రకు నూతన శకం

### సిఐఐ సదస్సు విజయవంతం

### ఫలించిన సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కృషి: మంత్రి అచ్చెన్నాయుడు

సచివాలయం, నవంబరు 17 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల దిశను మార్చే చారిత్రాత్మక వేదికగా విజయవంతంగా పూర్తైన విశాఖ సిఐఐ సమ్మిట్‌ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అభివర్ణించారు. నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి వర్యులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడుల హబ్‌గా మార్చాలన్న లక్ష్యంతో ముఖ్య మంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ చేపట్టిన వ్యూహాత్మక కృషికి ఈ సదస్సు ప్రత్యక్ష ఫలితమని తెలిపారు. గత ఐదేళ్లలో విధ్వంసకర విధానాలతో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన ప్రధాన కంపెనీలు కూడా, కొత్త ప్రభుత్వంలోని స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పద్ధతులకు ఆకర్షితులై తిరిగి ఆంధ్రప్రదేశ్ వైపు మళ్లిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. రెండు రోజుల్లోనే భారీ ఎత్తున పెట్టుబడులు రావడం, 613 ఒప్పందాల ద్వారా రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 16 లక్షలకుపైగా ఉద్యోగాలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై పెట్టుబడిదారుల విశ్వాసాన్ని చాటుతున్నాయని అన్నారు. సదస్సు మొదలుకాకముందే రూ.3.65 లక్షల కోట్ల కొత్త పెట్టుబడులు రావడం, 35 కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకోవడం రాష్ట్రంపై పెరుగుతున్న నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. తొలి రోజు ఒక్కరోజే రూ.8.26 లక్షల కోట్ల భారీ ఒప్పందాలు నమోదవడం చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి మళ్లీ ట్రాక్ పైకి వచ్చిందని అచ్చెన్నాయుడు అన్నారు. పెట్టుబడులు ఒకే ప్రాంతంలో కేంద్రీకృతం కాకుండా రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్రలలో సమానంగా విస్తరించేలా ప్రభుత్వం పనిచేస్తోందని వెల్లడించారు. పవర్, డ్రోన్స్, రీన్యూవబుల్ ఎనర్జీ, టెక్స్‌టైల్స్ రంగాల్లో రాయలసీమ వేగంగా ఎదుగుతుండగా, కోస్తాంధ్రలో క్వాంటం, ఆక్వా, పెట్రో, పోర్ట్ ఆధారిత పరిశ్రమలు, ఉత్తరాంధ్రలో డేటా టెక్, ఐటి, ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్ రంగాలలో ఘన అభివృద్ధి జరుగుతోందన్నారు. ప్రతి జిల్లాకు ప్రాధాన్యం, ప్రతి నియోజక వర్గానికి ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు ఇవే నిజమైన వికేంద్రీకరణ లక్ష్యాలని మంత్రి స్పష్టం చేశారు. "సదస్సు విశాఖలో జరిగినా.. పెట్టుబడులు మాత్రం యావత్ రాష్ట్రాన్ని కవర్ చేశాయి. ఈ పెట్టుబడుల సునామీతో ఆంధ్రప్రదేశ్ మళ్లీ భారత దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా నిలుస్తుంది," అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.



# ఎంతమంది రోగులకు చికిత్స అందిస్తున్నారు?

## ఆస్పత్రుల పనితీరుపై సచివాలయంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ సమీక్ష

సచివాలయం, నవంబరు 17 ప్రభాతవార్త: వైద్యులు ప్రతిరోజూ ఎంతమంది రోగులకు వైద్యం అందిస్తున్నారో పరిశీలించి మదింపుచేయాలని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఉన్నతాధికారుల్ని ఆదేశించారు. రోగులకు సేవలు అందించడంలో బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే వైద్యులు, ఇతర పారా మెడికల్ సిబ్బంది విషయంలో క్రమశిక్షణ చర్యలు తీసుకోవడంలో వెనుకాడవద్దని స్పష్టంచేశారు. రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ ఆస ్పత్రుల్లో వైద్యులు ఉండడంలేదని తన దృష్టికి నిత్యం వస్తున్నట్లు తెలిపారు. వైద్యులు ప్రతిరోజు విధుల నిర్వహణలో భాగంగా ఎంతమంది రోగులను ఓపి చూస్తున్నారో గమనించి నివేదికలు అందజేయాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో స్ఫూర్తిగా నిలిచే వైద్యులు, ఇతర సిబ్బందిని నెలవారీగా గుర్తించి ప్రోత్సహించాలన్నారు. ముఖ ఆధారిత విదానం అమలు చేసు ్తండగా కొందరు తప్పుడు పద్దతులు అనుసరించి విధులకు దూరంగా ఉంటున్నారన్నారు. సంజాయిషీ నోటీసులు జారీచేస్తున్నా ఇంకా మారు ్ప కనిపించడం లేదన్నారు. బాగా పనిచేసే వారిని గుర్తిస్తూ, పని చేయని వారిపై చర్యలు తీసుకోవడంలో ఉపేక్షించకూడదని స్పష్టం చేశారు. బోధనాసుపత్రుల్లో పనిచేసే అడ్మినిస్ట్రేటర్ల పనితీరు సంతృప్తికరంగా లేదని మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. వీరి రోజువారి పనితీరును కూడా పరిశీలించాలన్నారు. వైద్యులుగా పనిచేస్తూ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ కోర్సులు చేసిన వారెంత మంది ఉన్నారని అధికారులను అడిగారు. భోధనాసుపత్రుల్లో సూపరింటెండెంట్లు ఇతర కీలక హోదాల్లో ఉన ్న జాబ్‌చార్ట్‌ను కూడా పరిశీలించాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. ఆస ్పత్రుల్లో ఐపి కింద చేరేవారు ఓపి కింద కూడా పేర్లు నమోదు చేసుకోవడం ఎందుకు సమయం వృదా కాదా? అని ప్రశ్నించారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో అబా ఐడిల ద్వారా రోగులకు చికిత్స జరిగేలా చూడాలని పేర్కొన్నారు. క్యాన్సర్ వ్యాధులకు అందించే చికిత్స వివరాలు సైతం ప్రైవేటు ఆస్పత్రులు నోటిఫైబుల్ రిజిస్ట్రీ ద్వారా వెల్లడించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఇది ఆచరణలో జరగడం లేదన్నారు.

సమీక్షా సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరబ్ గౌరవ్, డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధర్‌బాబు, రాష్ట్ర వైద్య మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పిఎస్ గిరిశాల, ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ సీఈఓ దినేష్‌కుమార్, ఇతర అదికారులు పాల్గొన్నారు.

# నెల్లూరు సమస్యలపై మంత్రి నారాయణ ఫోకస్

- ఇచ్చిన ప్రతి హామీని సకాలంలో నెరవేరుస్తాం
- రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ

నెల్లూరు(వైద్యం), నవంబరు 17 ప్రభాతవార్త: నెల్లూరులో ప్రధాన సమస్యలపై రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ప్రత్యేక దృష్టి సారించారు. ఈ క్రమంలో హామీ ఇచ్చిన గంటల వ్యవధిలోనే సమస్యల పరిష్కారానికి మంత్రి కార్యచరణ చేపట్టారు. నెల్లూరు సండే మార్కెట్లో వర్షాలు వచ్చిన సమయంలో నెలకొంటున్న తీవ్ర ఇబ్బందికి పరిష్కార మార్గం చూపారు. సండే మార్కెట్ వద్ద రోడ్డు పనులకు మంత్రి నారాయణ శంకుస్థాపన చేశారు. అలాగే ఆత్మకూరు బస్టాండ్ అండర్ బ్రిడ్జి వద్ద కోటి ఎండు లక్షలతో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించి పనులు ప్రారంభింపచేశారు. శంకుస్థాపన కార్యక్రమాలకు విచ్చేసిన మంత్రి నారాయణ కు స్థానిక టీడీపీ నేతలు ఘనంగా స్వాగతం పలికారు. అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ మంత్రి నారాయణ ముందుకు కదిలారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ ఆత్మకూరు బాస్టండ్ అండర్ బ్రిడ్జి రోడ్డు వద్ద నెలకొంటున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా పనులకు శంకుస్థాపన చేశామన్నారు. 44 రోజుల్లో నిర్మాణ పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. డిసెంబర్ 31వ తేదీన ఈ రోడ్డును ప్రారంభిస్తామని తెలియజేశారు. రద్దీ ప్రాంతం కావటంతో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా వన్ సైడ్ రోడ్డు పనులు తొలి విడతగా చేపట్టామన్నారు. మరో కోటి రూపాయలతో డిసెంబర్ 31న రెండో సైడ్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తామన్నారు. ఫిబ్రవరి 15న రోడ్డును ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా సండే మార్కెట్లో వర్షాల సమయంలో నెలకొంటున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సండే మార్కెట్ ప్రాంతాన్ని



పరిశీలించి వెంటనే ఈ రోజు పనులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కాలువలపై ఆక్రమణదారులు సహకరిస్తే పూడిక తీయించి వర్షపు నీరు సజావుగా వెళ్లే విధంగా చేస్తామన్నారు. తద్వారా సండే మార్కెట్లో మరోసారి వర్షపు నీరు నిలిచే అవకాశం ఉండదని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. నెల్లూరులో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్‌తో పాటు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, నగర అధ్యక్షుడు మామిడాల మధు, 45వ డివిజన్ అధ్యక్షులు సుజనా కుమార్, క్లస్టర్ ఇన్‌చార్జి శ్రీకాంత్‌రెడ్డి, కో క్లస్టర్ రవి, క్లస్టర్ ఇన్‌చార్జి శ్రీకాంత్, టీడీపీ ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సత్యసాయి శత జయంతికి విస్తృత ఏర్పాట్లు

పుట్టపర్తి(కలెక్టరేట్), నవంబరు 17 ప్రభాతవార్త: భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శతజయంతి వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ తెలిపారు. ఈ వేడుకలు నవంబర్ 13 నుండి ప్రారంభమై 23 వరకు పుట్టపర్తిలో అద్భుతంగా జరగనున్నాయని ఆయన సోమవారం ఒక ప్రకటనలో వివరించారు. భగవాన్ శతజయంతి ప్రధాన కార్యక్రమానికి భారత ప్రధాని నరేంద్ర మోదీ విచ్చేయనున్నారని, అలాగే భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తదితర ప్రముఖులు హాజరుకానున్నారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు పుట్టపర్తి క్షేత్రానికి 96,250 మంది భక్తులు విచ్చేశారని, వారిలో చాలామంది సాయి100 యాప్ ద్వారా తమ సందర్శన వివరాలను నమోదు చేసుకున్నారని తెలిపారు. శనివారం నాడు కేంద్ర మంత్రి పియూష్ గోయల్, భారత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయ్ తదితరులు పుట్టపర్తి సందర్శించినట్లు



జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్

వివరించారు. జిల్లా వ్యాప్తంగా భక్తుల సౌకర్యార్థం పలు రైల్వే స్టేషన్ల నుండి పుట్టపర్తికి 19 ప్రత్యేక బస్సులను ఉచితంగా నడపగా, ఇప్పటి వరకు 1,101 మంది యాత్రికులు వాటిని వినియోగించుకున్నారని తెలిపారు. అదనంగా 232 మంది యాత్రికులు వివిధ బస్సుల ద్వారా పుట్టపర్తికి చేరుకున్నారని వివరించారు. వాహనాల పార్కింగ్ కోసం కర్ణాటక నాగేపల్లి, శిల్పారామం, సాయి నగర్ క్రికెట్ గ్రౌండ్, అమూల్య లేఅవుట్, పరేడ్ గ్రౌండ్, ఆనంద్ విలేజ్, సందీప్ బేల్యూ, చెరుకూరి గ్రౌండ్, బుక్కపట్నం రోడ్డు, కమ్మవారిపల్లి తదితర పది ప్రదేశాలు ప్రత్యేకంగా సిద్ధం చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 94,795 మంది భక్తులకు ఉచితంగా అన్నదానం అందించినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా, 24,400 మందికి తాత్కాలిక వసతి కల్పించినట్లు తెలిపారు. అత్యవసర వైద్య సేవల కోసం 108 అంబులెన్స్ వాహనాలలో 12 అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్, 26 బేసిక్ లైఫ్ సపోర్ట్ వాహనాలను సిద్ధం చేశారు. అదనంగా రైల్వే స్టేషన్, బస్ స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పిహెచ్సీలు) వంటి 13 ప్రదేశాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, అక్కడ అవసరమైన ఔషధాలు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారని కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు.

## దుర్గమ్మ ఆలయంలో భవానీ దీక్షల విరమణ



ఇంద్రకీలాద్రి, నవంబరు 17 ప్రభాతవార్త: దుర్గమ్మవారి ఆలయంలో జరగబోయే భవానీ దీక్షల విరమణలు విజయవంతం చేయాలని దీని కోసం సమన్వయంతో పనిచేయాలని ఆలయ ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధా కృష్ణలు అధికారులకు, సిబ్బందికి సూచించారు. సోమవారం ఆలయంలోని మహామండపంలో నిర్వహించిన సమావేశంలో అధికారులు, సిబ్బందినుద్దేశించి వారు మాట్లాడుతూ డిసెంబర్ 4న నిర్వహించే కలశజ్యోతి ఉత్సవాలను కూడా కట్టుదిట్టంగా భద్రత, తదితర ఏర్పాట్లు చేసి విజయవంతం చేయాలన్నారు. క్యూలైన్లు, మంచినీరు, మెడికల్‌క్యాంప్స్, కేశఖండన, పుణ్య స్నానాలకు తదితర ఏర్పాట్లు సరిగా చేయాలన్నారు. గిరి ప్రదక్షణకు సకల సౌకర్యాలు పూర్తి చేసి సేవలందించాలన్నారు. మంగళవారం జరగబోయే కలెక్టర్ సమావేశంలో మరిన్ని నిర్ణయాలపై చర్చించి పనిచేయాలన్నారు.

### వేదోక్తంగా కార్తీకమాస పూజలు

దుర్గమ్మవారి ఆలయంలో సోమవారం కార్తీకమాస పూజలు వేదోక్తంగా నిర్వహించారు. బిల్వార్చన వేదోక్తంగా చేశారు. ఇఓ, చైర్మన్లు కార్యక్రమంలో పాల్గొనగా వేదపండితులు అర్చనలు చేశారు. చతుర్వేద స్వస్తి, పంచ హారతులు, మహానివేదనలు గావించారు. సహస్ర దీపకాంతులతో శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను ఊంజల్ సేవలందుకుని అనుగ్రహించారు. పవిత్ర కార్తీకమాసం సందర్భంగా సహస్ర లింగార్చన సేవలో పాల్గొనాలని భక్తులకు ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణలు తెలిపారు. అర్చకస్వాములు వేద మంత్ర పఠనాలతో శ్రీ స్వామివారికి సేవలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. సాయంసంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లు ఊంజల్‌పై భక్తుల సేవలందుకుని అనుగ్రహించారు. ఈ సందర్భంగా చతుర్వేద పఠనాలు పండితులు చేశారు. కార్తీకమాసం సోమవారం సందర్భంగా శ్రీమల్లేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో సాయంత్రం 2,500 మందికి అన్నప్రసాద వితరణ చేశారు.

# కార్తీక మాసం చివరి సోమవారం శివాలయాలకు పోటెత్తిన భక్తులు

- గోదావరి ఘాట్ల వద్ద భక్తుల సందడి
- తెల్లవారుజాము నుంచే పుణ్యస్నానాలు


విజయవాడ, నవంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి: కార్తీకమాసం చివరి సోమవారం కావడంతో... ఓ వైపు నదీ తీరాలు.. మరో వైపు శివాలయాల్లో భక్తుల రద్దీ కనిపించింది. కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో విజయవాడ కృష్ణానది తీరంలో ఘాట్ల వద్ద భక్తుల సందడి కన్పించింది. పుణ్యస్నానాలు, దీపారాధనలు చేసారు.కృష్ణా నది గోదావరి నది సంగమ స్థలిలో పెద్ద ఎత్తున కార్తీక మాసం సందర్భంగా భక్తులు పుణ్యస్నానాలు చేసారు.అమరావతిలో అమరలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేసారు. చిలకలపూడి (మచిలీపట్టణం), బాపట్ల, ఇతర సముద్రతీరాల్లో భక్తులు స్నానాలు చేసారు. అంతర్వేది దగ్గర భక్తులు స్నానాలు చేసారు. రాజమండ్రి గోదావరి ఘాట్ల వద్ద భక్తుల సందడి అలుముకుంది. తెల్లవారుజాము నుంచే వేలాదిగా భక్తులు పుణ్య స్నానాలను ఆచరించారు. గోదావరి తీరం శివనామ స్మరణతో మారుమ్రోగింది. పలు స్నానఘట్టాలు భక్తులతో కిటకిటలాడాయి. కార్తీక దీపాలు వెలిగించి గోదావరిలో ప్రవాహంలో వదిలి భక్తులు ఆధ్యాత్మిక పరవశంలో మునిగిపోయారు. అయ్యప్పస్వామి మాలధారణ చేసిన భక్తులతో శివాలయాలు రద్దీగా మారాయి. పరమేశ్వరుడి దర్శనం కోసం భక్తులు బారులు తీరగా, ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఇక అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పవిత్ర కార్తీకమాసం ఆఖరి సోమవారం సందర్భంగా ముమ్మిడివరం నియోజకవర్గంలోని శైవక్షేత్రాలు భక్తులతో సందడిగా మారాయి. మురమళ్ళలోని భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి ఆలయం, కుండేశ్వరం పార్వతీ కుండలేశ్వర స్వామి వారి ఆలయాల్లో భక్తుల శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి,



వృద్ధ గౌతమీ గోదావరిలో పుణ్యస్నానాలు చేసి, గోదావరిలో కార్తీక దీపాలను వదిలారు. అనంతరం మహాశివుని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మరో వైపు ప్రకాశం జిల్లా పొదిలిలో కార్తీకమాసం సందర్భంగా మండంలో అయ్యప్పస్వామి పడిపూజలు ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. కాటూరివారి పాలెం, పొదిలి అచ్చిరెడ్డి నగర్‌లో అంగరంగ వైభవంగా అయ్యప్పస్వామి పడిపూజ నిర్వహించి భజనలు చేశారు. సకల దేవత పాటలు పాడుతూ స్వామి వారి సేవలో మునిగిపోయారు. మాలాధరణ చేసిన స్వాములు పూజ మహోత్సవ పాల్గొని స్వామివారి కృపను పొందారు. అనంతరం పడిపూజ నిర్వాహకులు తీర్థప్రసాదాలు ఏర్పాటు చేసి భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూశారు.. ఎన్టీఆర్ జిల్లాలోని ముక్త్యాల, కాసరబాదా, మోగులూరు, వేదాద్రి వద్ద భక్తులు పుణ్యస్నానాలు చేసారు.

## సిబిఐ పేరిట వృద్ధురాలికి సైబర్ నేరగాళ్ల టోకరా

### డిజిటల్ అరెస్టుతో 6 నెలలు బెదరించి... రూ.32 కోట్లు కాజేసిన వైనం



హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త: సైబర్ నేరగాళ్ల డిజిటల్ అరెస్టు మోసాలు ఆగడం లేదు. డిజిటల్ అరెస్టులు లేవని, వుండబోవని ఓవైపు పోలీసులు పదే పదే చెబుతున్నా మోసపోతున్న వారి సంఖ్య మాత్రం తగ్గడం లేదు. తాజాగా బెంగళూరు నగరంలో ఇదే తరహాలో సైబర్ నేరగాళ్లు ఓ వృద్ధురాలిని ఏకంగా ఆరు నెలల పాటు బెదిరించి 32 కోట్ల రూపాయలను కాజేశారు. బెంగళూరులో నివసించే ఓ వృద్ధురాలికి గుర్తు తెలియని వ్యక్తుల నుంచి ఆరు నెలల క్రితం ఫోన్ వచ్చింది. తాము డిహెచ్ఎల్ ఎగ్జిక్యూటివ్ విభాగం అధికారులమని తెలిపారు. మీకు మూడు క్రెడిట్ కార్డు లు, నాలుగు పాస్‌పోర్టులు, నిషిద్ధ ఎండిఎంఎ డ్రగ్స్‌తో కూడిన పార్శిల్ వచ్చి ందని తెలిపారు. అయితే దీంతో తనకు సంబంధం లేదని ఆమె చె ప్పగా వారు తీవ్రంగా స్పందిం చారు. మీకు వచ్చిన పార్శిల్ సిబిఐ విభాగంతో లింకు అయ్యిందని, త్వరలో మీకు సిబిఐ నుంచి ఫోన్ వస్తుందని బెదిరించారు. దీని తరువాత వృద్ధురాలికి మరో ఫోన్ వచ్చింది. తాము సిబిఐ అధి కారులమని, డిజిటల్ అరెస్టు చేస్తున్నామని బెదిరించారు. దీని నుంచి తప్పించుకోవాలంటే మేము చెప్పిన బ్యాంకు ఖాతాలకు 32 కోట్ల రూపాయలు పంపాలని హెచ్చరించారు. దీంతో బెదిరిపోయిన ఆ మహిళ నిందితులు చెప్పినట్లుగా 187 బ్యాంకు ఖాతాలకు విడతలవారీగా ఆరు నెలల వ్యవధి లో 32 కోట్ల రూపా యలను దోచుకున్నారు. దీని తరువాత ఆమెకు నకిలీ క్లియరెన్స్ సర్టిఫికేట్ కూడా పంపి మరిన్ని డబ్బులు డిమాండ్ చేయడంతో వృద్ధురాలికి అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయ డంతో ఈ నేరం వెలుగు చూసింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేబట్టారు.

## ఆమెకు 3 గిన్నిస్ అవార్డులు !




'అతివా ఆరోగ్యమస్తు' అంటూ... ప్రారంభమైన స్వస్థనారీ - సశక్త్ పరివార్ అభియాన్ (ఆరోగ్యవంతమైన మహిళ శక్తిమంతమైన కుటుంబం) అనే అరుదైన ఘనత దక్కింది. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ శిక్షణ తాజాగా మూడు గిన్నిస్ అవార్డులను ఏర్పాటు చేసింది. ఈ హెల్త్‌కేర్ ప్లాట్‌ఫామ్ వేదికగా ఒక నెలలోపు 3.21 కోట్ల మంది రిజిస్టర్ అవ్వడం ఒక విశేషమైతే, వారంలోనే 9.94 లక్షల మంది ఆన్‌లైన్‌లో రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ కోసం నమోదు చేసుకోవడం మరో రికార్డు. ఇక, మూడవది 1.25 లక్షల మంది ఒక వారంలో (రాష్ట్రస్థాయిలో) స్క్రీనింగ్ టెస్ట్ చేయించుకోవడం. అక్టోబర్ 31న జరిగిన కార్యక్రమంలో ఆరోగ్య మంత్రిత్వ శాఖ అధికారికంగా ఈ గుర్తింపు పొందింది. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకూ జరిగిన ఈ క్యాంపెయిన్‌లో 20కి పైగా మంత్రిత్వ శాఖలు, వైద్య కళాశాలలు, ప్రైవేట్ సంస్థలు, ప్రజాప్రతినిధులు... తమవంతు సేవలందించారు. దేశంలో 19.7 లక్షలకు పైగా ఆరోగ్య క్యాంపులు జరిగాయి. వీటిల్లో సుమారు 11 కోట్ల మంది ప్రజలు ఉన్నారు. ఈ కీలక అడుగు మహిళల ఆరోగ్య పరిరక్షణలో మార్పుకు కారణం అవుతుందని ఆశిద్దాం!

## సౌందర్య సంరక్షణకు మునగ నూనె!



అందంగా మెరిసిపోవాలని ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నాం. వంటింట్లో లభించే సహజసిద్ధమైన పదార్థాలను సౌందర్య పోషణ కోసం ఉపయోగిస్తాం. వీటిలో మునగ నూనెను కూడా చేర్చుకోమంటున్నారు నిపుణులు. మునగ గింజలను ఎండబెట్టి, వాటి నుంచి తీసిన ఈ నూనె అందాన్ని ద్విగుణీకృతం చేయడంలో సమర్థంగా పనిచేస్తుందంటున్నారు. అదెలాగో తెలుసుకుందాం రండి..

**మెరిసే చర్మానికి..** మునగ నూనెను చర్మానికి రాసుకోవడం వల్ల కాలుష్య ప్రభావంతో పాడైన చర్మాన్ని తిరిగి సాధారణ స్థితికి తెచ్చింది తీసుకురావచ్చు. అలాగే రోజువారీ పనుల వల్ల కలిగే అలసట, ఒత్తిళ్ల నుంచి కూడా ఇది ఉపశమనం కలిగిస్తుంది. ఇక ఈ నూనెను తరచుగా ఉపయోగిస్తే చర్మం మృదువుగా మారడమే కాకుండా ప్రకాశవంతంగానూ కనిపిస్తుంది అంటున్నారు నిపుణులు.

**తేమనందిస్తుంది..!** పొడిచర్మతత్వం ఉన్న వారికి ఈ నూనె మేలు చేస్తుంది. ఇది నేరుగా చర్మం లోపలి పొరల్లోకి ఇంకి తేమనందిస్తుంది. అలాగని జిడ్డుగా అనిపించదు. అలాగే పగిలిన పెదవులకు కూడా దీన్ని అప్లై చేసుకుంటే అవి మళ్లీ మృదువుగా మార తాయి. ఇందులో ఉం విటమిన్లు, ఖనిజాలు.. చర్మానికి తగినంత తేమతో పాటు పోషణ కూడా అందిస్తాయి. .

**వృద్ధాప్య ఛాయలు కనిపించకుండా..** మునగ నూనెలో ఉండే యాంటీఆక్సి డెంట్లు ఫ్రీ రాడికల్స్ తో పోరాడి చర్మం నవయవ్వనంగా, ఆరోగ్యంగా కనిపించేలా చేస్తుంది. అలాగే ఇందులోని విటమిన్ 'సి' కొలాజెన్ ఎక్కువగా ఉత్పత్తయ్యేలా చేసి చర్మం ముడతలు పడకుండా సంరక్షిస్తుంది. కాబట్టి వృద్ధాప్య ఛాయలు దరిచేరకుండా జాగ్రత్తపడచ్చు.. ఒకవేళ ముఖంపై సన్నటి గీతలుంటే అవి కూడా క్రమంగా తొలగిపోతాయి. స్నానం చేసిన తర్వాత ఈ నూనెతో చర్మానికి మృదువుగా మర్దన చేయడం వల్ల రోజంతా తేమ నిలిచి ఉంటుంది. పగటి పూట ఇబ్బంది అనుకునేవారు రాత్రి పూట నిద్రపోయే ముందు కూడా ఈ నూనెను చర్మానికి రాసుకోవచ్చు అంటున్నారు నిపుణులు.

## పర్యావరణ బాధ్యత విద్యార్థులదే !




**పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ లక్ష్యాలుగా ఐదు సంవత్సరాలు కష్టపడ్డారు. ప్రకృతి విసిరే సవాళ్లను తిప్పికొడుతూ పరిష్కార మార్గాలను కనుగొన్నారు. ఫలితమే... అబుదాబిలో జరిగిన వరల్డ్ కన్జర్వేషన్ కాంగ్రెస్ 2025లో మన దేశానికి ప్రముఖ పాత్ర వహించారు సుప్రీ శివాని పాధి.**

ప్రపంచంలోనే అతి పెద్ద పర్యావరణ సంస్థ ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ (ఐయూసీఎన్). నాలుగు సంవత్సరాలకోసారి జరిగే ఈ సమావేశంలో దాదాపు 160 దేశాల పర్యావరణ శాస్త్రవేత్తలు పాల్గొంటారు. ప్రపంచవ్యాప్తంగా పర్యావరణంలో వస్తున్న మార్పులు, వాటిని ఎలా అధిగమించాలి వంటి సమస్యల పరిష్కార మార్గాల గురించి ఇక్కడ చర్చలు జరుపుతారు. భూమి రక్షణ, కాలుష్య నియంత్రణకోసం నూతన ఆవిష్కరణలు చేసిన అభ్యర్థుల్ని. వాళ్ల ప్రాజెక్టుల్ని ఎంపిక చేస్తారు. ఈసారి ఆ అవకాశాన్ని సుప్రీ శివాని పాధి చేసుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా పది హేనుమంది 'యంగ్ ఛేంజ్ మేకర్స్'ని గుర్తించగా వాళ్లలో మనదేశం నుంచి శివానిపాధి ఎంపికవ్వడం విశేషం. వాతావరణ మార్పులపై ఆమె చేసిన 'ప్రాజెక్ట్ డాల్ఫిన్ ను ప్రపంచ వేదికపై వివరించారామె. పర్యావరణంలో వచ్చే మార్పులు, అవి విసిరే సవాళ్లు ఎలా ఎదుర్కొంటారో అందరికీ కళ్లకు కట్టినట్లు చూపించారు. సుప్రీ శివానిది బ్రహ్మపురలోని గణేశ్ నగర్, అమ్మ సస్మితా మిశ్రా, నాన్న శ్రీకృష్ణ చంద్ర చిన్నప్పట్నుంచి ప్రకృతి అంటే ఇష్టం. వ్యర్థాలతో అది కలుషితం అవ్వడం చూసి తట్టుకోలేకపోయారు. అందుకే ప్రాజెక్ట్ డాల్ఫిన్ మొదలుపెట్టారీమె. ఇదొక మెషీన్ లర్నింగ్, సబ్‌మెరైన్ డిటెక్షన్ సిస్టమ్. ఇది పూర్తిగా కృత్రిమ మేధతో పనిచేస్తుంది. సముద్రాలూ, నదీజలాల్లో కలిసిపోయిన ప్లాస్టిక్‌ని గుర్తించి వేరు చేస్తుంది. మొదట్లో దీన్ని ఊరికోసమే తయారుచేసినా ప్రస్తుతం అంతర్జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. దాంతో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మన్ననలు పొందారామె.

**'ది రెడ్ రెవల్యూషన్'తో...** మా గ్రామంలో ఎక్కడ చూసినా వ్యర్థాలే. దాంతో పర్యావరణందతో పాటు చెరువులూ కలుషితం అయ్యేవి. దీన్ని ఆపాలనుకున్నా. 'ది రెడ్ రెవట్యూషన్ ప్రోగ్రామ్'తో ఊరి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాను. బీచ్‌లు, నదీ పరివాహక ప్రాంతాలు శుభ్రం చేయడం, మహిళలకి నెలసరి ఆరోగ్యంపై అవగాహన మొదలైన కార్యక్రమాలు మొదలుపెట్టా. అది చూసి ఈ కార్య క్రమంలో పదివేలమంది యువత స్వచ్ఛందంగా పాల్గొనడానికి వచ్చారు. 'ఐయూసిఎన్' అవకాశం నా బాధ్యతను మరింత పెంచింది. నాకు దక్కిన ఈ గౌరవం దేశానికే అర్పిసుతన్నా. నా ఈ ప్రయాణంలో చాలా నేర్చుకున్నా. రాబోయే రోజుల్లో మరెందరినో పర్యావరణ పరిరక్షణ దిశగా అడుగులు వేయించాలి. అంతేకాదు, భవిషత్తులో పర్యావరణ బాధ్యతలను విద్యార్థులే అందింపుచ్చుకోవాలి. వీటనినంటిని ధైర్యంగా ముందుకు తీసుకెళ్లడమే నా లక్ష్యం' అంటున్నారు శివాని.

## లక్ష్య సాధనలో మార్గం

లక్ష్యసాధనలో ఎన్ని కష్టాలు ఎదురైనా పట్టిన పట్టు విడవకూడదనే నీతి ఇమిడి ఉన్న గాథ క్షీరసాగర మథనం. అది కేవలం పురాణకథ మాత్రమే కాదు. విభిన్న కోణాల్లో వ్యక్తిత్వాన్ని వికసింపజేసే ఘట్టం. ఐక్యత, నిస్వార్థం, సహనం, ఆశలను సమ్మిళితం చేసి లక్ష్యసాధనకు ముందడుగు వేయాలనే పరిశీలన చెబుతుంది. సమష్టి కృషితో ఆగిపోకూడదనే ప్రబోధమూ ఉంది. దేవతలు, రాక్షసులు తమ శత్రుత్వాన్ని పక్కనపెట్టి ఒకరికొకరు సాయంగా ఐక్యంగా ఉండి, క్షీరసాగ మథనాన్ని విజయవంతం చేశారు. ఇది ఐకమత్యం విలువను తెలుపుతుంది. కష్టమైన ఈ పనిలో, ఇరుపక్షాలు అమృతం వంటి ఫలితం కోసం తమ శ్రమను నిస్వార్థంగా అందించారు. మందర పర్వతాన్ని కవ్వంగా, వాసుకిని కవ్వపు తాడుగా ఉపయోగించి చిలకడం సుదీర్ఘమైన, కష్టమైన ప్రక్రియ. ఈ సమయంలో ఓపిక, సహనం అవసరం. సముద్ర మథనానికి ముందు దేవతలకు ఓటమి ఎదురైనా, అమృతం దొరుకుతుందనే ఆశతో వారు ముందుకు సాగారు. ఇటువంటి ఆశావహ దృక్పథం మనకూ అవసరమే! అలాగే మనిషి తన సహజ గుణాలను అధిగమించి, తన వివేకంతో మార్పునకు సిద్ధపడాలి. కలిసి కృషి చేస్తేనే ఉత్తమ ఫలితాలు లభిస్తాయని, కష్టాలను ఓపికతో ఎదుర్కొంటే విజయం సాధించ వచ్చనే సందేశాన్ని క్షీర సాగర మథనం కథలో గమనించవచ్చు. కష్టాలకోర్చి పనిచేస్తేనే అమృత ఉత్తమ ఫలితాలు లభిస్తాయనే సత్యం బోధపడుతుంది. ప్రతిఫలం ఆశించకుండా సేవ చేస్తే విజయం సాధ్యమవుతుందని, కాలకూట విష ఆవిర్భావం లాంటి కష్ట సమయాల్లో సహనంతో వ్యవహరించడం అనుకున్న ఫలితాలు సాధించ వచ్చనే సత్యదర్శనం కలుగుతుంది. మార్పునకు అవకాశం ఉన్న మనిషి అక్కడే

## హోంవర్క్ చేయించే ముందు..



పిల్లలు ఇలా స్కూలు నుంచి ఇంటికి వస్తారో లేదో... ట్యూషన్లకు పంపుతారు కొందరు. ఇంకొందరేమో కాస్తయినా ఊపిరి పీల్చుకోనివ్వకుండా హోంవర్క్‌లు చేయించడం మొదలు పెడతారు. అసలు ఇలా చేస్తే చదివేది వారెంతవరకూ మెదడుకి ఎక్కించుకుంటున్నారో ఎప్పుడైనా అర్థం చేసుకున్నారా?

◆ బడి నుంచి వచ్చేటప్పటికే పిల్లలు బాగా అలసిపోయి ఉంటారు. ఆకలి వారి మెదడు పనితీరును మందగించేలా చేస్తుంది. రాగానే కాసిని పోషకాలతో కూడిన స్నాక్స్, పండ్ల ముక్కలు ఉంచండి. స్నానం చేసి... కాసేపైనా నిద్రపోతానంటే కునుకు తీయనివ్వండి. తర్వాతే హోంవర్క్ ప్రారంభించండి. ఇలా చేస్తే శ్రద్ధగా చదువుతారు.

◆ పిల్లలు రిలాక్స్ అవ్వడానికి కొందరు ఆడుకోవాలనుకుం టారు. మనమేమో చదువు మీద దృష్టిపెట్టరని వారిని అడ్డుకుంటాం. చదవాల్సింది, రాయాల్సింది పూర్తిచేస్తే సమయాన్ని వారికిస్తామని ముందే చెప్పేయండి. అప్పుడు మిమ్మల్ని సతాయించకుండా... చెప్పింది చేస్తారు.

◆ ప్రతి చిన్నారి చదివే తీరు, వారి గ్రహణ శక్తి వేర్వేరుగా ఉంటాయి. దాన్ని గమనించాకే.. వారికి పాఠాలు ఎలా అర్థమవుతాయో అలా బోధించాలి. తల్లిదండ్రులుగా ఆ విషయంలో మీరు విఫలమై.. వారిపై ఒత్తిడిని తీసుకొస్తే అసలుకే మోసం వస్తుంది.

◆ ఏడాదంతా వారేం చదువుతున్నారు. స్కూల్లో ఏం బోధిస్తున్నారో పరిశీలించకుండానే పరీక్షల సమయా నికి హడావుడి చేస్తుంటారు కొందరు పెద్దలు. మీరలా చేయొద్దు. బడిలో బోధన ఎలా ఉంది? వారు చెప్పే పాఠాలు మీ పిల్లలకి ఏ మాత్రం అర్థమవుతున్నాయో తెలుసు కోండి. అప్పుడు వాళ్లెక్కడ దారి మళ్లుతున్నారో తెలుస్తుంది. అంతేకాదు, ఒడిలో నేర్చుకున్న విషయాలను మననం చేయించండి. ఎప్పటివి అప్పుడు చదివించండి. అది మాత్రమే సరిపోదు. రాతా అలవాటు చేయాలి. వచ్చింది పేపరు మీద పెడితేనే మార్కుల పోటీలో నిలబడగలిగేది. అప్పుడు చివరలో ఎ మీరూ ఒత్తిడికి గురవ్వక్కర్లేదు.

## భయం పోతేనే.. ఆ ట్యాగ్ పోయేది !



గలగల మాట్లాడాలని, మనసులో మాట చెప్పాలని, ఆలోచనల్ని పంచుకుని పది మందితో శభాష్ అనిపించుకోవాలని భావించిన అమ్మాయిలు ఉంటారా. నిజానికి కెరియర్లో దూసుకుపోవడానికి ఈ లక్షణాలన్నీ చాలా అవసరం. కానీ ఏవో కొన్ని భయాలు, ఇంట్రావర్ట్‌ంటూ చిన్నప్పట్నుంచి ఉంటే ట్యాగ్లు మనల్ని వెనక్కి లాగుతుంటాయి. మరి ప్రస్తుత ప్రపంచంలో వీటి నుంచి బయటపడకపోతే వృత్తిలో రాణించడం చాలా కష్టం కదా. పైగా పరిస్థితులు తెలియకుండా ఆటిట్యూడ్, పొగరు, గర్వం, అహం... వంటి పేర్లు పెట్టేవారూ లేకపోలేదు. అందుకే వీటినుంచి బయటపడాలంటే...

✦ ఇంట్రావర్ట్లు ఎప్పుడూ మనసులో మాట చెప్పడం బలహీనతగా భావిస్తారు. అందుకే సందర్భం, ప్రాంతం ఏదైనా మాట్లాడటానికి ఆలోచిస్తారు. ఇలా చెప్పడం బలహీనత కాదని అన్ని విషయాల్లోనూ మోనం పనికిరాదని మిమ్మల్ని మీరు సిద్ధం చేసుకోండి. మాట్లాడటానికి ప్రయత్నించండి.

✦.ఆలోచన చిన్నదైనా... మీ గురించి పూర్తిగా తెలిసి, మిమ్మల్ని అర్థం చేసుకునే వారితో పంచుకోవడం మొదలు పెట్టండి. చిన్న ప్రారంభాలే పెద్ద పనులకు పునాదులు. పైగా, దీనివల్ల ఆలోచనలు మీతోనే ఉండిపోకుండా ఎక్స్ ప్లోర్ అవుతాయి. నెమ్మదిగా వాటిని అదిమి పెట్టేఅలవాటు మీకూ పోతుంది.

✦ మీరు పంచుకోవాలనుకున్న విషయాల్ని ఓ చోట రాసుకోండి. దానికి సంబంధించిన ప్రతికూల అనుకూల అంశాల్ని అన్ని కోణాల్లోనూ వెతకడం ప్రారంభించండి. విషయ అవగాహనతో పాటు మీ శక్తి సామర్థ్యాల మీద మీకు నమ్మకం కలుగుతుంది. దాంతో నలుగురిలో మాట్లాడే ధైర్యమూ వస్తుంది.

## రాజ్ తరుణ్ 'టార్టాయిస్' ప్రారంభం



"పగలు రాత్రి కలవకూడదు అన్నది దైవ నిర్ణయం అయితే, కత్తి తో చావును కలపాలన్నది మానవ నిర్ణయం. రాత్రి జరిగే హత్యలకి సాక్ష్యం ఈ చంద్రుడు. వాడు ఎప్పటికి సాక్షిగా వున్న వాళ్ళని కాపాడే వాడే కథానాయుకుడు కానీ ఆ కాపాడే వాడే చంపడం మొదలుపెడితే"ప్రశ్విత ఎంటర్టైన్మెంట్, ఎస్ కె గోల్డెన్ ఆర్ట్స్, చందమామ క్రియేషన్స్ మరియు ఎన్ వి ఎల్ క్రియేషన్స్ పతాకం పై రాజ్ తరుణ్, అమృత చౌదరి హీరో హీరోయిన్ గా శ్రీనివాస్ అవసరాల మరియు ధన్య బాలకృష్ణ ముఖ్య పాత్రలో రిత్విక్ కుమార్ దర్శకత్వంలో శశిధర్ నల్ల, విజయ్ కుమార్, సంతోష్ ఇమ్మడి మరియు రామిశెట్టి రాంబాబు గార్లు సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం "టార్టాయిస్". ఈ చిత్రం ఈరోజు హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్ లో పూజా కార్యక్రమాలు ఘనంగా ప్రారంభం అయింది. అలాగే ఈ చిత్రానికి సంబంధించిన మోషన్ పోస్టర్ ను విడుదల చేసారు. ఈ చిత్రానికి ఆస్కార్ విజేత చంద్రబోస్ గారు లిరిక్స్ అందించగా అనూప్ రూబెన్స్ సంగీతం అందించారు.

## తెర

## 'దండోరా' ఆకట్టుకుంటోన్న టీజర్



నేషనల్ అవార్డ్ గెలుచుకున్న చిత్రం"కలర్ ఫోటో'..బ్లాక్‌బస్టర్ మూవీ 'బెదురులంక 2012' చిత్రాలను నిర్మించి అందరి దృష్టిని ఆకర్షించిన లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత రవీంద్ర బెనర్జీ ముప్పానేని రూపొందిస్తోన్న తాజా చిత్రం 'దండోరా', శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మోనికా రెడ్డి, బిందు మాధవి, రాధ్య, అదితి భావరాజు తదితరులు పాత్రధారులు. మురళీకాంత్ దర్శకత్వం వహిస్తున్నాడు. డిసెంబర్ 25న సినిమాను గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు. సోమవారం ఈ సినిమా టీజర్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. అసలు టీజర్‌లో దర్శకుడు ఏం చెప్పాడు.. సినిమా ఎలా ఉండబోతుందనే విషయాల కోసం టీజర్‌ను గమనిస్తే.. ప్రేమికుడు ప్రేయసితో మాట్లాడుతూ ఆమెను ముద్దు పెట్టుకుంటానని అంటాడు. "ఏం చేద్దామనుకుంటున్నావ్.. పిచ్చిపిచ్చిగా ఉందా అంటూ ఆ అమ్మాయి రివర్స్ అయ్యే సీన్ కామెడీగా ఉంటుంది. అలా మొదలైన టీజర్‌లో నెక్ట్స్ రెండు పాత్రలను పరిచయం చేశాడు. ఓ పాత్ర సర్పంచ్.. ఈ పాత్రలో నవదీప్ నటించాడు. కూలింగ్ గ్లాసెస్ వేసుకుని అందరూ నమస్కారం పెడుతుంటే తను కూడా వారికి విష్ చేస్తూ దర్పంగా ఉండే పాత్రలో నవదీప్ కనిపించాడు. మరో పాత్రను పరిచయం చేశారు.. అందులో నటుడు శివాజీ కనిపించారు. హైదరాబాద్ పో..అమెరికా పో.. యాడికైనా బో.. చస్తే ఇడీకే తేవాల్దె అని చెబుతుంటాడు.

## 'మై డియర్ సిస్టర్' ఫస్ట్ లుక్ రిలీజ్



అరుళ్ నిధి-మమత మోహన్‌దాస్ ప్రధాన పాత్రల్లో"మై డియర్ సిస్టర్" చిత్రాన్ని అద్భుతమైన విజువల్ ప్రోమోతో ప్రకటించారు. ఈ అన్‌స్క్రిప్టెడ్ టగ్‌ఆఫ్‌వార్ వీడియో ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.ప్యాషన్ స్టూడియోస్ ఎప్పటిలానే విభిన్న జానర్స్‌లో కుటుంబం మొత్తం చూడగలిగే నాణ్యమైన సినిమాలను అందిస్తూ తమ ప్రత్యేకతను మరొకసారి చాటుకుంది. అన్నాచెల్లెళ్ళ బంధం ఎన్నాళ్లుగానో ముఖ్యమైన భావోద్వేగ అంశం. పాసా మలర్ నుంచి వేదాళం వరకూ అన్నాచెల్లెల్ల అనుబంధం తరతరాలుగా ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తూనే ఉంది.ఈ ఎమోషన్ ని మరోసారి ముందుకు తీసుకువెళ్తూ, ప్యాషన్ స్టూడియోస్"మై డియర్ సిస్టర్" పేరుతో ఓ మనసుని తాకే భావోద్వేగపూరితమైన కథను అందిస్తోంది.

## 'పాంచ్ మినార్' ట్రైలర్ లాంచ్



యంగ్ ట్యాలెం టెడ్ రాజ్ తరుణ్ హీరోగా రామ్ కడుముల దర్శకత్వంలో రూపొందిన క్రైమ్ కామెడీ ఎంటర్ టైనర్ 'పాంచ్ మినార్'. రాశి సింగ్ హీరోయిన్ గా నటిస్తున్నారు. గోవింద రాజు ప్రజెంట్ చేస్తున్న ఈ చిత్రాన్ని కనెక్ట్ మూవీస్ లిలిశ బ్యానర్ పై మాధవి, MSM రెడ్డి నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన సాంగ్స్, టీజర్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. నవంబర్ 21న ఈ చిత్రం విడుదల కానుంది. ఈ రోజు మేకర్స్ ట్రైలర్ రిలీజ్ చేశారు. డైరెక్టర్ సాయి రాజేష్ ట్రైలర్‌ని గ్రాండ్ గా లాంచ్ చేశారు. హీరో రాజ్ తరుణ్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. నాకు సపోర్టుగా నిలిచిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. నిన్న మహేష్ బాబు గారి సినిమా వీడియో చూశాను. అద్భుతంగా ఉంది. డైరెక్టర్ సాయి రాజేష్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. గోవిందరాజు గారు నాకు ఆప్తులు. టీమ్ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్. శేఖర్ చంద్ర గారు మ్యూజిక్ నాకు చాలా ఇష్టం. ఆయన నా ఫేవరెట్ మ్యూజిక్ డైరెక్టర్. సురేష్ గారు బేబీకి వర్క్ చేశారు.

## 'ఆంధ్ర కింగ్ తాలూకా' 27న రిలీజ్

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని, ఉపేంద్ర, భాగ్యశ్రీ బోర్సే, మైత్రి మూవీ మేకర్స్ 'ఆంధ్ర కింగ్ తాలూకా' ఒక రోజు ముందుగానే నవంబర్ 27న రిలీజ్ కానుంది. రామ్ పోతినేని మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'ఆంధ్ర కింగ్ తాలూకా'. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ సినిమా రిలీజ్ డేట్ ని ఒక రోజు ముందుకు తీసుకొచ్చారు. నవంబర్ 28న విడుదల కావాల్సిన ఈ చిత్రం, నవంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలోకి రానుంది.ఫ్యాన్ జీవితాన్ని ఆధారంగా



చేసుకుని తీసిన బయోపిక్‌గా తెరకెక్కిన ఈ ప్రాజెక్ట్ అనౌన్స్‌మెంట్ నుంచే మంచి హైప్‌ను సొంతం చేసుకుంది 'పుష్ప', RRR వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలను అందించిన మైత్రీ మూవీ మేకర్స్, ఈ సినిమాను ప్రేక్షకుల జీవితాలను ప్రతిబింబించే యూనిక్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ గా అందించ బోతున్నారు.ట్రైలర్‌ను నవంబర్ 18న కర్నూలులో భారీ పబ్లిక్ ఈవెంట్‌లో లాంచ్ చేయనున్నారు. తెలుగు చిత్ర పరిశ్రమలో ఇంత భారీ స్థాయిలో ట్రైలర్ లాంచ్ ఇదే తొలిసారిగా జరగనుంది.

## ఇండియన్ యనిమేషన్ 'కికీ కోకో'

ఇటీవల అనిమేషన్ చిత్రాలు ప్రేక్షకుల హృదయ ఆపాదిస్తున్నాయి. ప్రత్యేకంగా బాలల చిత్రాలు నిర్మించడానికి ఎవరు 'ok yy ముందుకు రావడంలేదు. కాని వారికి అర్థమయ్యేలా వినోదాత్మకంగా చిత్రాలు అందిస్తే తప్పక ఆదరిస్తారు. ఇండియన్ స్క్రీన్ పై లయన్ కింగ్, అలాద్దిన్, వంటి కొన్ని అనిమేషన్ చిత్రాలు విమర్శకుల ప్రశంసలు పొందుతూ బాక్సాఫీస్ వద్ద మంచి విజయాలు సాధిస్తున్నాయి. అంతఎందుకు జూలై లో విడుదల అయిన మహా అవతార్ నరసింహ అనిమేషన్ చిత్రం, పిల్లలని, పెద్దలని విశేషంగా ఆకట్టుకుని రికార్డు స్థాయి వసూల్లతో ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే! ప్రస్తుతం ప్రేక్షకుల హృదయాన్ని హత్తుకునే ఓ ఇండియన్ అనిమేషన్ సినిమా"కికీ కోకో" త్వరలో విడుదల కాబోతుంది. ఈ సందర్భాగా దర్శకుడు పీ. నారాయణన్ మాట్లాడుతూ...."ఇది పిల్లలకే



పరిమితం కాదు పెద్దల్లోనూ చిన్నప్పటి మధురాను భూతులను మరోసారి గుర్తు చేసే మాయా శక్తి ఇందులో ఉంది. చిన్నారుల వినోదం, విద్యకు కొత్తఅనే చాలా ప్రేమికమైన పెంపుడు జంతువు, కోకో అనే చిన్నారి మధ్య ఉన్న నిర్వచనం చూపే వినూత్న చిత్రం ఇది

## డిసెంబర్ 12న 'నా తెలుగోడు'



హరినాథ్ పోలిచర్ల రచన, దర్శకత్వ నిర్మాణంలో డ్రీం టీం ప్రొడక్షన్స్ పై హరినాథ్ పోలిచర్ల హీరోగా తనికెళ్ళ భరణి, రఘు బాబు, జరీనా వహాబ్, నిధి పాల్, రోనీ కౌలా, సుఫియా తన్వీర్ తదితరులలో ప్రేక్షకుల ముందుకు రానున్న "నా తెలుగోడు". మల్లీ సినిమాటోగ్రఫీ చేసిన ఈ చిత్రానికి శివ సంగీతాన్ని అందించగా రమణ ఎడిటింగ్ చేశారు. చంద్ర బోస్, గడ్డం వీరు ఈ చిత్రంలోని పాటలు రచించారు. డిసెంబర్ 12వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న "నా తెలుగోడు" సినిమాకు సంబంధించిన విషయాలు హరినాథ్ పోలిచర్ల మీడియాతో పంచుకోవడం జరిగింది

# భారత్‌కు విషమ పరీక్ష





## ఈ నెల 18న ఒమన్‌తో చావో రేవో

## సెమీ ఫైనల్లోకి పాకిస్థాన్

**న్యూఢిల్లీ:** ఇండియాపై విజయం సాధించడంతో పాకిస్తాన్ జట్టు ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ 2025 టోర్నమెంట్‌లో సెమీఫైనల్స్‌కు అర్హత సాధించింది. మరోవైపు ఇండియా జట్టు టోర్నమెంట్‌లో నిలబడా లంటే తమ తదుపరి మ్యాచ్‌లో తప్పనిసరిగా విజయం సాధించాల్సి ఉంది. గ్రూప్ బి నుంచి రెండో సెమీఫైనల్ స్థానం కోసం ప్రస్తుతం ఇండియా, ఒమన్, యుఎఇ పోటీపడుతున్నాయి. ఇండియా ఈనెల 18న ఒమన్‌తో కీలకమైన మ్యాచ్ ఆడనుంది. సెమీ ఫైనల్స్‌కు చేరుకోవాలంటే టీమిండియాకు ఇది తప్పక గెలవాల్సిన మ్యాచ్. ఈ మ్యాచ్ ఫలితం, అలాగే యుఎఇ ప్రదర్శన గ్రూప్ బి నుంచి రెండో అర్హత పొందే జట్టును నిర్ణయిస్తాయి. ఇక ఆసియా కప్ రైజింగ్ స్టార్స్‌లో భాగంగా భారత్, పాకిస్తాన్ జట్ల మధ్య ఆరో మ్యాచ్ జరిగింది. దోహాలో జరిగిన ఈ మ్యాచ్‌లో ఇండియాజట్టు పాకిస్తాన్ చేతిలో ఓటమిని చవి చూసింది. ఈమ్యాచ్‌లో పాకిస్తాన్ 8 వికెట్ల తేడాతో ఘన విజయాన్ని నమోదు చేసింది. టాస్ ఓడి పోయి మొదట బ్యాటింగ్ చేసిన ఇండియా ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య 10 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద అవుటయ్యాడు. ఆ తర్వాత వైభవ్ సూర్యవంశీ, నమన్ ధీర్ కలిసి రెండో వికెట్‌కు 49 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. వైభవ్ తన అర్ధ శతకాన్ని కొద్దిలో చేజార్చుకున్నాడు. వైభవ్ 45 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద లాంగ్‌ఆన్‌లో క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు. ఒక దశలో 101/3గా ఉన్న స్కోరు, చివరి 7 వికెట్లకు కేవలం 35 పరుగులు మాత్రమేజోడించి, 136 పరుగులకు ఆలౌట్ అయింది. లక్ష్య ఛేదనలో పాకిస్తాన్ కేవలం 2 వికెట్లు కోల్పోయి 14వ ఓవర్‌లోనే సులభంగా లక్ష్యాన్ని ఛేదించి సంచలన విజయం నమోదు చేసింది. పాక్ ఓపెనర్ మాజ్ సాదకత్ అజేయ అర్ధశతకంతో విజృంభించడంతో భారత్ 8 వికెట్ల తేడాతో ఓటమిని చవిచూసింది. 137 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన పాకిస్తాన్ తరఫున ఓపెనర్ మాజ్ సాదకత్ కేవలం 47బంతుల్లోనే 79 పరుగు లతో అజేయంగా నిలిచాడు. మాజ్ మెరుపు ఇన్నింగ్స్ కారణంగా పాకిస్తాన్ జట్టు లక్ష్యాన్ని కేవలం 13.2 ఓవర్లలోనే ఛేదించింది.



# వింబుల్డన్ ఛాంపియన్‌గా సిన్నర్

## అల్కరాజ్ సంచలన ఓటమి

**న్యూఢిల్లీ:** ఎటిపి వింబుల్డన్ ఛాంపియన్‌గా ఇటాలియన్ జానిక్ సిన్నర్ నిలిచాడు. అల్కరాజ్‌పై 7-6(4), 7-5 తేడాతో విజయం సాధించాడు. ఉత్కంఠభరితమైన సీజన్‌ను అత్యుత్తమ రీతిలో ముగించిన జానిక్ సిన్నర్ తన ఎటిపి ఫైనల్స్ టైటిల్‌ను నిలబెట్టుకోవడానికి ప్రత్యర్థి కార్లోస్ అల్కరాజ్‌ను వరుస సెట్లలో ఓడించాడు. పురుషుల టెన్నిస్‌లో ఆధిపత్యం చెలాయిస్తున్న ఇద్దరు ఆటగాళ్ల మధ్య ఈ సంవత్సరం జరిగిన ఆరో సమావేశంలో ఫైనల్స్ ట్రోఫీ కోసం రెండవ ర్యాంక్‌లో ఉన్న సిన్నర్ అగ్రస్థానంలో ఉన్న కార్లోస్ అల్కరాజ్‌ను ఖంగుతినిపించాడు. వింబుల్డన్ ఫైనల్‌లో స్పానియార్డ్‌ను ఓడించిన తర్వాత ఈ సంవత్సరం అల్కరాజ్‌పై తన రెండవ విజయంతో సిన్నర్ తన సొంత ఇటాలియన్ అభిమానుల ముందు టైటిల్‌ను నిలబెట్టుకున్నాడు. కాగా అల్కరాజ్ ఇప్పటికే సంవత్సరాంతపు నంబర్1 ర్యాంకింగ్‌ను దక్కించు కున్నాడు. ఈ సంవత్సరంలోని టాప్ ఎనిమిది మంది ఆటగాళ్ల కోసం జరిగే ఈవెంట్‌లో తన మొదటి ఫైనల్‌కు పోటీపడుతున్నాడు. అల్కరాజ్ ఇప్పటికీ సిన్నర్‌తో తనకెరీర్ సమావేశాలలో 10-6తో ముందం జలో ఉన్నాడు. గత మూడు గ్రాండ్ స్లామ్ ఫైనల్స్‌లో సిన్నర్ మరియు అల్కరాజ్ తలపడ్డారు. ఐదవ సెట్ టైబ్రేకర్‌లో సిన్నర్‌ను ఓడించి అల్కరాజ్ ఫ్రెంచ్ ఓపెన్‌ను గెలుచుకున్నాడు; వింబుల్డన్‌లో సిన్నర్ కొంతవరకు ప్రతీకారంతీర్చుకున్నాడు; తర్వాత అల్కరాజ్‌మళ్లీ యుఎస్ ఓపెన్‌లో అగ్రస్థానంలో నిలిచాడు.

## టోక్యో డెఫ్లింపిక్స్ షూటింగ్‌లో..

# అనూయ, ప్రాంజలికి స్వర్ణం, కాంస్యం



## అభినవ్‌కు రజతం

**న్యూఢిల్లీ:** టోక్యో డెఫ్లింపిక్స్ 2025, ఎయిర్ పిస్టల్ షూటింగ్‌లో భారతదేశానికి మూడు పతకాలు లభిం చాయి. మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఫైనల్‌లో అనూయా ప్రసాద్, ప్రాంజలి ధుమాల్ అగ్రస్థానాలను కైవసం చేసుకుని స్వర్ణం, కాంస్యం సాధించగా, అభి నవ్ దేశ్వాల్‌కు రజతందక్కింది. సోమవారం జపాన్ లోని టోక్యోలో జరిగిన డెఫ్లింపిక్స్‌లో భారత షూటర్ అనుయ ప్రపంచ రికార్డుతో 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ టైటిల్‌ను గెలుచుకుని చరిత్ర సృష్టించింది. అనుయ 241.1 పాయింట్లతో స్వర్ణం గెలిచి భారత్ నుంచి తొలి మహిళా షూటర్‌గా నిలిచింది. అలాగే ప్రాంజలి 236.8 పాయింట్లతో రజతంతో సరిపెట్టుకోగా, ఇరాన్‌కు చెందిన మహలా సమీ 215.5 పాయింట్లతో కాంస్య పతకం సాధించడంతో భారత్ డబుల్ పోడియంను గెలుచుకుంది. అంతకుముందు అర్హత పోటీలో, ప్రాంజలి 572 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచి అర్హత ప్రపంచ రికార్డును కలిగి ఉంది. అనుయ 564 పాయింట్లతో మూడవ స్థానంలో నిలిచింది. అలాగే అభినవ్ దేశ్వాల్ కు రజతం లభించింది. ఇప్పటికే జపాన్‌లోని టోక్యోలో జరిగిన పురుషుల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఫైనల్‌లో అభినవ్ దేశ్వాల్ ప్రపంచ రికార్డుతో ఎయిర్ రైఫిల్ స్వర్ణ పతకాన్ని గెలుచుకోవడం ద్వారా భారతదేశానికి అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చాడు. డెఫ్లింపిక్స్‌లో అభినవ్‌కు ఇది రెండో రజతం. ఇక పోటీలో ఉన్న మరో భారతీయుడు రుదార్ వినోద్ కుమార్ 549 పాయింట్లతో 12వ స్థానంలో నిలిచాడు. ఫలితంగా డెఫ్లింపిక్స్‌లో భారత్‌కు ఇప్పటివరకు 1 స్వర్ణం, 2 రజతం మరియు ఒక కాంస్యంతో సహా నాలుగు పతకాలను గెలుచుకుంది.



# ఉత్కంఠ పోరులో న్యూజిలాండ్ విక్టరీ

## 7 పరుగుల తేడాతో వెస్టిండీస్ ఓటమి

**న్యూఢిల్లీ:** వెస్టిండీస్‌తో మూడు వన్డేల సిరీస్‌లో న్యూజిలాండ్ శుభారంభం చేసింది. క్రైస్ట్ చర్చ్ వేదికగా జరిగిన తొలి వన్డేలో విండీస్‌పై 7 పరుగుల తేడాతో కివీస్ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లు నష్టానికి 269 పరుగులు చేసింది. బ్లాక్ క్యాప్స్ బ్యాటర్లలో డారిల్ మిచెల్ (119) అద్భుత సెంచరీతో చెలరేగగా, డెవాన్ కాన్వే (49) అర్ధ శతకంతో రాణించాడు. టాపార్డర్ బ్యాటర్లు రచిన్ రవీంద్ర (4), విల్ యంగ్ (0) విఫలమయ్యారు. విండీస్ బౌలర్లలో జేడెన్ సీల్స్ 3 వికెట్లు, మాథ్యూ ఫోర్డ్ 2, గ్రీవ్స్, చెజ్ తలా ఒక వికెట్ సాధించారు. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన వెస్టిండీస్ 50 ఓవర్లలో 6 వికెట్లు నష్టానికి 262 పరుగులే చేయగలిగింది. షెర్ఫాన్ రూథర్‌ఫర్డ్ (55), గ్రీవ్స్ (38), కెవేటన్ షై హోప్ (37), కిసి కార్టి (32), అతనెజ్ (29), రొమారియో షెఫర్డ్ (26) సమిష్టిగా రాణించడంతో గెలిచే స్థితిలో నిలిచింది. కానీ చివరి 12 బంతుల్లో 32 పరుగుల సమీకరణాన్ని సాధించలేకపోయింది. చివరి రెండు ఓవర్లలో కరేబియన్ జట్టు 24 పరుగులు సాధించి ఓటమి పాలైంది. జెమిసన్ కీలక వికెట్లు పడగొట్టగా, హెన్రీ, ఫాక్స్, సాన్‌ట్నర్ తలా ఒక వికెట్ తీశారు.

## ఉమెన్స్ ఛాంపియన్స్..

# చరిత్ర సృష్టించిన ఈస్ట్ బెంగాల్

## ఖాటూన్‌పై 3-1తో విజయం



**న్యూఢిల్లీ:** ఉమెన్స్ ఛాంపియన్స్ లీగ్ 2025లో తొలిసారి భారత్ మహిళల జట్టుగా తూర్పు బెంగాల్ సంచలన రికార్డు నమోదు చేసింది. సోమవారం జరిగిన ఈ మ్యాచ్లఓ బామ్ ఖాటూన్‌పై 3-1 విజయంతో తూర్పు బెంగాల్ విజయం సాధించింది. దీంతో ఎఎఫ్‌సి ఉమెన్స్ ఛాంపియన్స్ లీగ్‌లో మెయిన్‌డ్రా మ్యాచ్‌ను గెలిచిన తొలి భారత జట్టుగా తూర్పు బెంగాల్ నిలిచింది. రెడ్ అండ్ గోల్డ్ బ్రిగేడ్ ఇండియన్ ఉమెన్స్ లీగ్ ఛాంపియన్లుగా పోటీలోకి ప్రవేశించింది. 4వ నిమిషం ప్రారంభంలోనే తూర్పు బెంగాల్ గోల్ చేసింది. టాలిస్మాన్ ఫజిలా ఇక్వాపుట్ కొట్టిన బ్లాక్ షాట్ తర్వాత శిల్కీ దేవి హేమామ్ రీబౌండ్‌ను సద్వినియోగం చేసుకుని ఓపెనర్‌ను గోల్‌గా మార్చింది. క్రియేటర్ నుండి ఫినిషర్‌గా మారిన ఫజిలా ఇక్వాపుట్, బామ్ ఖాటూన్ డిఫెన్స్‌ను దాటి క్లినికల్ లో షాట్ వేసి తూర్పు బెంగాల్ ఆధిక్యాన్ని రెట్టింపు చేసింది. రెండవ అర్ధభాగంలో బామ్ ఖాటూన్ 52వ నిమిషంలో మోనా హమోడి పెనాల్టీని గోల్‌గా మార్చడం ద్వారా ఒక గోల్‌ను వెనక్కి తీసుకుంది. భారత జట్టు అనేక అవకాశాలను సద్వినియోగం చేసుకుంది. చివరకు 88వ నిమిషంలో భీమా గోల్ వచ్చింది, ఈ 3-1 విజయంతో, తూర్పు బెంగాల్ తమ తినీది ఉమెన్స్ ఛాంపియన్స్ లీగ్ ప్రచారాన్ని ఘనంగా ప్రారంభించింది.

# సెన్సెక్స్, నిఫ్టీల్లో లాభాల దూకుడు..




**ముంబయి, నవంబరు 17:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఆరో రోజు కూడా లాభాల జోరును కొనసాగించాయి. అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు, దేశీయంగా కొనుగోళ్ల మద్దతుతో సూచీలు సోమవారం లాభాలతో ముగిశాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 388.17 పాయింట్లు పెరిగి 84,950.95 వద్ద స్థిరపడింది. మరోవైపు, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ నిఫ్టీ సూచీ కూడా 103.40 పాయింట్లు లాభపడి 26,013.45 వద్ద ట్రేడింగ్ ముగించింది. నిఫ్టీకి కీలకమైన సైకలాజికల్ మార్కు కావడం గమ నార్హం. సోమవారం ఉదయం సెన్సెక్స్ 84,700.50 పాయింట్ల వద్ద లాభాలతో ప్రారంభమైంది. ట్రేడింగ్ సెషన్ మొత్తం సాను కూలంగానే సాగింది. ఇంట్రాడేలో 84,988.09 వద్ద గరిష్ఠ స్థాయిని, 84,581.08 వద్ద కనిష్ఠ స్థాయిని తాకింది. విశ్లేషకుల ప్రకారం, మిడ్‌క్యాప్ కంపెనీలు రెండో త్రైమాసికంలో అంచనాలకు మించి మంచి ఫలితాలను ప్రకటించడంతో ఇన్వెస్టర్లలో విశ్వాసం పెరిగింది. ఇది మార్కెట్ వృద్ధికి దోహదపడింది. భవిష్యత్తులో కీలకమైన వాణిజ్య ఒప్పందాలు కుదిరితే మార్కెట్ మరింత ముందుకు దూసుకెళ్లే అవకాశం ఉందని వారు అంచనా వేస్తున్నారు. సెన్సెక్స్30 షేర్లలో మారుతీ సుజుకి, కొటక్ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, టైటన్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, పవర్‌గ్రిడ్, ఎల్‌అండ్‌టీ, ఎన్‌టీపీసీ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. మరోవైపు టాటా మోటార్స్, ఏషియన్ పెయింట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, టాటా స్టీల్ నష్టాలను చవిచూ శాయి. దాదాపు అన్ని రంగాల సూచీలు లాభాల్లోనే ముగిశాయి. ముఖ్యంగా బ్యాంకింగ్, ఆటో, ఫైనాన్షియల్ సర్వీసెస్ షేర్లలో కొనుగోళ్ల ఆసక్తి కనిపించింది.

# భారీగా క్షీణించిన బిట్‌కాయిన్



**ముంబయి, నవంబరు 17:** ప్రపంచంలోనే అతిపెద్ద క్రిప్టోకరెన్సీ అయిన బిట్‌కాయిన్ సోమవారం భారీగా పతనమైంది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వచ్చే నెలలో వడ్డీ రేట్లను తగ్గిస్తుందన్న అంచనాలు బలహీనపడటంతో, ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గు చూపారు. దీంతో బిట్‌కాయిన్ ధర ఆరు నెలల కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ట్రేడింగ్‌లో ఒకదశలో 92,971 డాలర్ల వద్దకు పడిపోయిన బిట్‌కా యిన్, ప్రస్తుతం 0.5శాతం నష్టంతో 95,165 డాలర్ల వద్ద కద లాడుతోంది.వారం రోజుల్లోనే బిట్‌కాయిన్ 10శాతానికి పైగా నష్ట పోయింది. వరుసగా మూడోవారం కూడా నష్టాలను నమోదు చేసింది.ఈ ఏడాది ఆరంభంనుంచి సాధించిన 30శాతం లాభాలను తుడిచిపెట్టింది. అక్టోబర్‌లో 1,26,000 డాలర్ల రికార్డు స్థాయిని తాకిన ఈ క్రిప్టో కరెన్సీ, ఇప్పుడు అధికారికంగా బేర్ మార్కెట్‌లోకి ప్రవేశించింది. బిట్‌కాయిన్‌తో పాటు ఇతర ప్రధాన కాయిన్లయిన ఇథీరియం,సొలానా, డోజీకాయిన్ కూడా నష్టాల్లో ట్రేడ్ అవుతు న్నాయి.అయితే, ఎక్స్‌ఆర్‌పీ మాత్రం స్వల్పంగా లాభపడింది. యూఎస్‌లో ద్రవ్యోల్బణ భయాలు మళ్లీ పెరగడం, ఫుడ్ ధరలను అదుపు చేసేందుకు సుంకాల కోతపై అధ్యక్షుడు ట్రంప్ సంకేతాలు ఇవ్వడం వంటి అంశాలు మార్కెట్‌ను ప్రభావితం చేశాయని నిపు ణులు విశ్లేషిస్తున్నారు.మడ్రెక్స్ సీఈఓ ఎడుల్ పటేల్ మాట్లాడుతూ ధర తగ్గిన ప్రతీసారి పెద్ద ఇన్వెస్టర్లు కొనుగోలు చేస్తుండటం సానుకూల అంశం. 92,700 డాలర్ల వద్ద కొత్త మద్దతువస్తోందని తెలిపారు. ప్రస్తుతం మార్కెట్‌లో లిక్విడిటీ తక్కువగా ఉందని, సంస్థాగత, రిటైల్ ఇన్వెస్టర్ల నుంచి ఆసక్తి కరువైందని పై42 సీఈఓ అవినాశ్ శేఖర్ అన్నారు.

# కాగ్నిజెంట్ నిఘాపై ఉద్యోగుల్లో తీవ్ర నిరసన



**న్యూఢిల్లీ, నవంబరు 17:** ఐటీ దిగ్గజాలలో ఒకటైన కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ తమ ఉద్యోగుల పని తీరును అతి సూక్ష్మ స్థాయిలో పర్యవేక్షించేందుకు షాకింగ్ నిర్ణయం తీసుకుంది. ఎంపిక చేసిన ప్రాజెక్టుల్లో పని చేసే ఐటీ ఉద్యోగులపై ప్రత్యేక నిఘా పెట్టింది. ఆయా సిబ్బంది ల్యాప్‌టాప్ కార్యకలాపాలు, మౌస్ లేదా కీబోర్డ్ కదలికలు, వారు సందర్శించే వెబ్‌సైట్లపై నిఘా పెట్టేందుకు ప్రత్యేక ప్రోహాన్స్‌వంటి వర్క్ ఫోర్స్ మేనేజ్మెంట్ సాఫ్ట్‌వేర్లను ఉపయోగిస్తోందట. ఈ నిర్ణయం వివాదాస్పదంగా మారింది. ఉద్యోగుల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఉద్యోగుల ప్రతి కదలికపై నిఘా పెట్టే నిర్ణయం సరికాదని ఐటీ రంగ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ చర్య ఉద్యోగుల వ్యక్తిగత గోప్యతను, స్వేచ్ఛను హరించేదిగా ఉందని, వారిపై కంపెనీకి నమ్మకం లేదని సూచించేదిగా ఉందని పేర్కొంటున్నారు. కాగ్నిజెంట్ అంతర్గత శిక్షణా మాడ్యూళ్ల ప్రకారం ఈ కొత్త నిఘా విధానం ద్వారా ఉద్యోగుల కార్యకలాపాలను కొలిచేందుకు నిర్దిష్ట ప్రమాణాలు నిర్ణయించినట్లు తెలుస్తోంది.మౌస్ లేదా కీబోర్డ్ కదలికలు లేకుండా 5 నిమిషాలు గడిస్తే ఆ ఉద్యోగి పని చేయడం లేదని పరిగణిస్తారు. అలాగే 15 నిమిషాల పాటు సిస్టమ్ టూల్స్ కదలికలు లేకపోతే సిస్టమ్‌కు దూరంగా ఇతర పనుల్లో నిమగ్నమైనట్లు గుర్తిస్తారు. ప్రోహాన్స్ సాఫ్ట్‌వేర్ వంటి వాటితో ట్రాక్ చేసిన డేటాను ఉద్యోగుల వ్యక్తిగత పనితీరు మదింపు కోసం ఉపయోగించబోమని కాగ్నిజెంట్ చెప్పినట్లు తెలుస్తోంది. మైక్రో ట్రాకింగ్ అనేది ఉద్యోగుల మానసిక ఆరోగ్యం, ఉత్పాదకత, స్వేచ్ఛకు తీవ్రమైన నష్టం కలిగించే చర్యగా విమర్శలు వెల్లువెత్తుతున్న క్రమంలో ఈ మేరకు కంపెనీ స్పందించినట్లు సమాచారం. అయితే, కంపెనీ తీసుకున్న ఈ నిర్ణయం వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్న ఉద్యోగులు నిరంతరం తమపై ఎవరో నిఘా పెడుతున్నారనే ఒత్తిడికి లోనవుతారని ఐటీ రంగ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్క్ లైఫ్ బ్యాలెన్స్ అస్తవ్యస్తమవుతుందని, వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితాల మధ్య ఉన్న గీత చెరిగిపోతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొన్ని ప్రాజెక్టులు, క్రిటికల్ వెబ్‌సైట్లను ట్రాక్ చేయడం ద్వారా వ్యక్తిగత గోప్యత ఉల్లంఘనకు గురవుతుందంటున్నారు. ఉద్యోగులపై నమ్మకం ఉంచకుండా కేవలం ల్యాప్ టాప్ కదలికలను బట్టి వారి పనితీరును అంచనా వేయడం అనేది కార్పొరేట్ నైతికతకు విరుద్ధమని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి.

# అణువిద్యుత్‌రంగంలోకి ఎన్టీపీసీ మెగా ఎంట్రీ



**న్యూఢిల్లీ, నవంబరు 17:** దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ విద్యుదుత్పత్తి సంస్థ అయిన నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్‌టీపీసీ) అణు విద్యుత్ రంగంలోకి ప్రవేశిస్తోంది. దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో 700, 1000, 1600 మెగావాట్ల సామర్థ్యంతో అణు విద్యుత్ ప్రాజెక్టులను స్థాపించడానికి సిద్ధమవుతోంది. ఆంధ్రప్రదేశ్‌తో పాటు గుజరాత్, మధ్యప్రదేశ్, బిహార్ రాష్ట్రాల్లో ప్లాంట్ల ఏర్పాటుకు అనువైన ప్రాంతాలను అన్వేషిస్తున్నట్లు సంస్థ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఆటమిక్ ఎనర్జీ రెగ్యులేటరీ బోర్డు (ఏఈఆర్‌బీ) అనుమతించిన ప్రాంతాల్లోనే ఈ ప్లాంట్లను నిర్మించనున్నారు. 2047 నాటికి దేశంలో 100 గిగావాట్ల అణు విద్యుత్ ఉత్పత్తి చేయాలన్న ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా, ఎన్‌టీపీసీ 30 గిగావాట్ల వాటాను సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఒక గిగా వాట్ సామర్థ్యం గల అణు విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి సుమారు రూ.15,000 కోట్ల నుంచి రూ.20,000 కోట్ల వరకు పెట్టుబడి అవసరమవు తుందని అంచనా. ప్రాజెక్టు ప్రణాళిక దశ నుంచి ఉత్పత్తి ప్రారంభం కావడానికి కనీసం మూడేళ్ల సమయం పడుతుందని సంస్థ భావిస్తోంది. ఈ ప్లాంట్లకు అత్యంత కీలకమైన ముడిపదార్థం యురేనియం సమీకరణపై ఎన్‌టీపీసీ ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఇందుకోసం యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియాతో వాణిజ్య, సాంకేతిక ఒప్పందం కుదుర్చుకుంది. విదేశాల్లోనూ యురేనియం ఆస్తుల సమీకరణకు ప్రయత్నాలు చేస్తోంది. ప్రస్తుతం ఎన్‌టీపీసీకి దేశవ్యాప్తంగా బొగ్గు, గ్యాస్, సౌర, జలవిద్యుత్ ప్లాంట్ల ద్వారా 84,848 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం ఉంది. ఇప్పటికే రాజస్థాన్‌లో న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్‌తో కలిసి రూ.42,000 కోట్లతో ఓ అణు విద్యుత్ ప్లాంటును నిర్మిస్తోంది.

# రూ.లక్షకోట్ల విలువ దాటేసిన స్టాక్‌బ్రోకరేజి 'గ్రో'

**ముంబయి, నవంబరు 17:** స్టాక్ బ్రోకింగ్ సంస్థ 'గ్రో' పేరెంట్ కంపెనీ బిలియన్ బ్రెయిన్స్ గ్యారేజ్ వెంచర్స్ లిమిటెడ్ షేర్లు స్టాక్ మార్కెట్‌లో దూసుకెళ్తున్నాయి. గత వారంలోనే స్టాక్ మార్కెట్‌లోకి ఈ కంపెనీ ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. మంచి లాభాలతో లిస్టింగ్ అయిన ఈ స్టాక్ వరుసగా నాలుగో రోజూ భారీ లాభాల్లో దూసుకెళ్తోంది. తమ ఇన్వెస్టర్లకు భారీ లాభాలు అందిస్తోంది. సోమవారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ఈ స్టాక్ పనితీరు గమనిస్తే జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజీ సూచీ నిఫ్టీ 50 ఇండెక్స్‌లో 14.66 శాతం లాభంతో రూ.170.3 వద్ద ట్రేడవుతోంది. ఈ స్టాక్ ఇంట్రాడేలో చూసుకుంటే రూ. 154.15 వద్ద ట్రేడింగ్ మొదలు పెట్టింది. ఆ తర్వాత క్రమంగా పెరుగుతూ 15 శాతం మేర లాభంతో సరికొత్త 52వారాల గరిష్ఠ ధర రూ. 171.70ని తాకింది. ఆ తర్వాత కాస్త వెనక్కి తగ్గింది. 33.19కోట్ల షేర్లు చేతులు మారినట్లు తెలుస్తోంది. ఈ స్టాక్ లిస్టింగ్ ధరనే 52 వారాల కనిష్ఠ ధరగా ఉంది. అంటే లిస్టింగ్ తర్వాత దూసుకెళ్తూనే ఉంది. ఈ స్టాక్ ఐపీఓ ప్రైస్ బ్యాండ్ రూ. 100 నుంచి చూసుకుంటే 70శాతం మేర లాభాలు అందించింది. అదే లిస్టింగ్ ధర రూ. 112తో పోల్చి చూస్తే 53 శాతం మేర లాభాలు అందించింది. దీంతో ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ. 1లక్ష కోట్ల మార్క్ దాటింది. బిలియన్ బ్రెయిన్స్ గ్యారేజ్ వెంచర్స్ స్టాక్ గత వారం 14 శాతం ప్రీమియంతో స్టాక్ మార్కెట్‌లో లిస్టింగ్ అయింది. ఈ ఐపీఓ ఇష్యూ ధర రూ. 100తో పోలిస్తే ఎన్ఎస్ఈఓలో 12 శాతం లాభంతో రూ.112 వద్ద ట్రేడింగ్ మొదలు పెట్టింది. అదే రోజున రూ. 128.85 వద్ద ముగిసింది. ఆ తర్వాత కంపెనీ షేర్లు 53 శాతం మేర పెరిగాయి. రూ. 6,632 కోట్ల నిధులు సమీకరించే లక్ష్యంతో కంపెనీ పబ్లిక్ ఇష్యూకు వచ్చింది. ఐపీఓలో భాగంగా ప్రైస్ బ్యాండ్ రూ. 95 నుంచి రూ. 100గా నిర్ణయించారు. 17 రెట్లకు పైగా సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. 2025 జూన్ నెల నాటికి కంపెనీ 26 శాతం మేర మార్కెట్ వాటాతో ఉంది.

# టిసిఎస్‌కు లేబర్ కమిషనర్ నోటీసులు..



**ముంబయి, నవంబరు 17:** ఐటీ రంగంలో మార్కెట్ విలువ పరంగా అతిపెద్ద కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌కు కష్టాలు ఎదురవుతున్నాయి. త్రైమాసిక ఫలితాల్ని ప్రకటించిన సమయంలో ఉద్యోగుల తొలగింపుపైనా ప్రకటనచేసింది. దాదాపు 2శాతం వరకు ఉద్యోగుల్ని తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఈ సంఖ్య సుమారు 20 వేల వరకు ఉందని టెక్‌నిపుణులు అంచనావేసారు. టీసీఎస్ ఉద్యోగుల సంఖ్య మొత్తంగా త్రైమాసికం ప్రాతిపదికన చూస్తే 20 వేల మంది వరకు తగ్గినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇదే ఇప్పుడు ఆ సంస్థను చిక్కుల్లో పడేసింది. తమ ఉద్యోగుల తొలగింపు విధానాల కారణంగా వివాదంలో చిక్కుకుంది. ఇప్పుడు పుణె లేబర్ కమిషనర్ నుంచి టీసీఎస్‌కు సమన్లు జారీ అయ్యాయి. ఐటీ ఉద్యోగుల సంఘం అయిన నాస్కెంట్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎంప్లాయీస్ సెనేట్‌నుంచి ఎన్నో ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో లేబర్ కమిషనర్ చర్య తీసుకుంది. బాధిత ఉద్యోగుల నుంచి ఫిర్యాదులు వచ్చినట్లు నైట్స్ పేర్కొంది. గత కొన్నినెలలుగా టీసీఎస్ ఉద్యోగుల నుంచి పెద్దసంఖ్యలో ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపింది. ఫిర్యాదుల్లో ప్రధాన అంశాల విషయానికి వస్తే ఆకస్మిక తొలగింపులు, బలవంతంగా రాజీనామాలు చేయించడం, చట్టబద్ధంగా రావాల్సిన బకాయిల్ని నిరాకరించడం, నియంతృత్వ విధానాలు వంటివి ఉన్నట్లు నాస్కెంట్ వివరించింది. తమకు అందిన డాక్యుమెంటేషన్‌ను సమీక్షించిన తర్వాతే అధికారులకు ఫిర్యాదులు దాఖలు చేసేందుకు ఉద్యోగులకు సహాయం చేసినట్లు నైట్స్ స్పష్టం చేసింది. తాజా పరిణామం ఐటీ రంగంలోని ఉద్యోగుల హక్కులపై చర్చను తిరిగి ప్రారంభించింది. ఇలాంటి సమస్యల్ని ఎదుర్కొంటున్న ఉద్యోగులు అంతా ముందుకు వచ్చి తమ హక్కుల గురించి పోరాడాలని నైట్స్ ప్రోత్సహిస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జులై సెప్టెంబర్ త్రైమాసికంలో దేశంలోని 6 అతిపెద్ద ఐటీ కంపెనీలు అన్నీ కలిపి కేవలం 952 మంది ఉద్యోగుల్ని మాత్రమే చేర్చుకున్నట్లు వెల్లడి అయింది. ఇది అంతకుముందు త్రైమాసికంతో పోలిస్తే 77 శాతం తగ్గింది. ఇక్కడ ప్రధానంగా టీసీఎస్‌లోనే ఉద్యోగుల సంఖ్య తగ్గింది. మిగతా 5 కంపెనీలన్నీ కలిపి 20వేల మందికిపైగా నియమించుకున్నాయి. ఇదే సమయంలో సైలెంట్ లేఆఫ్స్ అనే మరో అంశం తెరపైకి వచ్చింది. ఈ సంవత్సరం సుమారు 50వేల మందికిపైగా ఉద్యోగాలు కోల్పోతారని నిపుణులు అంచనా వేస్తున్నారు. పెద్ద, మధ్య స్థాయి టెక్ కంపెనీలు ఉద్యోగుల్ని సైలెంట్‌గా రాజీనామాలు చేయాలని ఇతరత్రా ఉద్యోగాలు చూసుకోవాలని బలవంతం చేస్తున్నట్లు వినిపిస్తోంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.